సాక్షి 24|7
చిత్తూరు
శనివారం
6-1-2018

రోడ్డు ప్రమాదంలో ముగ్గురి దుర్మరణం

- హెరిటేజ్ వాహనం, కారు ఢీ
- చంద్రగిరి మండలం ఐతేపల్లి వద్ద దుర్ఘటన

..మెయిన్‌లో


మృతదేహాలను బయటకు తీస్తున్న పోలీసులు

మిత్రులు కలిసే పోయారు 4 లో


కందూరు క్రాస్ సమీపంలో ప్రజాసంకల్ప యాత్రకు హాజరైన ప్రజానీకం (ఇన్‌సెట్లో) అభివాదం చేస్తున్న జగన్

కదం తొక్కిన సదుం

- జగన్ సభకు పోటెత్తిన ప్రజానీకం
- కిటకిటలాడిన సభాప్రాంగణం
- నవరత్నాల గురించి వివరిస్తుండగా ప్రజల నుంచి విశేష స్పందన
- ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామన్న ప్రకటనపై హర్షం

సదుం జన సంద్రమైంది. జననేత రాకతో ఇసుకేస్తే రాలనంతగా మారిపోయింది. వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కోసం శుక్రవారం మధ్యాహ్నం నుంచే భారీ ఎత్తున జనసమూహం తరలివచ్చింది. నవరత్నాలు వివరి స్తున్నప్పుడు జనం నుంచి విశేష స్పందన లభించింది. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని ప్రకటించగానే హర్షాతిరేకం వ్యక్తమైంది.

2,7,8,9

ఆర్టీసీలో హర్షాతిరేకం 3 లో

విద్యుత్ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘ డిస్కం అధ్యక్షుడిగా భోజరాజు



తిరుపతి రూరల్: విద్యుత్ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఎస్పీడీసీఎల్(సదరన్ డిస్కం) అధ్యక్షుడిగా ఏడీ.భోజరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తిరుపతిలోని విద్యుత్ ఇంజినీర్స్ అతిథిగృహంలో శుక్రవారం డిస్కం పరిధిలోని ఎనిమిది జిల్లాల సంఘ అధ్యక్ష, కార్యదర్శులు, డిస్కం కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా సంఘ రాష్ట్ర అధ్యక్షుడు పోలాకి శ్రీనివాసరావు హాజరయ్యారు. సదరన్ డిస్కం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా తిరుపతి మంగళం ఆపరేషన్ సెక్షన్ సీనియర్ లైన్ ఇన్‌స్పెక్టర్ ఏడీ.భోజరాజును ఎన్నుకున్నారు. డిస్కం పరిధిలోని బీసీ ఉద్యోగుల సంక్షేమం కోసం కృషి చేస్తానన్నారు. తనపై నమ్మకం ఉంచి పదవి అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు పోలాకి శ్రీనివాసరావు, రాష్ట్ర కమిటీకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

పేకాటలో రూ.40 లక్షలు పోగొట్టుకున్న భర్త

– మనస్తాపంతో భార్య ఆత్మహత్యాయత్నం



చికిత్స పొందుతున్న సుజాత

చిత్తూరు అర్బన్: జూదం ఆ కుటుంబాన్ని చిన్నాభిన్నం చేసింది. పేకాటకు బానిసైన భర్త చేసిన అప్పులకు ఇల్లుకూడా లేకుండా పోవడంతో ఆ ఇల్లాలు మనస్తాపానికి గురైంది. ఈ బతుకు వద్దని ఆత్మహత్యకు యత్నించింది. శుక్రవారం చిత్తూరులో ఈ ఘటన కలకలం రేపింది. వన్‌టౌన్ సీఐ శ్రీధర్ వివరాల మేరకు.. నగరంలోని లాలూగార్డెన్‌కు చెందిన సురేష్ (45)కేబుల్ ఆపరేటర్‌గా పనిచేస్తున్నాడు. కొన్నేళ్లుగా పేకాటకు బానిసైన సురేష్ రూ.40 లక్షల వరకు పోగొట్టుకున్నారు. లాలూగార్డెన్‌లో ఉన్న ఇంటిని సైతం అప్పుల వాళ్లు రాయించుకున్నారు. ఖాళీ చేయాలని చెప్పడంతో మనస్తాపానికి గురైన అతని భార్య సుజాత(40) శుక్రవారం పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించింది. ప్రాణాపాయ స్థితిలో చిత్తూరు ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతోంది. సుజాత ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



కదం తొక్కిన సదుం

సాక్షి ప్రతినిధి, తిరుపతి:

ప్రజా సంకల్పయాత్రలో భాగంగా శుక్రవారం 53వ రోజు (జిల్లాలో 8వ రోజు) వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సదుం మండలంలో పాదయాత్ర చేశారు. ఉదయం 8.30 గంటలకు కురవపల్లి బస నుంచి వైఎస్ జగన్ బయలుదేరారు. అప్పటికే అక్కడ ఎదురు చూస్తున్న పార్టీ ప్రముఖులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్ రెడ్డి, పార్టీ మైనారిటీ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు ఖాదర్‌బాషాలతో మాట్లాడారు. ఎమ్మెల్యే పెద్దిరెడ్డి దగ్గరుండి నియోజకవర్గ నేతలను వైఎస్ జగన్‌కు పరిచ యం చేశారు. అనంతరం సదుం వైపు పాదయాత్ర మొదలైంది. దారి పొడవునా ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చి సంఘీభావం ప్రకటిం చారు. గాండ్లపల్లి చేరుకున్న వైఎస్ జగన్ అక్కడ రోడ్డు పక్క ధాన్యం నూర్పిడిలో ఉన్న రైతులను పలకరించారు. రైతు సుధాకర్‌రెడ్డి సరైన ధర లేదని, పెట్టుబడులు కూడా రావడం లేదని వాపోయాడు. వారికి భరోసా ఇచ్చిన జగన్ పార్టీ అధికారంలోకి వస్తే చేయబోయే పనులను వివరించారు. ఆ తరువాత రైతుల్లో ఉల్లాసం నింపేం దుకు ధాన్యం తూర్పారపట్టారు. అనంతరం కంభంవారిపల్లి మీదుగా పాదయాత్ర కందూరు క్రాస్ రోడ్డు చేరుకుంది. అక్కడ పార్టీ పతాకాన్ని ఎగుర వేసిన వైఎస్ జగన్ మహిళలనుద్దేశించి కొద్దిసేపు మాట్లాడారు. మార్గమధ్యంలో చిత్తూ రు జిల్లాకు చెందిన గోపాలమిత్ర ప్రతినిధులు రెడ్డివారిపల్లి దగ్గర జననేతను కలుసుకున్నారు. భోజన విరామం అనంతరం సదుం మండల కేంద్రానికి చేరుకున్న వైఎస్ జగన్‌కు అక్కడి ప్రజలు, అభిమానులు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. బాణసంచా పేలుళ్లు, డప్పుల మోతతో ఆహ్వానం పలికారు. బహిరంగసభలో ప్రసంగించిన తరువాత జగన్ అక్కడే ఉన్న పంచాయతీ బస్టాండ్‌ను ప్రారంభించారు. ఆ తరువాత బట్టువారిపల్లి, గోడవారిపల్లికి చేరుకున్న వైఎస్ జగన్ ఆ రెండు గ్రామాల్లోనూ పార్టీ పతాకాలను ఎగుర వేశారు.



సదుం సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



ప్రజాసంకల్ప యాత్రలో జగన్‌తో నడుస్తున్న ఎంపీ మిథున్

పాదయాత్రలో పాల్గొన్నది వీరే..

శుక్రవారం నాటి పాదయాత్రలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వెంట పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డి, పార్టీ నాయకులు పోకల అశోక్‌కుమార్, సోమశేఖర్‌రెడ్డి, రాకేశ్‌రెడ్డి, సీవీకుమార్, రెడ్డెమ్మ, పెద్దిరెడ్డి, ఎమ్మెల్యే నారాయణస్వామి, పార్టీ నాయకురాలు నారమల్లి పద్మజ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌తో ట్రైనీ ఐఏఎస్‌ల సమావేశం



చిత్తూరు కలెక్టరేట్: మిస్సోరి ఐఏఎస్ అకాడమీకి చెందిన 18 మంది ట్రైనీ కలెక్టర్ల బృందం చిత్తూరుకు విచ్చేసింది. కలెక్టరేట్‌లో కలెక్టర్ ప్రద్యుమ్నను కలిసి ప్రభుత్వ పథకాలు, వాటి అమలు, పరిపాలన తదితర అంశాలపై చర్చించారు. అనంతరం బృందం తిరుపతి బయలుదేరి వెళ్లింది.

– చిత్తూరు కలెక్టరేట్

రేపు దామలచెరువులో రచ్చబండ

– వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హాజరు

సాక్షిప్రతినిధి,తిరుపతి : ప్రజా సంకల్ప యాత్రలో భాగంగా ఈనెల 7న పాకాల మండలం దామలచెరువులో రచ్చబండ కార్యక్రమం నిర్వహించనున్నట్లు చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి తెలిపారు. పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలతో ముఖాముఖి నిర్వహించనున్నారని తెలిపారు. నియోజకవర్గ ప్రజలు, పార్టీ అభిమానులు రచ్చబండలో పాల్గొని పార్టీ అధినేత వైఎస్ జగన్‌కు తమ సాధకబాధకాలు చెప్పుకోవచ్చన్నారు. గ్రామస్తులు, నియోజకవర్గ ప్రజలు రచ్చబండ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎమ్మెల్యే చెవిరెడ్డి కోరారు.

తుడా మాస్టర్‌ప్లాన్‌కు నోటిఫికేషన్

తిరుపతి తుడా: తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ (తుడా) 2035 సంవత్సర అవసరాలను దృష్టిలో ఉంచుకుని రూపొందించిన మాస్టర్‌ప్లాన్ ముసాయిదాను విడుదల చేశారు. తుడా కార్యాలయంలో చైర్మన్ నరసింహయాదవ్, వైస్ చైర్మన్ హరికిరణ్, సెక్రటరీ మాధవీలత శుక్రవారం నూతనంగా రూపొందించిన మాస్టర్‌ప్లాన్‌కు నోటిఫికేషన్ విడుదల చేశారు. 2015 మార్చిలో ఢిల్లీకి చెందిన లీ అసోసియేషన్‌కు మాస్టర్ ప్లాన్ను రూపొందించే బాధ్యతను అప్పగించారు. ఈ ప్లాన్ తయారు కావడంతో తుది ముసాయిదాకు నోటిఫికేషన్ ఇచ్చారు. 31 రోజులు ప్రజలకు అందుబాటులో ఉంచుతారు. వారి నుంచి వచ్చే అభ్యంతరాలు, సూచనల ఆధారంగా తుదిప్లాన్‌లో మార్పు చేర్పులు చేసి ప్రభుత్వానికి పంపిస్తారు. ఆపై ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిన రోజు నుంచి మాస్టర్‌ప్లాన్ అమల్లోకి వస్తుంది. మాస్టర్‌ప్లాన్ ముసాయిదాలో తుడా పరిధిలోని 9 మండలాలు, 4 నియోజకవర్గాలు, 159 గ్రామాలను కలుపుతూ బృహత్ ప్రణాళికను రూపొందించారు. అప్పటి అవసరాలకు అనుగుణంగా ప్లాన్‌ను రూపొందించారు. రోడ్ల విస్తరణ, కొత్తరోడ్ల ఏర్పాటుతో పాటు ఇండస్ట్రియల్ అభివృద్ధి ప్రణాళికల్లో పొందుపరిచారు. 23,254 కోట్ల రూపాయలతో ప్లాన్‌ను రూపొందించారు.

ఆర్టీసీలో హర్షాతిరేకం

జిల్లాలోని ఆర్టీసీ డిపోలు	14
పనిచేస్తున్న కార్మికులు	7,800 మంది

- ఆర్టీసీ విలీనం చేస్తానన్న వైఎస్.జగన్ ప్రకటనతో సర్వత్రా ఆనందం
- కష్టాలు తీరుతాయని ఆశాభావం

దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి తన పదవీ కాలంలో ఆర్టీసీ చరిత్రలోనే అత్యధిక శాతం ఫిట్‌మెంట్ ఇవ్వడం ద్వారా కార్మిక నేతలను సంభ్రమాశ్చర్యాలకు గురిచేశారు. ఆ నాడు వైఎస్ బామర్ది, ప్రస్తుతం కడప జిల్లా కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథరెడ్డి (ఎన్ఎంయూ గౌరవాధ్యక్షుడు) సారధ్యంలో సమ్మెకు సిద్ధమై, సీఎంతో చర్చలకు వెళ్లిన కార్మిక సంఘ నేతలు ఆనందోత్సవాలతో వెనక్కు వచ్చారు. తండ్రికి ఏమాత్రం తీసిపోని రీతిలో ప్రస్తుత విపక్ష నేత వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అడగకుండానే వరమిచ్చారు. అధికారంలోకి రాగానే ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామనే ప్రకటన ఆ సంస్థ ఉద్యోగ, కార్మికవర్గాల్లో అంతులేని ఆనందం తెచ్చింది. వైఎస్ఆర్ కాలం నాటి జ్ఞాపకాలు నెమరువేసుకుంటున్న కార్మికులు 'తండ్రికి తగిన తనయుడు' అంటూ ఆశీర్వచనాలు అందిస్తున్నారు. – సాక్షి నెట్‌వర్క్




స్వాగతిస్తున్నాం



ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని ఎంప్లాయిస్ యూనియన్ తొలి నుంచి డిమాండ్ చేస్తోంది. ఆర్టీసీ మనుగడ సాధించాలంటే ప్రభుత్వంలో విలీనం తప్ప వేరే మార్గం లేదు. దీనిపై వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేసిన ప్రకటనను స్వాగతిస్తున్నాం. **- ఎస్.ప్రతాప్‌కుమార్, డిపో కార్యదర్శి, ఈయూ, పుత్తూరు డిపో**

చితికిపోయిన జీవితాలకు భరోసా



ఆర్టీసీ నష్టాల ఊబిలో కూరుకుపోవడంతో చాలీచాలని జీతాలతో మా జీవితాలు చితికిపోయాయి. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తే ప్రతి ఏటా డీఏ పెరుగుతుంది. కార్మికులు ఆర్థికంగా స్థిర పడతారు. జగనన్న రాకతోనైనా మా తలరాతలు మారుతాయని ఆశిస్తున్నాం. **- వి.ఎస్.రెడ్డి, ఆర్టీసీ కార్మికుడు, శ్రీకాళహస్తి**

కార్మికుల కుటుంబాలకు అండగా నిలిచారు



వైఎస్.జగన్‌మోహన్ రెడ్డి మంచి నిర్ణయం తీసుకుని కార్మికుల కుటుంబాలకు అండగా నిలిచారు. ప్రభుత్వ ఉద్యోగులుగా గురించడం శుభపరిణామం. ఈయూ ఎప్పటి నుంచో ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గురించాలని కోరుతోంది. ఆయనకు రుణపడి ఉంటాం. **- కన్నప్ప, ఈయూ కార్యదర్శి, సత్యవేడు డిపో కార్యదర్శి**

ప్రభుత్వంలోకి విలీనం చేస్తే లాభాలు వస్తాయి



ఆర్టీసీని ప్రభుత్వంలోకి విలీనం చేస్తే లాభాలు వస్తాయి. సంస్థ మరింత అభివృద్ధి చెందుతుంది. కార్మికులకు ఎంతో మేలు జరుగుతుంది. వేధింపులు తగ్గుతాయి. ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయి. వైఎస్.జగన్‌కు కార్మికులు అండగా నిలుస్తాం. **-వై.ఎస్.రెడ్డి, కార్మిక సంఘ నాయకులు, మదనపల్లె**

జగన్ హామీని స్వాగతిస్తున్నాం



ప్రభుత్వంలో విలీనం చేస్తామని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించడాన్ని నేషనల్ మజ్దూర్ యూనియన్‌గా స్వాగతిస్తున్నాం. ప్రభుత్వ పరం చేస్తే ఆర్టీసి కూడా ప్రభుత్వం ఒక డిపార్టుమెంట్‌గా వుండడం వల్ల లాభనష్టాలతో సంబంధం లేకుండా ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించవచ్చు. **- చల్లా చంద్రయ్య, ఎన్ఎంయూ రాష్ట్ర అధ్యక్షుడు, తిరుపతి**

మా కష్టాలు తెలిశాయి



గతంలో దివంగత నేత వైఎస్ఆర్ ఆర్టీసీని ఆదుకున్నారు. ఆయన మరణించిన తరువాత కష్టాలు మొదటికొచ్చాయి. ఇప్పుడు మా కష్టాలు తెలుసుకున్న ప్రతిపక్షనేత జగన్ ఆర్టీసీ ఉద్యోగులకు భద్రత కల్పిస్తానని హామీ ఇవ్వడం ఆనందంగా ఉంది. **- మునిరాజులు, ఎన్ఎంయూ జాయింట్ సెక్రటరీ, పలమనేరు**

ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తే ఆనందమే



ప్రభుత్వంలో నష్టాల్లో వున్న ఆర్టీసి విలీనం చేసి కార్మికులందరినీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తే అంతకన్నా ఆనందం మరొకటి వుండదు. జగన్‌మోహన్ రెడ్డి నిర్ణయాన్ని తాము హర్షిస్తున్నాం. విలీనం చేయడం వల్ల ఆర్టీసి మరింత బలోపేతమై ప్రజలకు మరింత చేరువయ్యే అవకాశం వుంది. **- ఎల్ఎల్‌వి రమణరావు, ఎన్ఎంయూ రీజనల్ కార్యదర్శి**

జగన్ హామీని స్వాగతిస్తున్నాం



ఆర్టీసీ కార్మికులందరినీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తామని ప్రతిపక్ష నేత వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించడాన్ని ఎంప్లాయిస్ యూనియన్‌గా మేము స్వాగతిస్తున్నాం. ప్రభుత్వంలో విలీనం చేస్తే కార్మిక లోకమంతా వైఎస్సార్‌సీపీకే మద్దతుగా నిలుస్తుంది. చాలా సంతోషంగా కూడా ఉంది. **- ఆవుల ప్రభాకర్‌యాదవ్, ఈయూ, రాష్ట్ర డెప్యూటీ జనరల్ సెక్రటరీ**

విలీనం చేసిన వారికే మద్దతు



నష్టాల్లో ఉన్న ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం, కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడం వంటి ప్రకటన చేసే పార్టీకే ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికుల మద్ధతు. అంతేగాకుండా అన్ని విషయాల్లోనూ ఆ పార్టీకి మద్దతుగా ఉంటూ వెన్నుదన్నుగా నిలుస్తాం. **- జలదంకి ప్రకాష్, రీజనల్ సెక్రటరీ, ఈయూ, తిరుపతి**

విలీనం చేస్తేనే ఆర్టీసీ మనుగడ



అప్పుల ఊబిలో ఉన్న ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తే మనుగడ సాగిస్తుంది. లేకపోతే కార్మికుల భవిష్యత్తు ప్రశ్నార్థకం అవుతుంది. ఆర్టీసీపై విధించిన ట్యాక్స్‌ను రద్దు చేసి అప్పులను ప్రభుత్వం భరించాలి. **- జె.బాలగంగాధరరెడ్డి, ఆర్టీసీ ఆఫీస్ 'స్టాఫ్ వెల్ఫేర్' రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, తిరుపతి**

కార్మికులకు న్యాయం జరగలేదు



తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఆర్టీసీ కార్మికులకు న్యాయం జరగలేదు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ హయాంలో రాయితీలు కల్పించారు. డబ్బులు ఇచ్చి ఆదుకున్నారు. డీజిల్‌పై పన్ను తగ్గించారు. వైఎస్ జగన్ విలీనం చేస్తామని ప్రకటించడం హర్షణీయం. **- తిరుమలశెట్టి రవిశంకర్, వైఎస్ఆర్ ఆర్టీసీ మజ్దూర్ యూనియన్, జిల్లా కార్యదర్శి**

కార్మికుల కుటుంబాలన్ని రుణపడి ఉంటాం



కార్మికులుగా మాకు గుర్తింపులేదు. ప్రభుత్వంలో ఆర్టీసీని విలీనం చేస్తే ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తింపులోకి వస్తాం. చంద్రబాబు ఆర్టీసీని ఎప్పుడు ప్రైవేట్ పరం చేస్తారోనని కార్మికులు ఆందోళనలో ఉన్నారు. వైఎస్.జగన్ ప్రకటన చేయడం హర్షించదగ్గ విషయం. **- వినాయక రెడ్డి, ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు**

తీపి కబురు చెప్పారు



ఎన్నో రోజుల నుంచి ఎదురుచూస్తున్నాం. మంచి రోజులు రాకపోదు అని. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని వైఎస్సార్ సీపీ అధినేత వై.ఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సదుంలో హామీ ఇచ్చారు. ఈ మాట మాకు తీపి కబురులా అనిపించింది. కచ్చితంగా చేస్తాడనే నమ్మకం ఉంది. **- వీ.ఎస్ మణి, ఈయూ నాయకులు, చిత్తూరు**

నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం



ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తామని వైఎస్.జగన్ ప్రకటించడాన్ని మేము ఎస్‌డబ్ల్యూఎఫ్‌గా స్వాగతిస్తున్నాం. ఆర్టీసీకి బడ్జెట్‌లో నిధులు కేటాయించి మారుమూల గ్రామాలకు సైతం రవాణా వ్యవస్థను మరింత మెరుగుపరచాలి. **- భాస్కర్, ఆర్టీసీ ఎస్‌డబ్ల్యూఎఫ్ జిల్లా కార్యదర్శి, తిరుపతి**

తండ్రి బాటలోనే తనయుడు



ఆర్టీసీలో పనిచేసే కార్మికులపై భారం పెరిగింది. వేధింపులు కూడా ఎక్కువయ్యాయి. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తే ప్రధానంగా కార్మికులు బాగుపడుతారు. ఆ రోజుల్లో వైఎస్ లేకుంటే ఆర్టీసీ బాగుపడేది కాదు. జగన్‌మోహన్ రెడ్డి తండ్రి బాటలో నడుస్తారని ఆశిస్తున్నాం. **- గిరిబాబు, ఈయూ నాయకులు, చిత్తూరు**

నేనున్నానని భరోసా ఇచ్చారు



ఈ రోజు ఆర్టీసీ చిన్నభిన్నంగా ఉంది. కష్టంతో కూడుకున్న పని. నేనున్నానని వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి కార్మికుల కోసం ముందుకొచ్చారు. నిజంగా కార్మికులకు మంచి రోజులు దగ్గర పడ్డాయని అనుకుంటున్నాం. ఆర్టీసీ విలీనం జరిగితే కార్మికులకు తిరుగుండదు. **- వినోద్, ఎన్ఎంయూ నాయకుడు, చిత్తూరు**

కార్మికుల కష్టం తెలిసిన మనిషి



ఏ వ్యవస్థలోనైనా కష్టం ఉంటుంది. ఎవరు కష్ట జీవులు. మనం ఎవరికి ఏం చేయాలని ప్రతిపక్ష నేతకు తెలుసు. ఆయన ప్రజానాయకుడు. ఆర్టీసీలో కార్మిక వ్యవస్థ బాగుపడలాంటే ఆయన అధికారంలోకి రావాలి. ప్రతి కార్మికుడూ అదే కోరుకుంటున్నాడు. నిజంగా ఈ రోజుకు మాకు పండుగ. **- జీ.ఎన్.ఎల్‌దేవి, వైఎస్సార్ యూనియన్, చిత్తూరు**

వేతనాల కోసం కరాటే మాస్టర్ల ఎదురుచూపులు



విలేకరులతో మాట్లాడుతున్న ఎం.ఎ.సతీష్ యోధా

మదనపల్లె: బాలికల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచడంతోపాటు స్వీయ సంరక్షణ చేసుకునేలా కరాటేలో శిక్షణ ఇచ్చిన తమకు వేతనాలు ఇవ్వకపోవడం దారుణమని కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా చిత్తూ రు జిల్లా జాయింట్ సెక్రటరీ ఎం.ఎ.సతీష్ యోధా వాపోయారు. ఆయన శుక్రవారం మదనపల్లెలో విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 8 నుంచి 10 తరగతుల విద్యార్థినుల్లో ఆత్మవిశ్వాసం కల్పించేందుకు, ఆత్మరక్షణ కోసం సర్వశిక్షా అభియాన్ ఆధ్వర్యంలో కరాటేలో శిక్షణ ఇవ్వాలని ప్రభుత్వం సంకల్పించిందన్నా రు. జిల్లా వ్యాప్తంగా 80 మంది కరాటే మాస్టర్స్‌ను ఎంపిక చేశారన్నారు. సెప్టెంబర్ 1 నుంచి నవంబర్ 30 వరకు ఒక్కో కరాటే మాస్టర్ ఆరు హైస్కూళ్లలో శిక్షణ ఇచ్చినట్టు తెలిపారు. శిక్షణ ముగిసి 36 రోజులు కావస్తున్నా ఇప్పటి వరకు జీతభత్యాలు ఇవ్వలేదన్నారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్, డీఈవోలకు వినతి పత్రాలు ఇచ్చినా ఫలితం లేదన్నారు. ఇప్పటికైనా జీతాలు మంజూరుచేయాలని కోరారు.

భవిష్యం

మేషం: ముఖ్య నిర్ణయాలలో మార్పులు వచ్చే అవకాశం ఉంది. అనుకోని ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. దైవ దర్శనాలు చేసుకుంటారు. వృత్తి, వ్యాపారాలు మందగిస్తాయి.

వృషభం: పనుల్లో స్వల్ప అవరోధాలు. ప్రయాణాలు చేయాల్సి వస్తుంది. ఆరోగ్య భంగం. రుణాలు చేయాల్సి వస్తుంది. వ్యాపారాలు, ఉద్యోగాలలో నిరాశ.



మిథునం: బాకీలు వసూలు అవుతాయి. ఆలయాలు సందర్శిస్తారు. పరిచయాలు పెరుగుతాయి. ఇంటాబయటా అనుకూలం. వ్యాపారవృద్ధి. ఉద్యోగులకు హోదాలు.

కర్కాటకం: కుటుంబ సమస్యలు. ఆస్తి వివాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో ఒడిదుడుకులు.

సింహం: అప్రయత్న కార్యసిద్ధి. పోటీపరీక్షల్లో విజయం. ఆప్తుల నుంచి ఆహ్వానాలు. నూతన కార్యక్రమాలకు శ్రీకారం. వృత్తి, వ్యాపారాలలో అనుకూల పరిస్థితులు.

కన్య: కొత్త రుణాలు చేస్తారు. దూర ప్రయాణాలు చేసే అవకాశం ఉంది. ఆరోగ్య భంగం. బంధువులతో మాటపట్టింపులు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిళ్లు.

తుల: ఉద్యోగయత్నాలు కలసివస్తాయి. సంఘంలో గౌరవం. కుటుంబంలో శుభకార్యాలు. ఆర్థికాభివృద్ధి. వృత్తి, వ్యాపారాలు సజావుగా కొనసాగుతాయి.

వృశ్చికం: నూతన ఉద్యోగ యోగం. ముఖ్య నిర్ణయాలు. మీ ఆశయాలు నెరవేరతాయి. స్థిరాస్తి లాభం. వ్యాపారులకు ఊహించని లాభాలు. ఉద్యోగులకు ప్రమోషన్లు.

ధనుస్సు: శ్రమకు ఫలితం కనిపించదు. ఉద్యోగ యత్నాలు నిరాశ కలిగిస్తాయి. ముఖ్యమైన పనులు ముందుకు సాగవు. వ్యాపార, ఉద్యోగాలు నిరుత్సాహపరుస్తాయి.

మకరం: బంధువుల నుంచి సమస్యలు. ఆర్థిక ఇబ్బందులు. ప్రయాణాలు వాయిదా వేస్తారు. వ్యాపారాలలో గందరగోళం. ఉద్యోగులకు బాధ్యతలు పెరుగుతాయి.

కుంభం: కొత్త మిత్రులు పరిచయం అవుతారు. శుభవార్తలు అందుతాయి. వ్యవహారాలలో అనుకూలత. సంఘంలో గౌరవం పెరుగుతుంది. వ్యాపార, ఉద్యోగాలలో సమస్యలు అధిగమిస్తారు.

మీనం: విద్యార్థులు శుభవార్తలు అందుకునే అవకాశం ఉంది. వ్యవహార విజయం. ఆహ్వానాలు, గ్రీటింగ్‌లు అందుతాయి. దైవ దర్శనాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఉత్సాహవంతంగా ఉంటుంది.

– సింహంభట్ల సుబ్బారావు

మిత్రులు కలిసే పోయారు



కన్నీటిపర్యంతమవుతున్న వినోద్ కుటుంబ సభ్యులు





మృతి చెందిన గిరి, వినోద్, రవి

చంద్రగిరి/ఐరాల: చంద్రగిరి మండలం ఐతే పల్లె వద్ద శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకే గ్రామానికి చెందిన ముగ్గురు మిత్రులు మృత్యువాత పడ్డారు. దీంతో ఐరాల మండలం ఇరువారంపల్లెలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఇరువారంపల్లెకు చెందిన గిరి(28), వినోద్(25), రవి(30) ప్రాణ స్నేహితులు. ముగ్గురూ గ్రామంలో అందరికీ చేదోడువాదోడుగా ఉండేవారు. వారిలో పరదేశి కుమారుడు గిరి తిరుపతిలోని ఓ ప్రైవేటు కంపెనీలో పనిచేస్తున్నాడు. రెండు నెలల క్రితం సొంత ఊరుకు వచ్చి ప్రైవేటు కంపెనీ పెట్టుకుని జీవనం సాగిస్తున్నాడు. దొరస్వామి కుమారుడు రవి పేద కుటుంబానికి చెందిన వాడు. కష్టపడి చదివి ఐదేళ్ల క్రితం మిలటరీలో చేరాడు. భార్య పిల్లలను చూసేందుకు మంగళవారం రాత్రి సొంత ఊరికి వచ్చాడు. నారాయణ స్వామి కుమారుడు వినోద్ వంట మాస్టర్‌గా పనిచేస్తున్నాడు. శుభకార్యాల్లో వంటలు చేస్తూ కుటుంబానికి ఆసరాగా ఉంటున్నాడు. చాలా రోజుల తర్వాత మిత్రులు ముగ్గురూ కలవడంతో సంతోషంగా గడిపారు. ఈ క్రమంలో అనారోగ్యంతో తిరుపతిలోని ఒక ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న గిరి తండ్రి పరదేశిని చూసేందుకు ముగ్గురు స్నేహితులు కారులో తిరుపతి వెళ్లారు. తిరిగి వస్తూ మిలటరీ క్యాంటీన్‌లో తమకు కావాల్సిన వస్తువులు తీసుకున్నారు. ఐతేపల్లి సమీపంలోని మలుపు వద్ద కారు నడుపుతున్న గిరి ముందు వెళ్తున్న వాహనాన్ని అధిగమించేందుకు ప్రయత్నించాడు. ఈ క్రమంలో ఎదురుగా వస్తున్న హెరిటేజ్ కంటైనర్‌ను ఢీకొంది. దీంతో కారు నుజ్జునుజ్జు అయింది. ముగ్గురూ దుర్మరణం చెందారు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని మృతదేహాలను కారు నుంచి వెలికితీశారు. పోస్టుమార్టం నిమిత్తం రుయా ఆస్పత్రికి తరలించారు. ఈ విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో ఆస్పత్రికి చేరుకున్నారు. మృతుల్లో రవికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. అలాగే గిరికి భార్య, పిల్లలు ఉన్నారు. గిరి భార్యకు గుండెపోటు ఉండటంతో అతను మృతిచెందిన విషయాన్ని ఎలా చెప్పాలో తెలియక వారి బంధువులు బోరున విలపించారు. వినోద్‌కు ఇంకా పెళ్లి కాలేదు.

- హెరిటేజ్ వాహనం, కారు ఢీ ముగ్గురి దుర్మరణం
- మూడు కుటుంబాల్లో విషాదం
- కన్నీరుమున్నీరవుతున్న కుటుంబ సభ్యులు

వారు ముగ్గురూ ప్రాణ స్నేహితులు. వేర్వేరు పనులు చేసుకుంటున్నా అప్పుడప్పుడూ అందరూ కలిసే వారు. కష్ట సుఖాలను పంచుకునేవారు. వారి అన్యోన్యతను చూసి విధికి కన్ను కుట్టినట్టుంది. అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న స్నేహితుడి తండ్రిని చూసేందుకు వెళ్లి వస్తుండగా ప్రమాద రూపంలో ముగ్గురినీ తనతోపాటు తీసుకెళ్లింది. దీంతో మూడు కుటుంబాల్లో విషాదం అలుముకుంది. కుటుంబ సభ్యులు, గ్రామస్తులు శోకసంద్రంలో మునిగిపోయారు.

ముగ్గురు అంతర్రాష్ట్ర దొంగల అరెస్టు



నిందితులను చూపిస్తున్న పోలీసులు

తిరుపతి క్రైం : ఆంధ్ర, తమిళనాడు రాష్ట్రాల్లో వాహనాలను చోరీ చేస్తున్న ముగ్గురు అంతర్ రాష్ట్ర దొంగలను అరెస్టు చేసినట్టు క్రైం ఏఎస్పీ సిద్ధారెడ్డి తెలిపారు. ఆయన శుక్రవారం రెడ్ బిల్డింగ్స్‌లోని క్రైం ఏఎస్పీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. కొంతకాలంగా తిరుపతి నగరంలో కార్లతో పాటు ద్విచక్ర వాహనాలు చోరీకి గురవుతున్నాయని తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు క్రైం డీఎస్పీ రవిశంకర్‌రెడ్డి స్పెషల్ పార్టీని ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టారని వివరించారు. ఈ క్రమంలో గురువారం సాయంత్రం తిరుచానూరు రూరల్‌లోని స్వర్ణముఖి బ్రిడ్జి వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న ముగ్గురిని అదుపులోకి తీసుకున్నట్టు చెప్పారు. విచారణలో వారు ద్విచక్ర వాహనాలతోపాటు కార్లను చోరీ చేస్తున్నట్టు తేలిందన్నారు. చెన్నై తాంబరానికి చెందిన రవీంద్రబాబు కుమారుడు సంతోష్, అదే రాష్ట్రానికి చెందిన అంథోని జార్జ్ కుమారుడు అంథోనిశేఖర్ (37), సేలంకు చెందిన సుబ్రమణ్యం కుమారుడు అరుళ్‌మణి (22)గా గుర్తించినట్టు వివరించారు. వారు మూడు నెలలుగా తిరుపతి, రేణిగుంట, పుత్తూరు, తమిళనాడులోని తిరుత్తణి, చెన్నైలో వాహనాలను చోరీ చేస్తున్నట్టు అంగీకరించారని తెలిపారు. నిందితుల నుంచి రూ.20 లక్షలు విలువ చేసే నాలుగు కార్లు, ఐదు రాయల్ ఎన్‌ఫీల్డ్ బుల్లెట్లు, బజాజ్ అవేంజర్, యాక్టివా స్కూటర్లు స్వాధీనం చేసుకున్నామన్నారు. డీఎస్పీ రవిశంకర్‌రెడ్డి మాట్లాడుతూ ఈ కేసులో సీఐలు అబ్బన్న, శరత్‌చంద్ర, మధు, రసూల్‌సాహెబ్, భాస్కర్‌రెడ్డి, ఎస్‌ఐలు నరసింహారెడ్డి, సిబ్బంది స్వయంప్రకాష్, సుధాకర్, మురళి, రాజేంద్ర ఎంతగానో కృషి చేశారని తెలిపారు.

తిరుపతి బులియన్

బంగారం	
24 క్యారెట్లు 10 గ్రాములు	₹ 30,520
22 క్యారెట్లు ఒక గ్రాము	₹ 2,818
వెండి	
హోల్‌సేల్ ధర (కిలో)	₹ 39,850
రిటైల్ వెండి ఒక గ్రాము	₹ 42.00

తిరుమల సమాచారం



తిరుమలలో శుక్రవారం భక్తుల రద్దీ మోస్తరుగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 15 కంపార్ట్‌మెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం

గదుల వివరాలు:

ఉచిత గదులు–ఖాళీ లేవు

రూ.50 గదులు–ఖాళీ లేవు

రూ.100 గదులు–ఖాళీ లేవు

రూ.500 గదులు–ఖాళీ లేవు

సేవలు

సహస్ర దీపాలంకరణ–ఖాళీ లేవు

వసంతోత్సవం–ఖాళీ లేవు

ఆర్జిత బ్రహ్మోత్సవం–ఖాళీ లేవు

చికెన్ (సుగుణ)

కిలో, రూ.లలో

ఫాంగేట్	రిటైల్	డ్రస్ట్	స్కిన్‌లెస్
86	96	141	157

మటన్, గుడ్ల ధరలు

మటన్ (1కిలో) తిరుపతిలో	₹ 460.00
కోడిగుడ్లు(100) చిత్తూరులో	₹ 368.00
చెన్నై కోడిగుడ్లు (100) హోల్‌సేల్	₹ 375.00

వాతావరణం

రానున్న 24 గంటల్లో పంజాబ్ నుంచి పశ్చిమబెంగాల్ మధ్య ప్రాంతాల్లో దట్టమైన పొగమంచు కమ్ముకుని ఉంటుంది. అండమాన్, నికోబార్ దీవుల్లో మోస్తరు వర్షం కురుస్తుంది. కేరళలో చెదురుమదురు వాన పడే అవకాశం ఉంది. రాజస్తాన్, మధ్యప్రదేశ్‌లలో చల్లని ఈదురు గాలు వీసే అవకాశం ఉంది.

చిత్తూరు వాతావరణం

గరిష్టం కనిష్టం

29.9°/14.2°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	18.1	07.2
కోల్‌కతా	22.3	11.1
బెంగళూరు	27.2	15.5
ముంబై	29.6	16.8
చెన్నై	29.5	20.5

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
ఒంగోలు	31.3/20.1	తిరుపతి	29.9/14.2
కర్నూలు	31.2/18.1	విజయవాడ	29.7/17.0
మహబూబ్‌నగర్	31.2/16.6	ఏలూరు	29.6/19.0
కడప	31.1/15.5	రాజమండ్రి	29.6/19.0
ఖమ్మం	31.0/10.4	తాడేపల్లిగూడెం	29.6/19.0
ఆదిలాబాద్	31.0/06.0	నల్లగొండ	29.6/15.2
అనంతపురం	30.7/16.2	కరీంనగర్	29.6/10.7
నెల్లూరు	30.6/20.8	హైదరాబాద్	29.4/13.3
నిజామాబాద్	30.5/15.5	రంగారెడ్డి	29.4/13.3
మెదక్	30.5/11.0	కాకినాడ	29.0/18.4
వరంగల్	30.2/14.0	విశాఖపట్నం	28.2/19.2
గుంటూరు	30.0/16.2	శ్రీకాకుళం	27.7/15.5
చిత్తూరు	29.9/14.2	విజయనగరం	27.7/15.5

బుల్లితెర


www.sakshi.com

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 గుడ్ మార్నింగ్
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.00 న్యూస్ ఫీచర్
ఉ.08.30 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.30 న్యూస్ ఫీచర్
ఉ.11.30 పొలిటికల్ కారిడార్
మ.12.00 మూవీ మ్యాటర్స్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
సా.06.00 రీజనల్ న్యూస్
రా.08.00 సాక్షి న్యూస్
రా.08.30 బతుకు చిత్రం
రా.09.00 న్యూస్ 360
రా.09.30 జ్యూక్ బాక్స్
రా.10.30 మూవీ మ్యాటర్స్

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 సిరి సిరి మువ్వ
ఉ.09.30 సీతాకోకచిలుక
మ.12.00 రణధీర
సా.06.00 పెళ్లాంతో పనేంటి
రా.09.00 అదృష్టం




మూవీస్ నౌ
ఉ.10.20 శాన్ ఆండ్రియాస్
మ.12.35 క్యాసినో రాయల్
మ.03.30 ద యాక్సిడెంటల్ స్పై
సా.05.15 ఎపిక్ మూవీ
రా.09.00 జర్నీ 2



హెచ్‌బీవో
ఉ.07.28 ఆల్మోస్ట్ హీరోస్
ఉ.10.41 కొల్లాటరల్ బ్యూటీ
మ.12.27 ద డార్క్ నైట్ రైజెస్
సా.05.16 పుస్ ఇన్ బూట్స్
రా.09.00 ద కంజ్యూరింగ్




స్టార్ మూవీస్
ఉ.06.08 హోటల్ ట్రాన్సిల్వేనియా
ఉ.07.55 బేబీస్ డే ఔట్
మ.01.52 డాక్టర్ స్ట్రేంజ్
సా.04.11 చైనీస్ జోడియాక్
రా.09.00 థోర్ 2: ద డార్క్ వరల్డ్



మా మూవీస్
ఉ.09.30 దడ
మ.12.00 సాహసం
మ.03.00 రక్షణ
సా.06.00 మన్మథుడు
రా.09.00 ఉకోడతారా ఉలిక్కిపడతారా



జీ సినిమా
ఉ.04.45 బాంబే టు బ్యాంకాక్
ఉ.08.14 శివలింగ
ఉ.11.08 తారే జమీన్ పర్
మ.02.28 బాఘీ
రా.11.44 ఖేల్ పవర్ కా



రిపోర్టర్ల ఫోన్ నెంబర్లు
లోకనాథం (అర్బన్) - 98855 06087, సుధాకర్‌నాయుడు (కలెక్టరేట్) - 91778 67505,
శివప్రసాద్ (ఎడ్యుకేషన్) - 94911 69347, బాలసుందరం (రూరల్) - 9440939873,
కిషోర్ (గుడిపాల) - 9440703956, హరీష్ (కార్పొరేషన్) - 81063 28325

- అంగన్‌వాడీల్లో అమలుకాని స్మార్ట్ పాలన..!
- కాస్‌పై దృష్టి పెట్టని అధికారులు
- హడావుడి శిక్షణతో కార్యకర్తల అవస్థలు
- మూలన పడ్డ స్మార్ట్ ఫోన్లు

కాస్.. కనుమరుగు

అంగన్‌వాడీ కేంద్రాల్లో అక్రమాలను అరికట్టేందుకు ప్రవేశపెట్టిన కాస్ (కామన్ అప్లికేషన్ సాఫ్ట్‌వేర్) విధానం అటకెక్కింది. అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం వల్ల ప్రభుత్వ లక్ష్యం నీరుగారుతోంది.



చిత్తూరు రూరల్:

పథకాలు ఘనం.. ప్రయోజనం శూన్యం అన్న చందంగా మారింది నియోజకవర్గంలోని అంగన్‌వాడీ కేంద్రాల పరిస్థితి. కేంద్రాల అభివృద్ధి, పిల్లలు, బాలింతల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రవేశపెడుతున్న వివిధ కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో అమలుకి నోచుకోవడం లేదు. ఇటీవల అంగన్‌వాడీ కేంద్రాల్లో అక్రమాలను అరికట్టేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన కాస్ (కామన్ అప్లికేషన్ సాఫ్ట్‌వేర్) విధానం కూడా ఇదే జాబితాలో చేరుతోంది.

అక్రమాలకు చెక్ చెప్పేందుకు..

గతంలో అంగన్‌వాడీ కేంద్రాల్లోని పిల్లలు, లబ్ధిదారులకు పౌష్టికాహారం పంపిణీకి పొంతన ఉండేది కాదు. దీనికితోడు సిబ్బంది సమయపాలన పాటించడం లేదని స్థానికుల నుంచి పెద్దఎత్తున ఫిర్యాదులు వచ్చేవి. వీటన్నింటికీ కాస్‌తో చెక్ పెట్టడానికి అంగన్‌వాడీ కార్యకర్తలకు ఇటీవల స్మార్ట్ ఫోన్లను ఐసీడీఎస్ అందించింది. అయితే కార్యకర్తలు, అధికారుల నిర్లక్ష్యం కారణం అమలుకు నోచుకోవడం లేదన్న విమర్శలు గుప్పుమంటున్నాయి.

అమలు ఇలా..

అంగన్‌వాడీ కేంద్రాల్లో రెండున్నరేళ్ల వయస్సు నుంచి ఐదేళ్ల వయస్సు వరకు చిన్నారులకు ఆట, పాటలతో పాటు విద్య, పౌష్టికాహారం, అన్న అమృతహస్తం పథకం కింద గర్భిణులకు, బాలింతలకు మధ్యాహ్న భోజనం అందిస్తున్నారు. కానీ పౌష్టికాహారం పంపిణీలో అక్రమాలు చోటు చేసుకుంటున్నాయనే ఆరోపణలు రావటంతో ప్రభుత్వం సాంకేతిక పరిజ్ఞానంతో పర్యవేక్షించాలని నిర్ణయించింది. ఈ నేపథ్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలకు స్మార్ట్‌ఫోన్లు అందించి శిక్షణ ఇచ్చారు. ఈ ఫోన్ల ద్వారా పిల్లల హాజరు, గర్భిణులు బాలింతలు తదితర అంశాలను నమోదు చేయాలి. రోజూ ఉదయం 9 గంటలకు పిల్లలు కేంద్రాలకు రావాలి. 9.15 స్మార్ట్ ఫోన్లో యాప్ ఓపెన్ అవుతుంది. ఆ సమయంలో ఎంత మంది హాజరైతే వారిని మాత్రమే నమోదు చేసి రాని వారిని గైర్హాజరుగా చూపించాలి. మధ్యాహ్నం 12 గంటలకు భోజనం చేయడానికి బాలింతలు, గర్భిణులు వస్తారు. వారి ఫొటోలను తీసి అప్‌లోడ్ చేయాలి. అలాగే అంగన్‌వాడీ కేంద్రాల నిర్వాహణ సర్వే, నెలవారీ పురోగతి సమాచారం. వివరాలు పొందుపరచాలి. గర్భదారణ, ప్రసవాల స్థితిగతులు, మాతా శిశు మరణాల వివరాల సేకరణ యాప్ ద్వారా చేయాలి. గ్రామ సందర్శన చేసి గర్భిణులు, బాలింతలు రెండేళ్ల పిల్లల సమాచారం సేకరించాలి. 0–5 సంవత్సరాల పిల్లల ఎదుగుదల, ఎత్తు చదువుకు సంబంధించిన వివరాలను యాప్‌లో నమోదు చేయాలి. అయితే ఈ విధానం చిత్తూరు ప్రాజెక్టులో అమలు కావడం లేదు.

వివరాలు..

ప్రధాన అంగన్‌వాడీలు	238
మినీ	61
కార్యకర్తల సంఖ్య	280
పిల్లల సంఖ్య	3450
బాలింతలు	1619
గర్భిణులు	1424
కిశోర బాలికలు	4055

మూలన పడ్డాయి..

అంగన్‌వాడీ పక్కా లెక్కల సేకరణకు గాను డిసెంబర్ 13, 14, 15 తేదీల్లో అంగన్‌వాడీ కార్యకర్తలకు కాస్ యాప్‌పై శిక్షణ ఇచ్చారు. అయితే హడావుడిగా ఇచ్చిన ఈ శిక్షణతో కార్యకర్తలు అయోమయానికి గురవుతున్నారు. 70 శాతం మంది నేర్చుకోలేక అవస్థలు పడుతున్నారు. ఈ కారణంగా స్మార్ట్ ఫోన్లు వినియోగంలోకి తీసుకురాలేక మూలన పడ్డాయి. నెల రోజులవుతున్నా ఈ విధానం అమలు కాకపోవడంతో క్షేత్రస్థాయిలో విమర్శలు ఎక్కువయ్యాయి. అధికారులు కూడా పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్నారు. జిల్లా అధికారులు జన్మభూమిలో బిజీబిజీగా ఉండడంతో దీనిపై దృష్టి సారించలేకపోతున్నారు.

చర్యలు తీసుకుంటాం..

కాస్ యాప్‌ను అన్ని కేంద్రాల్లో పక్కాగా అమలు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. ఆ దిశగా పనిచేయాలని కార్యకర్తలకు సూచించాం. శిక్షణ కూడా అందించాం. ఈ విషయంపై పూర్తిస్థాయిలో దృష్టి సారిస్తాం.

–షానాజ్‌బేగం, సీడీపీఓ

వైఎస్సార్‌సీపీ మండల, గ్రామ కమిటీల ఎంపిక

జంగాలపల్లె శ్రీనివాసులు, ఎం.ఎస్ బాబు వెల్లడి

చిత్తూరు రూరల్: మండలంలో పార్టీని పటిష్టం చేయాలని వైఎస్సార్ సీపీ చిత్తూరు పార్లమెంటరీ అధ్యక్షులు జంగాలపల్లి శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి ఎం.ఎస్ బాబు కార్యకర్తలు పిలుపునిచ్చారు. స్థానికంగా ఉన్న ఓ కల్యాణ మండపంలో శుక్రవారం పార్టీ రూరల్ మండల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీలో క్రియాశీలకంగా ఉన్న వారందరికీ పదవులు కల్పించేలా చర్యలు తీసుకుంటామన్నారు. మండలంలోని వారికి గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయికి పదవులు వచ్చే అవకాశాలు ఉన్నాయన్నారు. అందరూ కలిసికట్టుగా పార్టీని ముందుకు నడిపించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజా సంకల్పయాత్ర మరో రెండు రోజుల్లో యాత్ర పూతలపట్టుకు చేరుకోనుందని, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు యాత్రకు తరలిరావాలని పిలుపునిచ్చారు. అనంతరం నూతనంగా ఎంపిక చేసిన మండల, గ్రామ కమిటీల వివరాలను తెలియ జేశారు. పలువురు కార్యకర్తలు జంగాలపల్లెను ఘనంగా సన్మానించారు. సమావేశంలో మండల అధ్యక్షులు త్యాగరాజులు, అమర్‌నాథ్ రెడ్డి, ఆరుద్రరెడ్డి, భాస్కర్ నాయుడు, సంపత్, దిలీప్, ధర్మారెడ్డి, రాజా, ఎం.ఎస్ సురేష్, ప్రతిమారెడ్డి, కన్నన్, భాస్కర్, రంజన్, జయశంకర్, కృష్ణమూర్తి శెట్టి తదితరులు పాల్గొన్నారు.



జంగాలపల్లె శ్రీనివాసులు, ఎంఎస్ బాబు సన్మానిస్తున్న నాయకులు

గుడిపాలలో..

గుడిపాల: ప్రజాసంకల్పయాత్రను విజయవంతం చేయాలని జంగాలపల్లె శ్రీనివాసులు కోరారు. గుడిపాల వైఎస్సార్ సీపీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు ప్రసాద్‌రెడ్డి అధ్యక్షతన మండల నాయకులకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జంగాలపల్లె శ్రీనివాసులు మాట్లాడుతూ ఈనెల 8న పూతలపట్టు మండలానికి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సంకల్పయాత్రలో భాగంగా వస్తారని పేర్కొన్నారు. గ్రామీణులు తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకురావాలన్నారు. పార్లమెంట్ యూత్ ఆధ్యక్షుడు మధుసుదన్ రాయల్, నాయకులు రెడ్డప్ప, కారిమేగన్, రవీంద్రారెడ్డి, కలైఅరసి, రవియాదవ్, నారాయణమూర్తి, డేవిడ్, ప్రసాద్‌గౌడ్, విద్యాసాగర్‌రెడ్డి, జితేంద్ర, రేణుకుమా, ప్రతాప్‌రెడ్డి, బోస్ పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ గీర్వాణి, తదితరులు

చిత్తూరు ఎడ్యుకేషన్: జిల్లా పంచాయతీరాజ్ నాల్గవ తరగతి ఉద్యోగుల అసోసియేషన్ క్యాలెండర్‌ను శుక్రవారం జెడ్పీ చైర్‌పర్సన్ గీర్వాణి ఆవిష్కరించారు. ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు వరదరాజులు మాట్లాడుతూ నాల్గవ తరగతి ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు. అనంతరం క్యాలెండర్‌లను జెడ్పీ, ఇతర కార్యాలయాలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ ఏఓ ప్రభాకర్ రెడ్డి, అసోసియేషన్ కార్యదర్శి మోహన్, ఉపాధ్యక్షుడు మొగలీశ్వరరావు, మునికుమార్, జాయింట్ సెక్రటరీ చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ డిపో–2 డీఎంగా కిరణ్‌కుమార్



చిత్తూరు రూరల్: చిత్తూరు ఆర్టీసీ–2 డిపో డీఎంగా కిరణ్‌కుమార్ శుక్రవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఈయన ఇప్పటి వరకు కర్నూలు జిల్లా ఆళ్లగడ్డ డీఎంగా పనిచేశారు. ఈ స్థానంలో పనిచేస్తున్న శంకర్‌రావ్‌ను యాజమాన్యం తెలంగాణ ప్రాంతానికి బదిలీ చేసింది. ఈ మేరకు కొత్త డీఎం మాట్లాడుతూ ఆర్టీసీ ప్రయాణికుల భద్రతకు అధిక ప్రాధాన్యమిస్తామని పేర్కొన్నారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం

చిత్తూరు ఎడ్యుకేషన్: రక్తదానం ప్రాణదానంతో సమానమని దేవిబాలమందిర్ పాఠశాల హెచ్‌ఎం సుజాత అన్నారు. శుక్రవారం తమ పాఠశాలలో వ్యవస్థాపకులు త్యాగరాజన్ వర్ధంతిని పురస్కరించుకొని రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అలాగే దళితవాడల్లో పరిశుభ్రత పనులు, మొక్కలు నాటడం తదితర సేవా కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మొత్తం మీద 52 మంది దాతలు రక్తదానం చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



జిల్లాలోని ఉర్దూ పాఠశాలలు

ప్రైమరీ	137
అప్పర్ ప్రైమరీ	37
హైస్కూల్స్	26
మొత్తం ఉపాధ్యాయులు	747 మంది
ప్రస్తుతం పనిచేస్తున్నవారు	510 మంది
ఖాళీలు	237

జిల్లాలోని ముస్లింల వివరాలు..

మొత్తం జనాభా	4.19 లక్షలు
మొత్తం నిరుద్యోగులు	25వేలు
శిక్షణ పొందిన ఉపాధ్యాయులు	4వేలు
జిల్లాలోని వక్ఫ్ సంస్థలు	187
సంస్థల కింద భూములు	6,670.03 ఎకరాలు
ఆక్రమణకు గురైన భూములు	5,099.52 ఎకరాలు

ముస్లిం మైనారిటీలు నిరాదరణకు గురవుతూనే ఉన్నారు. ప్రభుత్వం వారి సంక్షేమాన్ని పట్టించుకోవడం లేదు. మహానేత వైఎస్.రాజశేఖరరెడ్డి వారికి విద్యా, ఉద్యోగాల్లో 4శాతం రిజర్వేషన్ కల్పించారు. మరెన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారు. ప్రస్తుత ప్రభుత్వం వారిని ఓటుబ్యాంకుగా వినియోగించుకుంటుందే తప్ప వారి సంక్షేమంపై దృష్టి పెట్టడం లేదనే విమర్శలు వినవస్తున్నాయి.

సంక్షేమంలోనూ మైనారిటీలే

- మైనారిటీలకు అందని సంక్షేమ ఫలాలు
- ఓట్ల కోసమే పావులుగా వాడుకుంటున్న ప్రభుత్వం
- మహానేత తర్వాత పట్టించుకునేవారే కరువు
- రాజకీయాల్లో రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్

పుంగనూరు: మైనారిటీలు దేశ జనాభాలో 18.5 శాతం ఉన్నా, అధికార యంత్రాంగంలో కేవలం 2.5 శాతం మాత్రమే ఉన్నారు. మహానేత వైఎస్సార్ ముస్లింల ఇబ్బందులను గుర్తించి వారికి విద్యా, ఉద్యోగాల్లో 4శాతం రిజర్వేషన్ కల్పించారు. మైనారిటీ పేద పిల్లలకు ఫీజు రీయింబర్స్‌మెంట్, మదరసాల ఏర్పాటు, పేద ముస్లిం పిల్లల కోసం కసూర్బా పాఠశాలలు, మౌజాన్, ఇమాంలకు గౌరవ వేతనాలు.. ఇలా ఎన్నో చేశారు. తర్వాత అధికారంలోకి వచ్చిన టీడీపీ ప్రభుత్వం మైనారిటీలను ఓటుబ్యాంకుగా గుర్తించి, వారిని ఏమార్చి పావులుగా వాడుకోవాలని చూస్తోందే తప్ప వారి సంక్షేమంపై ఏమాత్రమూ దృష్టి సారించడం లేదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణ తర్వాత అధిక శాతం ముస్లింలు రాయలసీమలో నివసిస్తున్నారు. కడప, చిత్తూరు, అనంతపురం, కర్నూలు జిల్లాల్లో ముస్లింలు గణనీయంగానే ఉన్నారు.

ఎమ్మెల్యే సీట్లలో టీడీపీ మొండిచేయి..

చిత్తూరు జిల్లాలో మదనపల్లె, పుంగనూరు పట్టణాల్లో ముస్లింల జనాభా మెజారిటీ స్థాయిలో ఉంది. ఈ రెండింటిలోనూ గెలుపోటములు నిర్ణయించగల సత్తా వీరికే ఉంది. 2014 ఎన్నికల్లో కేవలం రాష్ట్రమంతటికీ టీడీపీ ఒక్క పీలేరులోనే ముస్లిం మైనారిటీకి సీటు కేటాయించింది. వైఎస్సార్ సీపీ మైనారిటీలకు జనాభా ప్రాతిపదికన సీట్లు కేటాయించి నాలుగు ఎమ్మెల్యే స్థానాలను గెలిపించుకుంది. వారిలో ఇద్దరిని అనైతికంగా టీడీపీ కొనుగోలు చేసినా, వారికీ మంత్రి పదవులు ఇవ్వలేని దుస్థితిలో ప్రభుత్వం ఉంది.

అమలుకాని పథకాలు..

మైనారిటీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ సక్రమంగా అమలు కావడం లేదు. దుల్హన్ పథకానికి ప్రభుత్వ నిబంధనలు కఠినతరం చేయడంతో.. పేరుకు తప్ప ఈ పథకం పెద్దగా ఉపయోగపడిన దాఖలాలు లేవు. దుకాణ్ ఔర్ మకాన్, రోష్ని పథకాలు ఎప్పుడో అటకెక్కేశాయి. కేవలం మాటల ఆర్భాటం తప్ప చేతల్లో చూపిన దాఖలాలు లేవు. మదనపల్లె పట్టణంలో టీడీపీ ప్రభుత్వం రాష్ట్రంలోనే మొదటిసారిగా షాదీమహల్ నిర్మాణాన్ని ప్రారంభించింది. కానీ ఇప్పటికీ పూర్తిచేయకుండా అసంపూర్తిగానే వదలివేసింది. ముస్లింలకు సంబంధించి ఏ పథకాలూ వారికి అందడం లేదు.

వివాదాల్లో వక్ఫ్ భూములు..

జిల్లాలో వక్ఫ్ భూములకు సంబంధించి అనేక వివాదాలు కోర్టులో నడుస్తున్నాయి. వీటిని ఇతరులు అన్యాక్రాంతం చేసుకుని అనుభవిస్తుండగా, వాటిని తిరిగి మసీదులకు అప్పగించాలన్న డిమాండ్ చాలాకాలంగా ఉంది. జిల్లాలోని అనేక మదరసాలు అరకొర వసతులతో దయనీయ స్థితిలో నడుస్తున్నాయి.

మరెన్నో సమస్యలు..

మైనారిటీ నిరుద్యోగ యువకులకు శిక్షణ కేంద్రాలు, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు ఏర్పాటు చేసి ఉపాధి కల్పించాలన్న యోచనలో ప్రభుత్వం లేదు. మౌజాన్, ఇమాంలకు ఇస్తున్న గౌరవవేతనాలు చాలాకాలంగా మంజూరు కాలేదు. జిల్లావ్యాప్తంగా అనేక ఉర్దూ పాఠశాలలు మూతపడ్డాయి. అరకొరగా నడుస్తున్న వాటిలో మౌలిక వసతులు లేవు. ఉపాధ్యాయులు లేక విద్యావలంటీర్లతో కొనసాగుతున్న పాఠశాలలు ఉన్నాయి. ఉర్దూ ఉపాధ్యాయులకు ప్రత్యేక డీఎస్సీ నిర్వహించాలన్న డిమాండ్ ఎంతోకాలంగా ఉంది. రాజకీయాల్లోనూ ముస్లింలకు రిజర్వేషన్ కల్పించాలని మైనారిటీలు కోరుతున్నారు. జిల్లాలో ఉర్దూ మీడియంలో చదువుకున్న విద్యార్థులు ఉపాధ్యాయ విద్యను అభ్యసించేందుకు ప్రత్యేకంగా ఎలాంటి శిక్షణా కేంద్రాలు లేవు. వీటిపై ప్రభుత్వం దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.


మహానేత తర్వాత ముసకబారిపోయాయి:::



మహానేత వైఎస్సార్ మైనారిటీలు కష్టాలు చూసి [illegible] ప్రాధాన్యత [illegible] ఉద్యోగాలతోనే రిజర్వేషన్ కల్పించారు [illegible] కర్తవ్యమ్యాడు..

- ఎస్‌కే.పీరాన్ [illegible]

సుప్రీం కోర్టులో కేసువేసి మరీ తగ్గించారు..



వైఎస్.రాజశేఖరరెడ్డి ముస్లింలకు 5శాతం రిజర్వేషన్ కల్పిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేస్తే, అది చెల్లదంటూ [illegible] పోరాటం.వేసి మరీ 4శాతానికి తగ్గ[illegible]

దరిచేరని ప్రభుత్వ పథకాలు..



చరిత్రలో మైనారిటీలకు అండగా నిలిచిన నాయకుడెవరైనా [illegible] సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టా[illegible] వాస్తవానికి క్షేత్రస్థాయిలో ముస్లిం దరికి చేరడం లేదు. ప్రతి పథకం అమలుకు సవాలక్ష నిబంధనలు విధించి, అతి [illegible] చూస్తున్నారు. అర్హుల నోట మట్టికొడుతు[illegible] ప్రభుత్వం ముస్లింల[illegible]

రైలు కింద పడి యువకుడి మృతి

చిత్తూరు అర్బన్: చిత్తూరు నగరంలోని చక్కర ఫ్యాక్టరీ సమీపంలో తిరుకుమరన్ (32) శుక్రవారం రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. దొడ్డిపల్లెకు చెందిన తిరుకుమరన్ మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో చక్కర ఫ్యాక్టరీ సమీపంలోని రైలు పట్టాలపై ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సూసైడ్‌నోట్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ''జీవితంపై విరక్తి కలిగి ఆత్మహత్య చేసుకుంటున్నాను.. నా చావుకు ఎవరూ కారణం కాదు..'' అని అందులో పేర్కొన్నాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చిత్తూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. రైల్వే పోలీస్ స్టేషన్ హెడ్‌కానిస్టేబుల్ రమణ కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

మాజీ సైనికుల నూతన కార్యవర్గం

చిత్తూరు ఎడ్యుకేషన్: జిల్లా మాజీ సైనికుల నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నట్లు మాజీ సైనిక సంక్షేమ అధికారి వెంకటరాజు తెలిపారు. చిత్తూరు బాపు బాలభవన్‌లో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఈ మేరకు ఎన్నుకున్నట్లు చెప్పారు. నూతనంగా ఎన్నికైన సభ్యులు రెండు సంవత్సరాలు పాటు కొనసాగుతారని పేర్కొన్నారు. ఆర్మీ నూతన క్యాంటీన్, కమ్యూనిటీ భవన్, డిఫెన్స్ కాలనీ నిర్మాణాలకు నూతన కార్యవర్గం పోరాడాలని కోరారు.

నూతన కార్యవర్గం ఇదే..

పళణి (అధ్యక్షుడు), జయనందన్, భాస్కర్‌రాజు (ఉపాధ్యక్షులు), గౌరవాధ్యక్షులు (వెంకటరాజు), సిద్ధార్థ (ప్రధాన కార్యదర్శి), కరుణాకర్, గోపాల్ (కార్యదర్శులు), అశ్వర్థనారాయణ, వీఆర్ రెడ్డి (ఆర్గనైజింగ్ సెక్రటరీలు), మునిరత్నం, సుబ్రమణ్యం, రవిచంద్ర, సతీషకుమార్, రాజేంద్రన్ (జాయింట్ సెక్రటరీలు).

అమిత్‌షాకు శివయ్య ప్రసాదాలు

శ్రీకాళహస్తి: బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్‌షాకు శ్రీకాళహస్తి దేవస్థానం మాజీ చైర్మన్, బీజేపీ నేత కోలా ఆనంద్ శుక్రవారం శివయ్య ప్రసాదాలు అందజేశారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఆయన్ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఢిల్లీలోని పార్టీ కార్యాలయంలో కలసి దుశ్శాలువతో సత్కరించి, స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలు అందజేశారు. శ్రీకాళహస్తి స్వర్ణముఖి నదిలో ఇసుక అక్రమాలపై అమిత్‌షాకు వివరించినట్లు కోలా ఆనంద్ చెప్పారు. గంగానదితో సమానమైన స్వర్ణముఖి నదికి పూర్వవైభవం తీసుకురావాలని కోరినట్లు తెలిపారు. స్వర్ణముఖ నదిపై దృష్టి సారిస్తామని ఆయన హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు.



అమిత్‌షాకు ప్రసాదాలు అందజేస్తున్న కోలా ఆనంద్

మరీ ఇంత దగానా?



- పుంగనూరుకు అన్నింటా అన్యాయమే
- ఏడేళ్లుగా తాగునీటి పైపులైన్లు లేవు
- ఆస్పత్రి విషయంలోనూ 'చంద్రగ్రహణమే'
- అధికారంలోకి రాగానే పుంగనూరు డిపోకి బస్సులు
- సదుం సభలో చంద్రబాబుపై నిప్పులు చెరిగిన జగన్‌మోహన్‌రెడ్డి

సాక్షి ప్రతినిధి, తిరుపతి :

పుంగనూరు నియోజకవర్గంలో జరిగే అభివృద్ధి పనులకు ప్రభుత్వపరంగా సహకరించకపోగా రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉంటూ సొంత జిల్లా అభివృద్ధిని విస్మరించడం చంద్రబాబుకే చెల్లిందని విపక్షనేత, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్వజమెత్తారు. శుక్రవారం సదుం బహిరంగ సభలో జననేత ప్రభుత్వ తీరుపై నిప్పులు చెరిగారు. పుంగనూరు నియోజకవర్గంలో జరిగిన వివిధ అభివృద్ధి పనులను ప్రస్తావించి అవి ప్రజలకు అందుబాటులోకి రాకుండా టీడీపీ ప్రభుత్వం మోకాలడ్డుపెట్టిన వైనాన్ని ఎత్తి చూపారు. జగనన్న ఇంకా ఏమన్నారంటే.. రాష్ట్రానికి చంద్రగ్రహణం పట్టుకుంది. అందుకే ఎక్కడా పురోగతి కానరావడం లేదు. మనిషి ఎదిగే కొద్దీ ఒదగాలి. కానీ.. చంద్రబాబుకు కళ్లు నెత్తికెక్కాయి. అందుకే తనకు ఓటు వేయకపోతే ప్రజలు సిగ్గు పడాలి అంటున్నారు. నేను ఒకటే అడుగుతున్నాను. అసలు నీకెందుకు ఓటు వేయాలో చెప్పు బాబూ.. ప్రజలను మోసం చేసినందుకా, ఒక్క మాట నిలబెట్టుకోనందుకా?. సరే జిల్లా విషయానికే వద్దాం. ఆఖరికి సొంత జిల్లాలోని పుంగనూరుకు కూడా చంద్రబాబు దగా చేశారు. పుంగనూరు పట్టణ ప్రజలకు తాగునీటి సదుపాయం కల్పించాలన్న ఉద్దేశంతో ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కోలకుంటవారిపల్లె దగ్గర రిజర్వాయర్, పట్టణంలో సమ్మర్‌స్టోరేజీ ట్యాంకు నిర్మిస్తే ఏడేళ్లు దాటినా పైపులైన్లు వేయకపోవడం దారుణం. అదేవిధంగా సదుంలో 30 పడకల ఆస్పత్రికి 11 ఎకరాల సొంత స్థలమిస్తే పనులను టెండర్ల దశలోనే నిలిపి వేయడం దగా కాక మరేంటి?. పుంగనూరులో ఆర్టీసీ బస్ డిపో కట్టి ఏడున్నర సంవత్సరాలు గడిచినా ఇప్పటి వరకూ బస్సులు కేటాయించకపోవడం బాబు దుర్మార్గపు పాలనకు నిదర్శనం. అధికారంలోకి రాగానే పుంగనూరు డిపోకి బస్సులు కేటాయిస్తామని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్పష్టం చేశారు. దేవుడి దయ.. ప్రజల ఆశీస్సులతో ప్రభుత్వం అధికారంలోకి రాగానే హంద్రీ–నీవా నీళ్లతో చిత్తూరు జిల్లాను కరువు నుంచి పూర్తిగా కాపాడతామని ఆయన భరోసా ఇచ్చారు.


సదుంలో అభిమానులకు అభివాదం చేస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

సెటిల్‌మెంట్‌గా మార్చండి



'సార్.. మీ నాన్న గారి హయాంలో పేద రైతులకు ఎంతో న్యాయం జరిగింది. ఒకటికాదు.. రెండు కాదు.. ఏడు విడతలుగా భూములు పంపిణీ చేశారు. దీనివల్ల రాష్ట్ర వ్యాప్తంగా రైతాంగానికి సొంత భూమి లభించింది. ఈ అసైన్డ్ (డీకేటీ) భూములను సెటిల్‌మెంట్‌గా మార్చడానికి ప్రస్తుత ప్రభుత్వం వెనుకడుగు వేస్తోంది. చేతిలో ఉన్న డబ్బుతో భూములను అభివృద్ధి చేసుకున్న రైతులు ప్రాణాపాయ స్థితిలో కూడా వీటిని అమ్ముకోలేకపోతున్నారు..' అంటూ రొంపిచెర్లకు చెందిన కవిత తదితరులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి వినతిపత్రం అందచేశారు. కంభంవారిపల్లె క్రాస్ వద్ద జననేతను కలిసిన అక్కాచెల్లెళ్లు డీకేటీ భూముల్ని క్రమబద్ధీకరించాలని కోరారు.

– చిత్తూరు అర్బన్



ఆత్మీయ పలకరింపు

సదుం మండలం గాండ్లవారిపల్లె వద్ద శుక్రవారం నిర్వహించిన ప్రజాసంకల్పయాత్రలో సత్యవేడు పార్టీ ఇన్‌చార్జ్ ఆదిమూలం, వైఎస్సార్‌సీపీ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షులు బీరేంద్రవర్మ పాల్గొన్నారు. జగనన్న అడుగులో అడుగేస్తూ ముందుకు సాగారు. వారిని జననేత ఆత్మీయంగా పలకరించారు. సత్యవేడులోని విశేషాలను అడిగి తెలుసుకున్నారు. అక్కడికి వచ్చినప్పుడు అందరితో కలిసి మరిన్ని విషయాలు చర్చిద్దామని చెప్పారు.

– తిరుపతి మంగళం

మోసం చేశాడన్నా..



తాను అధికారంలోకి రాగానే ఎస్సీ వర్గీకరణ చేసి మాదిగల పెద్ద కొడుకునవుతానన్న పెద్ద మనిషి చంద్రబాబుకు ఇప్పుడు మేము గుర్తుకు రావడంలేదన్నా. షెడ్యూల్ కులాల్లో ఉండే ఉపకులాలకు వారివారి జనాభా తమాషా ప్రకారం ఏబీసీడీ వర్గీకరణ అమలు చేయాలని మందకృష్ణమాదిగ ఉద్యమపోరాటం చేస్తున్నా ఏ నాయకుడూ పట్టించుకోలేదన్నా. తమరు అధికారంలోకి రాగానే ఎస్సీ వర్గీకరణ చేయాలన్నా' అని పలువురు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు జగనన్నను కోరారు. ఎస్సీ వర్గీకరణ అనేది కేంద్రం చట్టం చేయాలని, అయినా మన ప్రభుత్వం రాగానే వర్గీకరణపై తప్పక చర్యలు తీసుకుంటుందని వారికి జననేత భరోసా ఇచ్చారు.

– తిరుపతి మంగళం

కాంట్రాక్టు లెక్చరర్లను ఆదుకోవాలి

'సార్.. కాంట్రాక్టు జూనియర్ లెక్చరర్లను (జేఎల్స్)ను ఆదుకోవాలని ఆ సంఘం రాష్ట్ర నాయకులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కోరారు. ప్రజా సంకల్పయాత్రలో గాండ్లపల్లె శివారులో జననేతను కలిసి, ఆయనకు వినతిపత్రం అందచేశారు. 17 ఏళ్లుగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 3,802 మంది కాంట్రాక్ట్ లెక్చరర్లు పనిచేస్తున్నారని, వీరికి సమాన పనికి సమాన వేతనం రావడం లేదని తెలిపారు. పర్మినెంట్ చేస్తామంటూ.. ప్రభుత్వాలు మోసం చేస్తున్నాయని వాపోయారు. ప్రతి ఏటా బాండ్ పద్ధతి రెన్యువల్ చేసుకునే విధానాన్ని రద్దు చేయాలన్నారు. మహిళా లెక్చరర్లకు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు ఇవ్వాలని, సర్వీసులో మృతి చెందిన వారికి రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియో, హెల్త్ కార్డులు ఇవ్వాలని కోరారు.

– చిత్తూరు అర్బన్

భరోసా ఇవ్వాలన్నా..



'అన్నా పల్లెల్లోని ఆడపిల్లలు బాగా చదువు కోవాలంటే చాలా ఇబ్బందులున్నాయి. డబ్బులేక కొందరు.. వసతుల్లేక మరి కొందరు మధ్యలోనే చదువులు ఆపేస్తా ఉండారు. కొన్ని ఇళ్లల్లో పరిస్థితులు బాగుండడంలేదన్నా. మీలాంటి వారు ఆడపిల్లల చదువుకు భరోసా ఇవ్వాలన్నా..' అంటూ కంభంవారిపల్లెకు చెందిన ఇంటర్ విద్యార్థిని షిగుప్తా కోరారు. ప్రజాసంకల్పయాత్రలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలిసి కొంతదూరం నడిచిన ఆమె బాలికల చదువుకు ఎదురవుతున్న ఇబ్బందులను వివరించారు. ఆడబిడ్డల ఉన్నత చదువుల కోసం ఎలాంటి ఆందోళన పడొద్దని.. మన ప్రభుత్వం రాగానే వారి చదువులపై ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తామని జననేత భరోసా ఇచ్చారు.

– చిత్తూరు అర్బన్

పని ఎక్కువ..వేతనం తక్కువ

2005 నుంచి రాష్ట్రంలో నాలుగు వేల మంది పశుగ్రామీణాభివృద్ధి సంస్థ సిబ్బందిగా, గోపాలమిత్రలుగా పనిచేస్తున్నారు. జిల్లాలో 500 మంది దాకా ఉన్నారు. వీరికి నెలకు రూ.3,500 ఇస్తున్నారన్నా..' అంటూ పలువురు గోపాలమిత్రలు జననేత ఎదుట వాపోయారు. అధికారంలోకి వస్తే రూ.11వేల వేతనం ఇవ్వాలని కోరారు.

– తిరుపతి మంగళం



అ'న్యాయం' అన్నా..!



'సార్.. రాష్ట్రంలో పనిచేస్తున్న ఏ ఒక్క న్యాయవాదికీ సరైన సౌకర్యాల్లేవు. లా డిగ్రీలు చేసి పేదరికంలో మగ్గుతున్న వారు చాలామంది ఉన్నారు. సేవా దృక్పథంతో పనిచేస్తున్న వారికి సౌకర్యాలు, ఆర్థిక భద్రత కల్పించండి' అంటూ విశాఖకు చెందిన సుబ్బిరెడ్డి కోరారు. ఇడుపులపాయ నుంచి ప్రారంభమైన ప్రజా సంకల్పయాత్రలో సుబ్బిరెడ్డి సైతం నడుస్తూ వస్తున్నారు. విశాఖలో న్యాయవాదిగా పనిచేస్తున్న ఈయన కందూరు క్రాస్ వద్ద జననేతను కలిసి న్యాయవాదుల సమస్యలను వివరించారు. ప్రాక్టీస్ చేస్తున్న న్యాయవాదుల్లో చాలా మందికి ఇంటి స్థలం కూడా లేదన్నారు. మృతి చెందిన న్యాయవాదుల కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించే విషయంలో ప్రభుత్వం నాన్పుడు ధోరణి అవలంబిస్తోందని, దీనిపై నిలదీయాలని కోరారు.

– చిత్తూరు అర్బన్

జీతం పెంచలా..



అన్నా..! పదేళ్ల నుంచి పని చేస్తున్నా.. ఇప్పటి వరకు ఒక్కపైసా కూడా జీతం పెంచలేదు.. అంటూ చంద్రన్న సంచార చికిత్స ఉద్యోగులు జననేత ఎదుట వాపోయారు. మన ప్రభుత్వంలో మంచి జరిగేలా చూస్తామని ఆయన హామీ ఇచ్చారు.

–సాక్షి, చిత్తూరు

ఇచ్ఛాపురం దాకా..



అంతులేని అభిమానం పలువుర్ని జననేత వెంట నడిపిస్తోంది. గుంటూరు, ప్రకాశం జిల్లాలకు చెందిన వైఎస్సార్‌సీపీ సేవాదళ్ నేతలు, కార్యకర్తలు ప్రజాసంకల్పయాత్రకు బాసటగా నిలుస్తున్నారు. ఇడుపులపాయ నుంచి ఇచ్ఛాపురం వరకు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వెంటే ఉంటామని చాటిచెబుతున్నారు. అలుపెరుగకుండా అడుగులో అడుగేస్తూ ముందుకు సాగుతున్నారు.

– పలమనేరు



ప్రజా సంకల్ప యాత్ర

మనవడ్ని చూసినాం.. చాలు



'మా లాంటి వాళ్ల కోసం మా మనవడు (వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి) ఎండల్లో నడిసొస్తాండా డంటే చూడాలని వచ్చినాం. ఆయన్ను చూసినాం. మా బాగోగులు అడిగినాడు. సొంత బిడ్డలా మాట్లాడినాడు. పెద్దాయన్ను (వైఎస్ రాజశేఖరరెడ్డి)ని దగ్గర నుంచి చూసినట్లుండాది. మా మనవడు అధికారంలోకి రాగానే ముసలోళ్లకంతా నెలకు రూ.2వేల పింఛన్ ఇస్తామన్నాడు. ఊరూరా ఇదే విషయం చెబుతాం. అందరూ దీవిస్తా ఉండాం. మా మనవడు కచ్చితంగా సీఎం అవుతాడు..' అంటూ కురబపల్లెకు చెందిన వృద్ధులు సంతోషం వ్యక్తం చేశారు. ప్రజాసంకల్ప యాత్రలో భాగంగా పుంగనూరు నియోజకవర్గంలోని గాండ్లపల్లె నుంచి పాదయాత్రగా బయలుదేరిన జననేత అక్కడే ఉన్న వృద్ధుల్ని కలిశారు. ఆప్యాయంగా పలకరించి వారి బాగోగులు అడగడంతో వృద్ధులు ఉప్పొంగిపోయారు. – చిత్తూరు అర్బన్

మాఫీ లేదు..పెట్టుబడీ లేదు



సాక్షి, చిత్తూరు : ప్రజా సంకల్ప యాత్రలో భాగంగా శుక్రవారం చిత్తూరు జిల్లా సదుం మండలం గాండ్లపల్లెలో వరి రైతు సుధాకర్‌తో జననేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మాట్లాడారు. రైతుతో కలిసి ధాన్యం తూర్పారబట్టారు. అనంతరం అన్నదాత కష్టసుఖాలు అడిగి తెలుసుకున్నారు. ఇంకా ఏం అడిగారంటే..

జగన్: ఈ వరి ధాన్యం ఏ రకం?
రైతు: సోనామసూరి సార్
జగన్: ఎకరాకు ఎంత ఖర్చవుతుంది?
రైతు: రూ.30 వేల వరకు అవుతుందన్నా..
జగన్: ఎంత దిగుబడి వస్తుంది?
రైతు: 25 బస్తాల వరకు..
జగన్: ఖర్చులు పోను ఎంత మిగులుతుంది?
రైతు: ఏం మిగలట్లేదు సార్. 75 కేజీల బస్తా రూ.1000. ఇంకా రూ.5 వేలు చేతి నుంచే పడుతోంది. పాడి ఉండబట్టి ఇల్లు గడుస్తోంది.
జగన్: బ్యాంకులో ఎంత రుణం ఉంది? అప్పు మాఫీ అయ్యిందా?
రైతు : రూ.1లక్ష దాకా అప్పు ఉంది. ఒక్క రూపాయీ మాఫీ కాలేదు సార్. చంద్రబాబు నాయుడు మోసం చేసినాడు. బ్యాంకు నుంచి రెండు రోజులకొక సారి వడ్డీ అయినా కట్టాలని ఫోన్ వస్తా ఉండాది. పెట్టుబడులు చూసుకుందుమా..? అప్పులు కట్టుకుందుమా?. ఆ మహానుభావుడు వైఎస్ రాజశేఖరరెడ్డి ఉన్నపుడు రూ.50 వేల దాకా మాఫీ అయ్యింది
జగన్: పాలలో అయినా మిగులుతోందా?
రైతు: ఆడికాడికి సరిపోతా ఉండాది సార్..
జగన్: పాలు లీటర్‌కు రూ.4 రాయితీ ఇస్తామని హామీ ఇచ్చాం తెలిసిందా?
రైతు: తెలిసింది సార్. బాగుంది. పాలపై రాయితీ ఇస్తే చాలా మంచిది. రైతు భరోసా కింద రూ.12,500 ఇస్తారని కూడా తెలిసింది.



కదిలిన జగన్ సైన్యం



గాండ్లపల్లెలో రైతులు ప్రేమగా చుట్టిన తలపాగాతో జననేత జగన్‌మోహన్‌రెడ్డి



ఆనంద క్షణం..



అదిగదిగో అన్న..






తలపాగా ఇ



నవరత్నాలు తెస్తా : అక







చెల్లెమ్మ అభివాదం..



జగనన్న అభిమానం..



రాజన్న బిడ్డను చూడాలని..

జనకెరటం : చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గంలోని సదుంలో జరిగిన బహిరంగ సభకు తరలివచ్చిన అశేష జనం



ఉత్సాహం

గుండె నిండా సంకల్పం..
లక్ష్య సాధనపై పట్టుదల..
ప్రజలతో మమేకమవ్వాలనే బలమైన కాంక్ష..
ఎంచుకున్న మార్గంపై విశ్వాసం..
వెంట అనుసరిస్తున్న వేలాది జనం..

.. ఇవీ వైఎస్సార్‌సీపీ అధినేత..విపక్ష నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని నవ్యోత్సాహంతో పాదయాత్రలో ముందుకు నడిపిస్తున్న అంశాలు.. మొండైన ఆత్మవిశ్వాసంతో అలుపెరుగుని ఆయన అడుగులు రాష్ట్ర చరిత్రను ప్రభావితం చేస్తున్నాయి. ఉదయం తొలి అడుగు పడింది మొదలు చీకటి పడ్డాక బస చేరేవరకూ జనం మధ్యే ప్రస్తానం.. రాజన్న వారసత్వంగా పుణికిపుచ్చుకున్న చెరగని చిరునవ్వు.. సామాన్యుడ్ని అక్కున చేర్చుకునే ప్రేమానురాగం ఈ సంకల్ప సూరీడి విశిష్టతలు. ఇవి చూసే చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గ పల్లె ప్రజలు తమ నాయకుడొచ్చాడని సంబర పడుతున్నారు.. ప్రేమతో అభిమానాలు కురిపిస్తున్నారు.

Praja Sankalpa Yatra



రైతు బిడ్డగా..



...లా చుట్టాలి..



...్కచెల్లెమ్మలకు భరోసా ఇస్తున్న జననేత



అధైర్యపడొద్దు అండగా ఉంటా..



నేనున్నానని : దివ్యాంగుడికి ధైర్యంచెబుతూ..

అభిమానం తోడుగా..



తాత కష్టం వింటున్న మనుమడు

అనురాగ హారతి



గాండ్లపల్లెలో హారతి పడుతున్న అక్కాచెల్లెమ్మలు

ఆత్మీయ సెల్ఫీ



జగనన్నతో సెల్ఫీ తీసుకుంటున్న చెల్లెమ్మ

చిరు కానుక



యాదవ సంఘం నాయకుల కానుక

విన్నపాలు



కందూరు క్రాస్ వద్ద అక్కాచెల్లెమ్మల వినతి

మనువడి ఆప్యాయత



గాండ్లపల్లెలో తాతయ్యను పలకరిస్తూ..

దివ్యమైన భరోసా



సదుంలో దివ్యాంగుడితో మాట్లాడుతూ..



DIRECT FINAL YEAR

■ BA, B.Com, B.Sc, BLIS, BBA, MA, M.Com, MBA, MCA, MLIS, DIP, B.Tech, M.Tech, Ph.D, Yearwise & ఒకేసం.లో కూడా పూర్తి చేసుకొనే అవకాశం. 9032030124,125, [T-2600]

DISTANCE EDUCATION

■ **B.Tech, M.Tech, Diploma, B.A,** B.Com, B.Sc, BBA, BCA, MBA, MCA, M.Phil (Part time). Maruthi Academy, Tirupathi : 90320 30146, 93924 54581. [NA-1243]

FREE DEMO

■ **SAP ABAP** Free Demo on 6th January 2018 @ 4 PM MJ Ziontech IT Solutions, Opp: Jagajeevan Park, Kesavayanagunta Tirupathi: 9618598844 [T-0890797]



BUILDING & CONSTRUCTIONS

■సివిల్ మెటీరియల్ కాంట్రాక్టర్, ఇండ్యుజువల్ డూప్లెక్స్‌హౌసెస్,కమర్షియల్ బిల్డింగ్స్ మెటీరియల్ తో వాస్తు ప్రకారం నిర్మించి ఇవ్వబడును. ఉదయగిరి బిల్డర్స్ & ప్లానర్స్, తిరుపతి, 94938 59332. [T-2596]

LAND FOR SALE

■**తిరుపతి to 7KM. NH-18 A** కు 292 మీ॥ దూరంలో 1.15 ఎకరాలలో రెసిడెన్షియల్/ కమర్షియ ల్ ల్యాండ్ TUDA Limitsలో 30Fts. రోడ్‌తో అమ్మకానికి కలదు. 9573997225, 8500059810. [H-695863]

PLOTS FOR SALE

■M.M.Homes & Developers వారి తిరుపతి రాయలచెరువు రోడ్డు Tuda అప్రూవల్ కలిగిన లీలాకృష్ణ గార్డెన్స్‌లో Plots అమ్మకమునకు కలవు.స్పాట్ రిజిస్ట్రేషన్ బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు. 9885188510, 9032875777. [T-2590]

■**తిరుచానూరు బ్రాహ్మణపట్టు** వద్ద TTD ల్యాండ్స్ ప్రక్కన Tuda అప్రూవల్ ప్లాట్స్ సేల్స్‌కు కలవు. Sqft Rs.650 మాత్రమే. Jan 3 నుండి15 తేదీ వరకు Plot Book చేసుకున్నవారికి 1/2 Kg వెండి ఫ్రీ. ✆ 9000185213, 9885548822. [T-194]

■తిరుపతి 9కి.మీ తొండవాడలో2.77 ఎ.లలో 36 ప్లాట్స్,కొత్త వెంచర్, తుడా ఫైనల్ అప్రూవల్ ప్లాట్స్ కలవు. రెడీ టు కన్‌స్ట్రక్షన్ (LP.No.15/ G1/17)లోన్ సౌకర్యం. ✆ 9030811811. [T-6966]



బంగారం కొనబడును

■బ్యాంక్, ఫైనాన్స్ కంపెనీలలో కుదువ పెట్టిన బంగారం విడిపించి కొనబడును. &విడిపించి ఇతర సంస్థలో కుదువపెట్టబడును. గ్రా॥ ధర రూ.2900 (క్యారెట్లను బట్టి) సంప్ర : 9505906444. [T-0890798]


■బ్యాంక్, ఫైనాన్స్ కంపెనీలలో కుదువ పెట్టిన బంగారం విడిపించి కొనబడును. గ్రా॥ ధర రూ.2900/– వివరాలకు సంప్ర: 939839489, 9700312405 [T-6960]

BEAUTY CARE



■ క్లాసిక్, గోల్డ్ బ్యూటీ క్రీం వాటర్ హైర్ ఆయిల్స్,స్త్రీల చెస్ట్‌ఫిట్ ఆయిల్స్ (450/–) బాత్ పౌడర్‌కు ఆర్థిక స్థోమత కల్గిన ఏరియా డీలర్స్ సంప్ర: 9866966117. [T-0890600]

BUSINESS SERVICES



BUSINESS OFFER

■మెట్రో ఎంటర్‌ప్రైజెస్ః తక్కువ పెట్టుబడి నుండి పేపర్‌ప్లేట్ మిషన్స్ అమ్మబడును. రా మెటీరియల్ & ట్రాన్స్‌పోర్ట్ ఛార్జెస్ ఫ్రీ. 5 సం॥ బైబ్యాక్ అగ్రిమెంట్ కలదు. Ph: 9885604905 [G-676397]

■నిరుద్యోగులకు శుభవార్త! మీ సామర్థ్యం మీద మీకు నమ్మకం ఉందా Eazyspot. Com app listings ద్వారా డబ్బు సంపాదించుకునే అవకాశం కొరకు సంప్ర: 9100889946, 9100889947. [H-695590]

HEALTHCARE




AYURVEDA

■శృంగార సమస్య శీఘ్రస్కలనం పలుచని వీర్యం, నరాల బలహీనత, అంగం వంకర & స్తంభించకపోవడం, ఈ సమస్యల కోసం మా గులికలు, క్రీమ్ & ఆయిల్ లింగవర్ధక యంత్రం ద్వారా పరిష్కారం పొందండి. 7539880120 [W-688271]



DIABETOLOGIST




■ డా॥నాగమ్మ హాస్పిటల్, మల్టీస్పెషాలిటీ డయాబెటిస్ సెంటర్, డా॥ కె.భువనేష్, Consultant Diabetalogist,షుగరువ్యాధి నిపుణులు, భవానీ నగర్,తిరుపతి, 0877-2226533. [T-0890595]

MEDICAL CAMP

■డా॥ కీర్తిన్మయిగారిచే 07.01.2018న కడుపులోమంట, ఆకలి మందగించడం, కాళ్ళ నరాలవాపులు, మూత్రంలో మంట ఇతర స్త్రీ సంబంధిత వ్యాధులు చూడ బడును. JNNహాస్పిటల్, కడప రోడ్, పీలేరు. 7288814440/41. [T-0941852]

■ డా॥ ఇందుమతి (చర్మవ్యాధి నిపుణులు) గారిచే 07.01.2018నజుట్టురాలడం,కాలినగాయాల మచ్చలు మంగు,తామరవ్యాధులకు చూడబడును.JNN చారిటబుల్ హాస్పిటల్,కడపరోడ్,పీలేరు. 7288814440/41. [T-0941851]

OBESITY



WEIGHT LOSS

■5 వారాలలో డైట్ లేకుండా 8–10 KG ల బరువు, చేతులు, తొడలు, పొట్ట సైజు, మలబద్ధకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళ నొప్పు లు తగ్గుతాయి. ఫోన్: 7207923770. [HA-15093]

PEDIATRIC



■డా॥ కె.జయశంకర్, M.D(Paed) (పీడియాట్రిక్) PGIMER,Chandigarh,ప్రముఖ చిన్నపిల్లల వైద్య నిపుణులు,జయశంకర్స్ చిల్డ్రన్స్‌హాస్పిటల్, 18-2-108A,అశోక్‌నగర్,తిరుపతి,08772229766. [T-198]

PERSONAL CARE



CHANGE OF NAME

■ Old Name: Somesula Padmaja New Name: Kolathuru Pagadala Padmaja W/o Somesula Udayakumar, D.No. 15-57/11D2, Prathap Palace, Padmavathi Nagar, M.R.Palli, Tirupati, CTR Dist. A.P. [T-882000]



■సరైన ఉద్యోగం కోసం ఎదురు చూస్తున్నారా! ప్రముఖ కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు కల్పించబడును. సంప్ర: Grow Center, Opp. Palani Theater, R.C.Road, Tirupati. ✆ 9177763174, 7032649950 [T-0890599]

■ తిరుపతిలోని ప్రముఖ మెన్స్ సెలూన్‌లో పనిచేయుటకు హేర్ కటింగ్, బ్యూటీషన్‌పై అనుభవం ఉన్నవారు కావలెను. ✆ 9966608822, 9533333613 [T-881999]

■ రోషిణి మోటార్ డ్రైవింగ్ స్కూల్, కరకంబాడి రోడ్, తిరుపతి డ్రైవింగ్ నేర్పించుటకు లైసెన్స్ మరియు అనుభవం కల్గిన డ్రైవర్లు, రిసెప్షనిస్ట్ కావలెను. 9553554400, 9553559400. [T-0890789]

■ NMM కంపెనీ,చిత్తూరు, మదనపల్లి, కుప్పం, పీలేరు, శ్రీకాళహస్తిల్లో కొత్తగా Branch ల్లో 10-డిగ్రీ P/F యువతీ, యువకులకు Jobs.నెలకు 10వేలు ఆపైన నో ఫీ, రూం ఫ్రీ. 8179527377. [T-0941853]

■ ఎయిర్ కార్గో పార్సిల్ సర్వీస్‌కి రూం+ఆఫీస్ కలవారు తిరుపతి, రేణిగుంట, పుత్తూరు నందు మంచి ఆదాయం తిరుపతికి (బాయ్స్) కావలెను. రూం+భోజనం+జీతం. 9392605869. [T-0941901]

■ Wanted Receptionist, Un Married Below 20yrs Q/F below Tenth, Timings 9.30 AM to 7.30 P.M, 6000 P/M. Central Park, Thilak Road, Tirupati, 7013450339. [T-953]

■ పెట్రోల్ బంకు నందు పనిచేయుటకు పంప్ బాయ్స్ & గర్ల్స్ కావలెను. MNM పెట్రోల్ బంక్, Opp. హోటల్ బ్లిస్, రేణి గుంట రోడ్, తిరుపతి, జీతంః7,500. ✆ 9849043718. [T-6958]

■ **హోటల్‌లో తిరుపతి నందు పనిచేయుటకు** ఆడపనివారు & పురుషులు హెల్పర్స్,అసిస్టెంట్స్ అర్జెంటుగా కావలెను. ✆ 9704906250, 9182023979. [T-6954]

■Wanted Receptionist & Students Councillors. Sal: Up to 12000 K PM. Qual: Any Degree, 2011-2017 Pass Outs, Balaji Colony, Tirupati. Cell: 9966557583 [T-195]

■**ఉద్యోగ అవకాశాలు AP నందు అర్హతః** 10th-మాస్టర్‌డిగ్రీ.ఆకర్షణీయమైన జీతం కలదు. సంప్రః Techno Fin IT Solustion Pvt. Ltd. లక్ష్మీపురం, గుంటూరు. 90303 15618, 90303 15620 [G-676345]

■**జాబ్ గ్యారెంటి మీ జిల్లాలో** నూతనంగా ప్రారంభించిన కం॥లో సూపర్‌వైజర్లు, టీం లీడర్స్, ప్యాకింగ్ బాయ్స్, హెల్పర్లు కావలెను. జీ॥10,000 పైన OT+బోనస్ 2వేలు రూం + మీల్స్ ఫ్రీ సం॥ 9703417043, 8367642170 [C-699302]

■**తిరుపతి హోల్‌సేల్ మెడికల్ డిస్ట్రిబ్యూషన్‌లో** పనిచేయుటకు Order Boys, Comp.Op(Ladies)కావలెను.Age Below 30yrs. Retail మెడికల్ షాప్ నందు పనిచేయుటకు, యువతీ/ యువకులు కావలెను.Experienced (8,000-10,000), Freshers (5500-6500), 9848868869. [T-6965]

■ **తిరుపతిలో పనిచేయడానికి** సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. జీతంః 6500, 7500, Age: 18 to 45 సం.లు. సంప్రదించండి సెల్ః 9032224442. [T-3043]

■ **తిరుపతి బాలాజీ కాలని, ఫ్యాన్సీ షాపు** నందు అమ్మాయిలు / అబ్బాయిలు & ఇంటి నందు పనిచేయుటకు ఆడ మనిషి కావలెను. బయటి వారికి వసతి కలదు. 9849319970. [T-6969]

■ **మా సంస్థలో పనిచేయుటకు యువకులు కావలెను.** (18-35y) Q:7th-Any డిగ్రీ, S:7500 - 10,500/- ఫ్రీ వసతి, ఎటువంటి ఫీజు & అనుభవం అవసరం లేదు. 9490412418, 9100217879. [T-6927]

■ ప్రముఖ Two Wheeler కంపెనీ **తిరుపతి నందు** పనిచేయుటకు కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Two Wheeler ఖచ్చితంగా వుండవలెను. 8328047659, 9100671115. [T-936]

■ **నాయుడుపేట మేనకూరు సెజ్ నందు గల** అరబిందో ఫార్మా కంపెనీ లో కాంట్రాక్ట్ పద్ధతిపై పనిచేయుటకు సెక్యూరిటీ గార్డులు, సెక్యూరిటీ సూపర్‌వైజర్స్ కావలెను. గార్డ్ 9500, సూపర్‌వైజర్ 11,500 P.M. 81425 42121, 9441664146. [T-2613]

■ **AN ISO సర్టిఫైడ్ కంపెనీ ఆంధ్రప్రదేశ్ శ్రీ** సిటీ తడ నందు పనిచేయుటకు SO, ASO & సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. డ్యూటీ 8 గంటలు, భోజనం ఫ్రీ, నెట్ జీతం: SG Rs. 10400/-, సం॥ Action & Projection Security force, Survey No. 30/5A, 31/9, No. H1, NH-5, Gururaghavendra Complex, 1st Floor, Tada, SPSR Nellore Dist, AP-524401. Ph: 9010320486, 9959529922. [HA-15203]

■**Part / Full Time Online Computer** Jobs. Just Typing Words. Earn - 6000/- to 15500/-pm. Daily Payments. Contact : Cell : 91003 58988, Tirupati. [NA-8575]

■ **జిల్లాలో సూర్య కంపెనీ** (Govt.Rgd) ఆఫీస్‌లలో ASM, TL, BM జాబ్ చేయుటకు యువతీ యువకులు కావలెను. Q: 7th, 10th, ITI, డిప్లొమో (P/F). A: 17 to 25. నోఫీజు, రూంఫ్రీ. 95158 55124, 98859 23200 [R-0980640]

■**వ్యవసాయ, ఆరోగ్య రంగాల ద్వారా** సాఫ్ట్‌వేర్‌తో సమానంగా సంపాదించే అద్భుత అవకాశము ఆసక్తి గలవారు. సంప్ర॥ ✆ 89191 33784, 83414 58668. [O-617708]

■ **మీ జిల్లాల్లోని ఏరియాల్లో గల కం॥లకు** సూ॥వైజర్స్, హెల్పర్స్, ప్యాకర్స్, టీమ్‌లీడర్స్ ITI ఆల్‌ట్రేడర్స్ కావలెను. జీతం : 12,600/– OTతో 18000/–,బోనస్ 2500/– రూం+భో॥ ఫ్రీ. ఫోన్ : 99639 80829, 99513 57728. [V- 306]

■ **తిరుపతి** K.T.రోడ్డు నందు ప్రముఖ A/c Show Room నందు పనిచేయుటకు A/c టెక్నీషియన్&హెల్పర్స్ కావలెను.ఉచితవసతి + భోజనం.7799990861/69, 9701166606. [T-2612]

■ **శ్రీ సాయిరూప ఫైనాన్షియర్ నందు** పనిచేయుటకు అనుభం కల్గిన టూ వీలర్ సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ (Male/Female) కావలెను. Salary is based on Experience, రేణిగుంట రోడ్డు, Opp. మానస హోటల్, తిరుపతి, 9000505065. [T-2611]

■Wanted Candidates for Genpact, HCL, Mindtech, HGS, on Saturday for Investment Banking,Accounts,Non-VioceJobs.Any Degree S:10K+Incentive.7095633543, 8466070028. [T-199]

■ **తిరుపతిలో ప్రముఖ జ్యువెలరీ షాపు నందు** పనిచేయుటకు B.Sc (Chemical), BIS హాల్‌మార్క్ చేయుటకు అనుభవం గల అభ్యర్థులు కావలెను. 9989945655, 9949745675. [T-3049]

■ **స్పాట్ జాయినింగ్. తిరుపతి నందు** ప్రముఖ సంస్థలలో కాంట్రాక్ట్ పద్ధతి ద్వారా Diploma, Civil/ B.Tech,Civilఅభ్యర్థులకు జాబ్స్‌కలవు.జీ: 10వేలు +ఆపైన, రూం, భోజన సౌకర్యం. 9030407788. [T-3048]

■**D.R. మహల్ సినిమాహాల్ నందు** పనిచేయుటకు (Male) సెక్యూరిటీ గార్డులు కావలెను. Q : 10th P/F. ఎత్తు : 5.6'. సంప్ర : 8341006131. [A-3911]

■**మీ జిల్లాలోని LTD కంపెనీలకు సూపర్** వైజర్స్ హెల్పర్స్ ఇన్‌చార్జ్, టీం లీడర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం, రూం+ భోజనం ఫ్రీ. 96406 56625, 96407 05668 [G-685]

■ **Wanted Medical Representatives for** TIRUPATHI & CHITTOOR HQS. Fresh or 1 Year experienced. Cont: SERON Pharma Pvt. Ltd. 96009 80499, 96009 1356. [N-179]

■**రాజమండ్రి, విశాఖపట్నం, రేణిగుంట,** గన్నవరం, Hydలో పనిచేయుటకు సూ॥వైజర్స్, లోడర్స్, లోడింగ్ సూ॥వైజర్స్, హౌస్ కీపర్స్, ట్రాలీ సూ॥వైజర్స్, ఇన్‌చార్జెస్ అర్జెంటుగా కావలెను. జీతం : 12,500 OTతో 18,000/– బోనస్ 2 వేలు రూం+ భో॥ఫ్రీ. ఫోన్ : 99894 05910 / 77996 87165. [V- 304]

■**పెద్ద వారికి సేవచేయుటకు యువతీ** యువకులు వెంటనే కావలెను. జీతం: 10,000/– ఉచిత భోజనం+ వసతి. ECIL, Hyd. 9502192727, 9000165899. [HA-17107]

■**మీ ఇంటి వద్దనే ఉంటూ చేతి వ్రాత ద్వారా** ప్రతివారం అధిక ఆదాయం, (అందరూ అర్హులే) సంప్రదించండి: మధు సాయి సర్వీసెస్. 7097286312, 7097286317. [H-695931]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.


బీటీ కాలేజీ యాజమాన్యంతో వాగ్వాదానికి దిగిన విద్యార్థి సంఘాల నేతలు


తుంబకుప్పంలో గ్రామ సభకు వెళ్లకుండా అడ్డుకున్న మహిళలు

నిరసనల వెల్లువ

- **జన్మభూమి కార్యక్రమాల్లో ధర్నాలు, ఆత్మహత్యాయత్నాలు**
- **సమాధానం చెప్పలేక తూతూ మంత్రంగా ముగిస్తున్న అధికారులు**

సాక్షి నెట్‌వర్క్: జన్మభూమి కార్యక్రమాల్లో నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. జిల్లావ్యాప్తంగా ఏ గ్రామంలో చూసినా గతంలో ఇచ్చిన అర్జీలు పరిష్కరించకపోవడం, పింఛన్లు ఆపేయడం, ఇళ్లు మంజూరు చేయకపోవడం, జనం లేక విద్యార్థులను తరలిస్తుండడం తదితర సమస్యలపై ధర్నాలు, నిరసనలతో జన్మభూమి సభలు హోరెత్తుతున్నా యి. ఈ క్రమంలో అధికారులు సభలను తూతూమంత్రంగా ముగిస్తున్నారు.

- ప్రభుత్వం నిర్వహించే ఏ సభకైనా వెళ్లాలి.. లేకుంటే మీకు టీసీలు ఇస్తామంటూ బీటీ కళాశాల ఏఓ, ఎస్ఎఫ్‌సీ ప్రిన్సిపల్ విద్యార్థులకు హుకుం జారీ చేయడంతో వారిలో ఆగ్రహం కట్టలు తెచ్చుకుంది. కళాశాల గేట్లకు తాళం వేసి, అక్కడే రోడ్డుపై బైఠాయించి ధర్నాకు దిగారు. ఏఓ, ఎస్ఎఫ్‌సీ ప్రిన్సిపల్‌ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.
- నాలుగేళ్లుగా డ్వాక్రా రుణమాఫీ కాలేదని మహిళలు జన్మభూమి గ్రామసభలో అధికారులను నిలదీశారు. శ్రీరంగరాజపురం మండలం చిన్నతయ్యూరు గ్రామ సభకు శుక్రవారం మహిళలు పెద్ద ఎత్తున చేరుకుని నిరసన తెలియజేశారు. ప్రభుత్వం ఇచ్చిన రూ.6వేలు వడ్డీలకే చాలక అప్పుల పాలయ్యామన్నారు. దీనిపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.
- సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన జన్మభూమి సభలు ఆటపాటలు, సీఎం ప్రసంగం రికార్డు వాయిస్ వినిపించడానికే పరిమితం చేశారు. శుక్రవారం గంగవరం మండలం పసుపత్తూరు, గుండుగల్లు పంచాయతీల్లో జన్మభూమి గ్రామసభలు ఇదే తరహాలో జరిగాయి. ఈ క్రమంలో సమస్యలు చెప్పుకోవడానికి వచ్చిన జనం ఉసూరుమంటూ వెనక్కుతిరిగారు.
- నగరి మున్సిపల్ పరిధిలోని కొత్తపేటలో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమాన్ని కౌన్సిలర్ అముద బహిష్కరించారు. జన్మభూమి సభకు వెళ్లిన ఆమె గత నాలుగు విడతల్లో ఇచ్చిన అర్జీలకు పరిష్కారం లేదని, అందుకే జన్మభూమి సభను బహిష్కరిస్తున్నానని తెలిపి, సమావేశం నుంచి వెళ్లిపోయారు.
- జన్మభూమి గ్రామసభలను టీడీపీ నాయకులే అడ్డుకోవడం చర్చనీయాంశమైంది. పింఛన్లు, రేషన్‌కార్డులు, పక్కా గృహాలు మంజూరు చేయాలని, దారి స మస్యను పరిష్కరించి, సభ నిర్వహించాలని బంగారుపాళెం మండలం నల్లంగాడు, పెరుమాళ్లపల్లె, తుంబకుప్పం, ఈచనేరిపల్లె, తుంబపాళెం పంచాయతీల్లో ప్రజలు అధికారులను అడ్డుకున్నారు. నల్లంగా డు ఎంపీటీసీ సభ్యురాలు వెంకటమ్మ భర్త రాజమాణిక్యం దారి సమస్యపై వినతిపత్రాలు అందించినా పరి ష్కరించలేదన్నారు. పెరుమాళ్లపల్లె దళితవాడలో ము రికినీటి కాలువ సమస్య పరిష్కరించాలని జన్మభూమి కమిటీ సభ్యుడు రవి ఆధ్వర్యంలో మహిళలు అధికారులను అడ్డుకున్నారు.

- **సమస్యల పరిష్కారం కోసం జనం పట్టుబట్టడంతో గుర్రంకొండ మండలం మర్రిపాడు గ్రామసభ రసాభాసగా మారింది. పాఠశాల భవనం కూలిపోతున్నా పట్టించుకోరా అంటూ గ్రామస్తులు అధికారులపై మండిపడ్డారు. చౌకదుకాణాన్ని బినామీ వ్యక్తులు నిర్వహిస్తూ ఇబ్బంది పెడుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని అన్నారు. 90 ఏళ్లు దాటినా తమకు పింఛన్లు మంజూరు కాలేదని వృద్ధులు ఫిర్యాదు చేశారు. ఇళ్లు మంజూరు చేయలేదని పలువురు మండిపడ్డారు.**


మర్రిపాడులో అధికారులను నిలదీస్తున్న గ్రామస్తులు

- **రేషన్ కార్డు కోసం ఎన్నిసార్లు అర్జీలు ఇచ్చినా అధికారులు పట్టించుకోవడం లేదంటూ శ్రీరంగరాజపురం మండలం చిన్నతయ్యూరు గ్రామం జన్మభూమి సభలో నరసింహులు ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించాడు. నాలుగు విడతలుగా జరిగిన జన్మభూమిలో అర్జీలు ఇచ్చానని, ఇప్పుడు మంజూరైందని చెప్పి తీరా వచ్చాక రాలేదని చెప్పడంతో పురుగులు మందు తాగేందుకు ప్రయత్నించాడు. మిగిలిన వారు కూడా పురుగుల మందు డబ్బాలు చేతపట్టుకుని అధికారులతో వాగ్వాదానికి దిగారు.**

దక్షిణ భారత స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు జిల్లా విద్యార్థులు

చిత్తూరు ఎడ్యుకేషన్: దక్షిణ భారత స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు జిల్లాలోని పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు రూపొందించిన నమూనాలు ఎంపికయ్యాయి. ఈ నెల 3 నుంచి 5వ తేదీ వరకు ఎస్పీఎస్ఆర్ నెల్లూరు జిల్లాలో జరిగిన రాష్ట్ర స్థాయి బాలల వైజ్ఞానిక, గణిత పర్యావరణ ప్రదర్శనలో చిత్తూరు జిల్లాకు చెందిన విద్యార్థులు 18 ప్రయోగ నమూనాలను ఏర్పాటు చేశారు. అందులో 10 నమూనాలు దక్షిణ భారత స్థాయి ప్రదర్శనకు ఎంపికయ్యాయని డీఈఓ పాండురంగస్వామి, జిల్లా సైన్స్ అధికారి శశిధర్ తెలిపారు. ఎంపికైన నమూనాలను ఆ విద్యార్థులు ఈ నెల 7 నుంచి 11 వరకు హైదరాబాద్‌లో జరిగే ప్రదర్శనలో ఏర్పాటు చేస్తారని తెలిపారు. విద్యార్థులు ఆకాష్, కుమార్ బృందం (గైడ్ టీచర్ మునిలక్ష్మి, జెడ్పీ పనపాకం), తరుణ, తిరుమలేష్ (గైడ్ టీచర్ సుధారాణి, జెడ్పీ కరకంబాడి), సుహైల్ బాషా, రెడ్డి దిలీప్ (గైడ్ టీచర్ భాగ్య జెడ్పీ మదనపల్లె), వ్యక్తిగత ప్రదర్శనల కింద సౌమ్య శ్రీ(విజయభారతి, మదనపల్లె), యోగేష్ (జెడ్పీహెచ్ఎస్ సోమల), అనూష (మోడల్ స్కూల్, పుంగనూరు), సాత్విక (జెడ్పీహెచ్ఎస్ చిన్నపర్తిపల్లె), ఉపాధ్యాయుల విభాగంలో చంద్రశేఖర్ (మదనపల్లె), గుణశేఖర్ (జెడ్పీహెచ్ఎస్ సి.గొల్లపల్లె) రూపొందించిన నమూనాలు ఎంపికయ్యాయని డీఈఓ తెలిపారు.


నెల్లూరులో బహుమతులు అందుకుంటున్న చిత్తూరు జిల్లా విద్యార్థులు

రిపబ్లిక్‌డే నాటికి ఓడీఎఫ్‌గా జిల్లా


వీసీలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రద్యుమ్న

పుత్తూరు: రిపబ్లిక్ డే పర్వదినమైన జనవరి 26వ తేదీ నాటికి బహిరంగ మల మూత్ర విసర్జన రహిత జిల్లాగా చిత్తూరు జిల్లా సాకారమయ్యేందుకు అన్ని శాఖల అధికారులు బాధ్యతగా పని చేయాలని కలెక్టర్ ప్రద్యుమ్న ఆదేశించారు. శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం నుంచి ఆయన జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 2.4 లక్షల మరుగుదొడ్ల నిర్మాణమే లక్ష్యంగా పని చేస్తున్నట్లు తెలిపారు. అందులో సుమారు లక్ష మరుగుదొడ్లు నిర్మాణ దశలో ఉండగా, సుమారు 50 వేలు మరుగుదొడ్లు అసలు ప్రారంభమే కాలేదని చెప్పారు. మరుగుదొడ్ల నిర్మాణాన్ని వేగవంతం చేసేందుకు యాప్‌ను అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. ఇందులో ప్రతిరోజూ మరుగుదొడ్ల నిర్మాణం ప్రగతిని పరిశీలించే అవకాశం ఉంటుందన్నారు. సమయం తక్కువగా ఉన్న నేపథ్యంలో అధికారులు చొరవ తీసుకొని లక్ష్యాన్ని పూర్తి చేయాల్సి ఉందన్నారు.

నేటి నుంచి ధాన్యం కొనుగోలు కేంద్రాలు


సమావేశంలో మాట్లాడుతున్న జేసీ గిరీషా

చిత్తూరు కలెక్టరేట్: రైతులు పండించిన ధాన్యం కొనుగోలు చేసేందుకు శనివారం నుంచి జిల్లాలోని అన్ని మండలాల్లో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించనున్నట్లు జేసీ గిరీషా తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని జేసీ కార్యాలయ సమావేశ మందిరంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు గిట్టుబాటు కల్పించేలా చర్యలు తీసుకున్నాయన్నారు. ధాన్యం సాధారణ రకం క్వింటాల్‌కు రూ.1550, ఏ గ్రేడు క్వింటాల్‌కు రూ.1590 చొప్పున ప్రకటించిందన్నారు. జిల్లా వ్యా ప్తంగా మొత్తం 71 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు, అందులో డ్వాక్రా సంఘాల ఆధ్వర్యంలో 41 కేంద్రాలు, సహకార పరపతి సంఘాల ద్వారా 30 కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. పౌరసరఫరాల శాఖ అధికారి చాముండేశ్వరి, డీఎం జయరాములు, జిల్లా సహకారశాఖ అధికారి రవిచంద్ర, డీఆర్‌డీఏ పీడీ రవిప్రకాష్‌రెడ్డి, మార్కెటింగ్ జేడీ ఇందుమతి తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో అగ్రిగోల్డ్ ఏజెంట్ మృతి


సాయిఈశ్వరి

పాకాల: స్థానిక భారతంమిట్టకు చెందిన అగ్రిగోల్డ్ మహిళా ఏజెంట్ సాయిఈశ్వరి(39) గుండెపోటుతో మృతి చెందిన సంఘటన ఆలస్యంగా శనివారం వెలుగులోకి వచ్చింది. మృతురాలి కుటుంబసభ్యుల కథనం మేరకు.. పట్టణంలోని భారతంమిట్ట ఒకటో వీధిలో కాపురం ఉంటున్న ఎం.గిరేంద్రబాబు, ఆయన భార్య సాయిఈశ్వరి 2010 నుంచి 2015వ సంవత్సరం వరకు అగ్రిగోల్డ్ ఏజెంట్లుగా పని చేసి సుమారు రూ.23 లక్షలు ప్రజల వద్ద నుంచి అగ్రిగోల్డ్ సంస్థలో డిపాజిట్ చేయించారు. వారి సొంత సొమ్ము సుమారు రూ.2.50 లక్షలు డిపాజిట్ చేశారు. అయితే అగ్రిగోల్డ్ సంస్థ బోర్డు తిప్పేయడంతో ప్రజల వద్ద నుంచి వీరిపై ఒత్తిళ్లు పెరిగిపోయాయి. ఇటీవలకాలంలో ఒత్తిళ్లు మరీ తీవ్రం కావడంతో మానసిక వేదనకు గురై సాయిఈశ్వరి గురువారం రాత్రి గుండెపోటుతో మృతి చెందింది. ఆమెకు భర్తతో పాటు కుమార్తె సాయివర్షిణి ఉన్నారు.

కాంగ్రెస్ నాయకులు వైఎస్సార్ సీపీలో చేరిక


వైఎస్సార్ సీపీలో చేరిన కాంగ్రెస్ నాయకులు, యువకులతో జంగాలపల్లి

చిత్తూరు కార్పొరేషన్: నగరానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు, యువకులు శుక్రవారం వైఎస్సార్‌సీపీలో చేరారు. స్థానిక లక్ష్మీనగర్‌కాలనీలోని పార్టీ కార్యాలయంలో వైఎస్సార్ సీపీ పార్లమెంటరీ జిల్లా అధ్యక్షుడు జంగాలపల్లె శ్రీనివాసులు సమక్షంలో దాదాపు 150 మంది చేరారు. కాంగ్రెస్ పార్టీ నగర యూత్ అధ్యక్షుడు రెడ్డిగుంట కిషోర్ తన పదవికి రాజీనామా చేసి, వైఎస్సార్‌సీపీలో తన వర్గంతో పాటు చేరారు. అలాగే నగరంలోని పలు ప్రాంతాలకు చెందిన యువకులు కూడా వైఎస్సార్ సీపీలో చేరారు. వారికి జంగాలపల్లి పార్టీ కండువా వేసి, ఆహ్వానించారు. పార్టీ బలోపేతానికి ప్రతి ఒకరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. తమ పరిధిలోని ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. పార్టీలో యువత చేరికతో కొత్త కళ వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ గుడిపాల మండల అధ్యక్షుడు ప్రసాద్‌రెడ్డి, యువజన విభాగం చిత్తూరు పార్లమెంటరీ అధ్యక్షుడు మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు. పార్టీలో చేరిన వారిలో ప్రభుదేవా, శ్రీకాంత్‌రెడ్డి, నాని, (ఇరువారం), నాగేంద్ర(నరిగిపల్లె), విజయ్, రషీద్(గిరింపేట), జగదీష్(దుర్గానగర్‌కాలనీ), గిరి(ఎంజీఆర్‌వీధి), శివారెడ్డి(రామ్‌నగర్‌కాలనీ), వెంకటేష్(శేషాచలపురం), తిలక్(ఓటిచెరువు) ఉన్నారు.

శశికళకు ఎమ్మెల్యే సునీల్‌కుమార్ సన్మానం



శశికళను సత్కరిస్తున్న ఎమ్మెల్యే

చిత్తూరు కలెక్టరేట్: ఆదిత్యా బిర్లా సన్‌లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ చిత్తూరు బ్రాంచ్ అడ్వైజర్ శశికళకు బీమా రంగంలో అంతర్జాతీయ గుర్తింపు వరించింది. ఎండీఆర్–2017 (యూఎస్‌ఏ) అర్హత పొందారు. ఈ సందర్భంగా శుక్రవారం పూతలపట్టు ఎమ్మెల్యే సునీల్‌కుమార్ ఆమెను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎస్‌ఐ చంద్రశేఖర్, సుమంత్, షాలిని పాల్గొన్నారు.

ప్రత్యేక ప్రతిభావంతులను ప్రోత్సహించాలి



విద్యార్థులతో మాట్లాడుతున్న ఆనందరెడ్డి

గుడిపాల: ప్రత్యేక ప్రతిభావంతుల సామర్థ్యాన్ని పెంపొందించడానికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తోంది సర్వశిక్షా అభియాన్ అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ మోహన్ తెలిపారు. నరహరిపేట ఉన్నత పాఠశాలలో ఉన్న భవితా సెంటర్‌ను ఆయన శుక్రవారం అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతిభావంతులు తయారు చేసిన వస్తువులను చూసి అభినందించారు. మధ్యాహ్నభోజన వంటను పరిశీలించి కార్మికులపై అసహనం వ్యక్తం చేశారు. ప్రధానోపాధ్యాయురాలు సబర్‌మతి, సహిత ఉపాధ్యాయులు వాణి, బబిత పాల్గొన్నారు.

విద్యావికాసం పై అవగాహన

చిత్తూరు ఎడ్యుకేషన్ : విద్యావికాసం కార్యక్రమంపై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగిందని పీవీకేఎన్ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ ఆనందరెడ్డి తెలిపారు. శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు దేశాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని చెప్పారు. అనంతరం కళాశాలలో నిర్వహించిన వ్యాసరచన, వ్యక్తృత్వ పోటీలు, క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ సమన్వయకర్తలు సుజన, రఘురామన్, సాంస్కృతిక కార్యక్రమాల సమన్వయకర్త జయచంద్రుడు, సీనియర్ అధ్యాపకులు అన్నపూర్ణ, శారద, రాజశేఖర్‌రెడ్డి, సుబ్రమణ్యం నాయుడు, వాసు పాల్గొన్నారు.

నేడు వైఎస్సార్‌సీపీ సమావేశం

చిత్తూరు(కార్పొరేషన్): చిత్తురు వైఎస్సార్ సీపీ కార్యాలయంలో శనివారం సాయంత్రం 4 గంటలకు వైఎస్సార్ కాంగ్రెస్ సమావే శం నిర్వహిస్తున్నట్లు ఆపార్టీ చిత్తూరు పార్లమెంటరీ జిల్లా అధ్యక్షుడు జంగాలపల్లె శ్రీనివాసులు తెలిపారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి జిల్లాలో పాదయాత్ర చేపడుతున్న నేపథ్యంలో పూతలపట్టు నియోజకవర్గానికి ఈనెల 8న రానున్నట్లు తెలిపారు. ఇందుకోసం 50 డివిజన్లలోని ఇన్‌చార్జిలు, నాయకులు పార్టీ సమావేశానికి తప్పక హాజరు కావాలన్నారు.

నేడు జిల్లాలో స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు

చిత్తూరు ఎడ్యుకేషన్ : జిల్లాలోని అన్ని క్లస్టర్ రిసోర్స్ సెంటర్లలో ప్రాథమికోన్నత స్థాయి సబ్జెక్టు స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు శనివారం జరుగుతాయని సర్వశిక్షా అభియాన్ ఇంచార్జి పీఓ పాండురంగస్వామి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 6 న తెలుగు, సైన్సు, 8 న హిందీ, సోషియల్ సబ్జెక్టులకు సమావేశాలుంటాయన్నారు. సమావేశం వివరాలను సీఎస్ఈ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు.

విద్యార్థుల అభ్యున్నతి కోసమే నైట్ విజిట్

గుడిపాల: విద్యార్థుల విద్యాభున్నతి కోసమే గ్రామాల్లో నైట్‌విజిట్ నిర్వహిస్తున్నట్లు నరహరిపేట పాఠశాల ప్రధానోపాధ్యాయులు సబర్‌మతి అన్నారు. శుక్రవారం వసంతాపురంలో విద్యార్థుల ఇళ్ల వద్దకు వెళ్లారు. విద్యార్థులు చదువుకుంటున్నారా..? లేదా..? అన్న విషయంపై ఆరాతీశారు. ఉపాధ్యాయులు నారాయణ రెడ్డి, ఢిల్లీశెట్టి, శ్రీధర్, భాస్కర్‌నాయుడు, భాగ్యలక్ష్మి, లలితకుమారి, కలైవాణి, శైలజారాణి, జ్యోతిర్మయి, హరిప్రియ తదితరులు పాల్గొన్నారు.

ప్రగతి నివేదికలు సిద్ధం చేయండి

కలెక్టర్ ప్రద్యుమ్న



పోస్టర్‌లను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ ప్రద్యుమ్న

చిత్తూరు కలెక్టరేట్: ప్రభుత్వ శాఖలు తమ ప్రగతి నివేదికలను వెంటనే సిద్ధం చేయాలని కలెక్టర్ ప్రద్యుమ్న ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ భవనంలో అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ నెల 9న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జిల్లా పర్యటనలో భాగంగా వరదయ్యపాళ్యం మండలం చిన్నపాండూరు వద్ద అపోలో టైర్ల పరిశ్రమకు శంకుస్థాపన చేస్తారన్నారు. అనంతరం కుప్పం నియోజకవర్గంలోని రామకుప్పం మండలం దనియాల ఫారెస్ట్ ఎలిఫెంట్ క్యాంప్ వద్ద జన్మభూమి- మాఊరు కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలన్నారు. గ్రామ సభా ప్రాంగణంలో అన్ని శాఖల అభివృద్ధికి సంబంధించిన ప్రగతి నివేదికలను ప్రదర్శన ఏర్పాటు చేయాలన్నారు. అదేగాక ఫొటో ఎగ్జిబిషన్ కూడా ఆకర్షణగా నిర్వహించాలన్నారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా సంప్రదాయ నృత్యాలు, కోలాటాలు అట్టహాసంగా ఏర్పాటు చేయాలన్నారు. వివిధ క్రీడా పోటీలు, జిల్లాస్థాయి రంగవల్లుల పోటీలు తదితరాలను పండుగ వాతావరణంలో నిర్వహించాలన్నారు. ముఖ్యమంత్రి పర్యటనను జేసీ, జేసీ–2లు గిరీష, చంద్రమౌళి పర్యవేక్షిస్తారని, ముందస్తు ఏర్పాట్లను మదనపల్లె, తిరుపతి సబ్‌కలెక్టర్‌లు వెట్రిసెల్వి, నిషాంత్‌కుమార్ పర్యవేక్షిస్తారన్నారు. ఈ సమావేశంలో అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

5కె రన్‌లో ప్రతిఒక్కరూ పాల్గొనాలి..

జన్మభూమి – మాఊరులో భాగంగా ఈనెల 7వ తేదీన నిర్వహించనున్న 5కె రన్‌ను విజయవంతం చేయాలని కలెక్టర్ ప్రద్యుమ్న పిలుపునిచ్చారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ భవనంలో ఆయన 5కె రన్ పోస్టర్లు, టీషర్టులను ఆవిష్కరించారు. ఆ కార్యక్రమం అన్ని గ్రామాల్లో ఆ రోజు ఉదయం 6.30 గంటలకు తప్పనిసరిగా చేపట్టాలన్నారు. చిత్తూరు నగరంలో మెసానికల్ క్రీడా మైదానం నుంచి ప్రారంభమై గాంధీ సర్కిల్, గిరింపేట, శంకరయ్యగుంట, దర్గా సర్కిల్ మీదుగా గాంధీ సర్కిల్ వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ 5కె రన్‌లో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేసీ గిరీష, జేసీ–2 చంద్రమౌళి, డీఎస్‌డీఓ సుదర్శన్‌రాజు, బాస్కెట్‌బాల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ చెంగల్రాయనాయుడు, ఒలింపిక్ అసోసియేషన్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్, శరత్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

పింఛనిస్తామని చెప్పి.. సభలకు రప్పించుకుంటారా..?

జన్మభూమిలో స్థానికుల ఆగ్రహం

గుడిపాల: జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని ప్రభుత్వం ఆర్భాటంగా నిర్వహిస్తున్నా.. ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. వృద్ధులకు, వితంతువులకు పింఛన్లు ఇస్తామని చెప్పి గ్రామసభలకు రప్పించుకున్నారని పలువురు ఆరోపించారు. 2వ తేదీ నుంచి 5వ తేదీ వరకు 9 పంచాయతీలలో జన్మభూమి సభలు జరిగాయి. ఇంతవరకు ఒక్కరికి కూడా పింఛన్ ఇచ్చిన దాఖలాలు లేవు. అలాగే ఎన్టీఆర్ గృహాలు మాటే ఎక్కడా కనిపించడం లేదు. గ్రామాల్లో ఇప్పటికే తీవ్ర వ్యతిరేకతలు రావడంతో జనవరి 11న గుడిపాలలో భారీ స్థాయిలో సమావేశం ఏర్పాటుచేసి పింఛన్లు అందజేస్తామని ఊదరగొడుతున్నారు. శుక్రవారం మండలంలోని మొగరాళ్లపల్లె, చీలాపల్లె, పేయనపల్లె పంచాయతీలలో జరిగిన జన్మభూమి సమావేశాలకు గ్రామీణులను పింఛన్ల పేరుతో రప్పించుకుని తిప్ప పంపారు. దీనిపై పలువురు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలా కూడా వెర్రివాళ్లను చేస్తారా..? అంటూ ఇకపై సమావేశాలకు పిలవండి అంటూ వెళ్లిపోయారు. కాగా చీలాపల్లిలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలోఎమ్మెల్యే సత్యప్రభ పాల్గొన్నారు. తహసీల్దార్ బెన్ను రాజ్, ఎంపీడీఓ మల్లికార్జున్, ప్రత్యేకాధికారి సాయినాథ్, వైస్ ఎంపీపీ వేలాంగణి, వెటర్నరీ డాక్టర్ శివరాజన్, వ్యవసాయాధికారి హిమబిందు హాజరయ్యారు.

విద్యా రంగానికి ప్రభుత్వ పోత్సాహం



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సత్యప్రభ

చిత్తూరు రూరల్: విద్యారంగానికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని విద్యార్థులు ఈ అవకాశాలను అందిపుచ్చుకోవాలని ఎమ్మెల్యే సత్యప్రభ, నగర మేయర్ కఠారి హేమలత పేర్కొన్నారు. చిత్తూరు నగరంలో 17,18,19,20,21,22,23,24 వార్డుల్లో శుక్రవారం జన్మభూమి – మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న సేవలపై వివరించారు. అనంతరం రేషన్‌కార్డు, సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు. ప్రజలు వివిధ సమస్యలపై అధికారులు అర్జీలు ఇచ్చుకున్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ దొరబాబు, కమిషనర్ బాలసుబ్రమణ్యం, పౌరసరఫరాల శాఖ డీటీ శ్రీనివాసులు, కార్పొరేటర్ చందు, నాయకులు కఠారి ప్రవీణ్, వీ,కే విశ్వనాథం, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు. అలాగే చిత్తూరు మండలం దిగువమాసాపల్లి, ముత్తుకూరు పంచాయతీల్లో కూడా చేపట్టారు. కార్యక్రమంలో ఎంపీపీ సునీత, తహసీల్దార్ చంద్రశేఖర్, ఎంపీడీఓ శ్రీనివాసన్ తదితరులు పాల్గొన్నారు.

గ్రహణమొర్రి చికిత్సలను సద్వినియోగం చేసుకోవాలి

చిత్తూరు రూరల్: కర్నూలు జిల్లా నంద్యాలలో ఫిబ్రవరి 1న నిర్వహించే ఉచిత గ్రహణమొర్రి శస్త్ర చికిత్స వైద్యలను సద్వినియోగం చేసుకోవాలని చర్చి పాస్టర్ బాలస్వామి తెలిపారు. శుక్రవారం స్థానిక లెప్రసీ కాలనీలోని చర్చిలో శుక్రవారం ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ప్రతి ఏటా నగరానికి చెందిన ఫౌండేషన్ ఫర్ చిల్డ్రన్ ఇన్ నీడ్ సంస్థ గ్రహణమొర్రికి నంద్యాలలోని శాంతా రామ్ ఆసుపత్రిలో ఉచితంగా శస్త్ర చికిత్స చేస్తోందన్నారు. బాధితులు 83330971272, 9705356737 నంబర్లను సంప్రదించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో చర్చి నిర్వాహకులు భయ్యా మేరి తదితరులు పాల్గొన్నారు.

కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

చిత్తూరు రూరల్: చిత్తూరు మండలం బీఎన్ఆర్‌పేట అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం ఎంఎన్‌ఐ ఆసుపత్రి చెన్నై ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో 100 మందికిపైగా కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఆపరేషన్‌కు ఎంపికైన వారికి ఉచితంగా వైద్య సేవలు అందిస్తామని వైద్యులు పేర్కొన్నారు.స్థానిక సర్పంచ్ శోభా తదితరులు పాల్గొన్నారు.

గంగసాగరంలో ముమ్మరంగా రోడ్డు విస్తరణ పనులు

పాఠశాల, ట్యాంకు కోల్పోతున్నామని స్థానికుల ఆవేదన



గంగాసాగరం పాఠశాల

చిత్తూరు రూరల్: చిత్తూరు రూరల్ మండలంలోని గంగాసాగరంలో రోడ్డు విస్తరణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. దీంతో స్థానికులు చాలా వరకు తమ నివాసాలను కోల్పోతున్నారు. అలాగే ప్రజలకు తాగునీరు సరఫరా అవుతున్న ట్యాంకు కూడా విస్తరణలో పోతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టకుండా అధికారులు అర్ధాంతరంగా కూలదోయడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అలాగే స్థానికంగా ఉన్న ప్రాథమికోన్నత పాఠశాల భవనం కూడా విస్తరణలో దెబ్బతింటోందని తెలిపారు.

వెండితెర తెలుగు/తమిళం



ఎంఎస్ఆర్	:	ఎంసీఏ
చాణుక్య	:	ప్రాజెక్టు – 2 (ఇ)
విజయలక్ష్మి	:	జూమంజీ – 2
దేవి	:	ఒక్క క్షణం
రాఘవ	:	2 కంట్రీస్
ఆనంద	:	వేలక్కారన్ (త)
గురునాథ	:	హలో
వెంకటేశ్వర	:	సక్కపోడు రాజా (త)

‘చుక్కలనే పూవులతో పెద్ద చెట్టులాగా కనిపిస్తోంది ఆకాశం’



గంగనపల్లె వెంకటరమణ
స్కూల్ అసిస్టెంట్ (తెలుగు),
జెడ్పీహెచ్ఎస్, పి.వి.జి. పల్లె,
పుల్లంపేట, వైఎస్ఆర్ కడప జిల్లా

4. వెన్నెల

సామర్థ్యం: 1. అవగాహన- ప్రతిస్పందన

♦ కింది పద్యాలకు ప్రతిపదార్థాలు రాయండి. *4 మార్కులు*

సూచనలు:

1. అన్వయక్రమాన్ని పాటిస్తూ, క్రియా పదంతో ముగించినందుకు 1 మార్కు.
2. అన్ని పదాలకు సరైన అర్థాలు రాసినందుకు (సంధి పదాలను విడదీసి రాయాలి) 3 మార్కులు.

1. సురుచిర తారకా కుసుమ శోభి నభోంగణభూమిc గాలమ న్గరువపు సూత్రధారి జతనంబున దిక్పతికోటి ముందటన్ సరసముగా నటింపcగ నిశాసతి కెత్తిన క్రొత్తతోcపుc బెం దెర యన నొప్పె సాంధ్య నవదీధితి పశ్చిమ దిక్తటంబునన్

ప్రతిపదార్థం:

సురుచిర = చాలా అందమైన
తారకా = చుక్కలనే; కుసుమ = పూల చేత
శోభి = అలంకరించిన
నభః + అంగణ భూమిన్ = ఆకాశమనే రంగస్థలం (వేదిక)పై
కాలము + అన్ = కాలమనే
గరువపు = గొప్ప;
సూత్రధారి = సూత్రధారి (దర్శకుడు)
జతనంబున = ప్రయత్న పూర్వకంగా
దిక్పతి కోటి = దిక్పాలకుల సమూహం
ముందటన్ = ముందు (ఎదుట)
సరసముగా = చక్కగా (యుక్తంగా)
నటింపగ = నాట్యం చేయడానికి సిద్ధపడిన
నిశాసతికి = రాత్రి అనే స్త్రీకి
ఎత్తిన = నిలిపిన (పట్టిన)
క్రొత్త = కొత్తదైన; తోcపున్ = ఎర్రని
పెన్ + తెర = పెద్ద తెర; అనన్ = అన్నట్లుగా
పశ్చిమ దిక్ + తటంబునన్ = పడమటి తీరంలోని (పడమటి దిక్కున)
సాంధ్య = సంధ్యకు సంబంధించిన (సంధ్యాకాలపు)
నవ దీధితి = కొత్త వెలుగు
ఒప్పెన్ = ప్రకాశించింది

♦ **కింది పద్యాలను పాదభంగం లేకుండా పూరించి, భావాలను రాయండి.** *4 మార్కులు*

సూచనలు:

1. పాదభంగం లేకుండా పద్యాన్ని పూరించినందుకు (4 × ½) 2 మార్కులు.
2. సరైన భావం రాసినందుకు 2 మార్కులు మొత్తం.

1. ‘దెసలను కొమ్మ లొయ్య .... సముత్సుకాకృతిన్’ అనే పద్యాన్ని పూరించి, భావాన్ని రాయండి.

పద్యం:

దెసలను కొమ్మ లొయ్య నతిదీర్ఘములైన కరంబులన్ బ్రియం బెసcగcగ నూcది నిక్కి రజనీశ్వరుc డున్నతలీలc బేర్చు నా కస మను పేరి భూరుహము కాంత నిరంతర తారకా లస త్కుసుమ చయంబు గోయుటకొకో యనc బ్రాcకె సముత్సుకాకృతిన్

భావం: దిక్కులనే కొమ్మలతో, ప్రకాశించే చుక్కలనే పూవులతో పెద్ద చెట్టులాగా కనిపిస్తోంది ఆకాశం. తన పొడవైన చేతులతో ఆ పూవులను అందుకునేందుకా అన్నట్లు చంద్రుడు మిక్కిలి ఉత్సాహంతో విజృంభించాడని ఎర్రన వర్ణించాడు.

సామర్థ్యం : 2. వ్యక్తీకరణ (స్వీయ రచన)

♦ లఘు సమాధాన ప్రశ్నలు. *2 మార్కులు*

1. **వెన్నెల పాఠ్యాంశాన్ని రచించిన కవి గురించి రాయండి.**
కవి: ఎర్రా ప్రెగ్గడ (ఎర్రన) **కాలం:** 14వ శతాబ్దం
రచనలు: భారతంలో అరణ్య పర్వ శేషం, హరివంశం, నృసింహపురాణం,రామాయణం మొదలైనవి.
బిరుదులు: శంభుదాసుడు, ప్రబంధ పరమేశ్వరుడు
శైలి: ఎర్రన రచనలో వర్ణనలు అధికంగా ఉంటాయి. తరువాతి కాలంలోని కవుల వర్ణనకు ఎర్రన వర్ణనలే ప్రేరణనిచ్చాయి.
ఇతర విషయాలు: కవిత్రయంలో మూడవవాడు ఎర్రన. ఈయన గురువు శంకరస్వామి. తల్లిదండ్రులు పోతమాంబిక, సూరనార్యులు. ఎర్రన అద్దంకిని రాజధానిగా చేసుకొని పాలించిన ప్రోలయ వేమారెడ్డి ఆస్థాన కవి.

2. **వెన్నెల పాఠ్యాంశ నేపథ్యాన్ని రాయండి.**
హిరణ్యకశిపుడు వనవిహారం చేసిన సందర్భంలో వసంత రుతువును, సాయం సమయాన్ని, చంద్రోదయాన్ని ఎర్రన వర్ణించాడు. రోజంతా తీవ్రమైన ఎండను ప్రసరింపజేసిన సూర్యుడు ఇంకా ఉష్ణ తాపాన్ని పెంచితే అసుర నాయకుడైన హిరణ్యకశిపుడు సహింపడేమో అన్నట్లు నెమ్మదిగా పక్కకు తొలగిపోయాడు. ఆ తర్వాత ప్రకృతిలో వచ్చిన మార్పులను వర్ణించడమే ఈ పాఠ్యాంశ నేపథ్యం.

3. **కావ్య ప్రక్రియను గురించి రాయండి.**
ఎర్రన రచించిన ‘వెన్నెల’ పాఠ్యాంశం కావ్య ప్రక్రియకు చెందింది. ప్రాచీన తెలుగు సాహిత్య ప్రక్రియల్లో కావ్య ప్రక్రియ ఒకటి. ఇందులో వర్ణనలు ఎక్కువగా ఉంటాయి. కావ్యాల్లో శృంగార, భక్తి, వీర రసాలకు, కథాకథనానికి ప్రాధాన్యం ఉంటుంది. నృసింహ పురాణం, హరివంశం మొదలైనవి ఎర్రన కావ్యాలు.

4. **వెన్నెలను వర్ణించడానికి కవి ఏయే అంశాలను ఎన్నుకున్నాడో తెల్పండి.**
కవిత్రయంలో మూడవ వాడు ఎర్రన. ఈయన తన నృసింహపురాణంలో వెన్నెలను ఎంతో రమణీయంగా వర్ణించాడు. వెన్నెల తెల్లగా ఉంటుంది. కాబట్టి ధవళ వర్ణాన్ని సూచించే పాలసముద్రం, ప్రకాశిస్తున్న చంద్ర బింబం, సరస్సులో విచ్చుకున్న కలువపూలు, చంద్ర కాంత శిలలు, అందమైన స్త్రీల చిరునవ్వుల కాంతి అనే అంశాలను ఎన్నుకొని కవి వెన్నెలను వర్ణించాడు.

5. **‘కాటుక గ్రుక్కినట్టి కరవటంబన జగదండఖండ మమరె’ ఈ మాటలు కవి ఏ సందర్భంలో పేర్కొన్నాడో వివరించండి.**
సాయం సంధ్యా సమయంలో ఆకాశంలో దట్టంగా వ్యాపించిన చీకటిని వర్ణిస్తున్న సందర్భంలో కవి ఎర్రన పలికిన మాటలివి. అధికమైన చీకటి కారణంగా కంటికి ఏమీ కనిపించడం లేదు. ఇది ఎట్లా ఉందంటే దిక్కులు, ఆకాశం, భూమి ఒకదానిలో ఒకటి కలిసిపోయి, బాగా కాటుక నింపిన భరిణె (కరవటంబు) లాగా విశ్వమంతా నల్లగా ఉందని కవి పేర్కొన్నాడు. కవి ఊహ నిజంగా అద్భుతం.

♦ **మరికొన్ని మాదిరి ప్రశ్నలు**

6. పున్నమి నాటి చంద్రబింబాన్ని చూస్తే చంద్రుడిలో ఏమేమి ఉన్నట్లుగా మీరు అనుభూతి చెందుతారు?
7. పౌర్ణమి నాటి కలువలను చూస్తుంటే మీకు కలిగే ఆనందం ఎలా ఉంటుందో ఊహించి రాయండి.
8. వెన్నెలను చూసిన కలువలు ఎలా ప్రతిస్పందించాయో మీ పాఠం ఆధారంగా రాయండి.
9. చంద్రుడు తన వెన్నెలతో ప్రపంచానికి ఆహ్లాదాన్ని ఎలా కలిగించాడని ఎర్రన వర్ణించాడు?

♦ **మాదిరి వ్యాసరూప సమాధాన ప్రశ్నలు. 5 మార్కులు**

1. వెన్నెల పాఠ్యభాగ సారాంశాన్ని మీ సొంతమాటల్లో రాయండి. (లేదా)



2. వెన్నెల విస్తరించిన విధానాన్ని మీ సొంతమాటల్లో రాయండి. (లేదా)
3. రాత్రి అనే ఆలోచన రానీయక, చీకటి అనే పేరును విననీయక ఆనంద తరంగంలా విస్తరించిన వెన్నెల విజృంభణను మీ సొంతమాటల్లో రాయండి.

సామర్థ్యం : 3. భాషాంశాలు (పద జాలం)

♦ **కింది పదాలను సొంతమాటల్లో ఉపయోగించి రాయండి.**

1. స్మిత కాంతి = చిరునవ్వుల వెలుగు
ఇంటికి వచ్చిన అతిథులను స్మితకాంతితో పలకరించాలి.
2. దివి = ఆకాశం
సూర్యచంద్రులు దివిలో ప్రయాణిస్తారు.
3. మిక్కుటం = ఎక్కువ
పెద్దనోట్ల రద్దు కారణంగా పేద ప్రజలు మిక్కుటంగా బాధలు పడ్డారు.
4. రజనీకర బింబం = చంద్ర బింబం
పౌర్ణమి నాటి రజనీకరబింబం ఎంతో ఆనందాన్నిస్తుంది.

నానార్థాలు

1. వెల్లి = ప్రవాహం, పరంపర, పాలవెల్లి
2. కుండలి = పాము, నెమలి, వరుణుడు
3. నిట్టవొడుచు = ఉప్పొంగు, విజృంభించు, రోమాంచితమగు

పర్యాయ పదాలు

1. చాడ్పు = విధం, భంగి, రీతి, తీరు
2. వెల్లి = ప్రవాహం, వెల్లువ
3. కైరవం = కలువ, కల్హారం, కుముదం, ఇందీవరం
4. కౌముది = వెన్నెల, చంద్రిక, జ్యోత్స్న
5. చంద్రుడు = ఇందుడు, శశాంకుడు, నిశాకరుడు
6. తమస్సు/తమం= చీకటి, ఆంధ్యం, అంధకారం, ఇరులు

ప్రకృతులు-వికృతులు

1. సంధ్య – సంజ; 2. దిశ – దెస
3. ధర్మము – దమ్మము 4. రాత్రి – రాతిరి
5. నిశ – నిసి 6. గౌరవము – గారవము
7. యత్నము–జతనము 8. చంద్రుడు–చందురుడు

వ్యాకరణాంశాలు

♦ **కింది పదాలను విడదీసి, సంధి పేరు రాయండి**

1. రజనీశ్వరుడు = రజని + ఈశ్వరుడు –సవర్ణదీర్ఘ సంధి
2. చంద్రికాంబోధి = చంద్రిక + అంబోధి –సవర్ణదీర్ఘ సంధి
3. సముత్సుకాకృతిన్ = సముత్సుక + ఆకృతిన్ –సవర్ణదీర్ఘ సంధి
4. దివసేంద్రుడు = దివస + ఇంద్రుడు –గుణ సంధి
5. కాంతోపలంబులు = కాంత + ఉపలంబులు –గుణ సంధి
6. తలమెక్కి = తలము + ఎక్కి –ఉత్వ సంధి
7. చంద్రుడుదయించె = చంద్రుడు + ఉదయించె –ఉత్వ సంధి
8. ఖండమమరె = ఖండము + అమరె –ఉత్వ సంధి
9. దీర్ఘములైన = దీర్ఘములు + ఐన –ఉత్వ సంధి
10. ధీరంబైన = దీరంబు + ఐన –ఉత్వ సంధి
11. అత్యంత = అతి + అంత –యణాదేశ సంధి
12. వంటాముదము = వంట +ఆముదము –అత్వ సంధి
13. ఏమనిరి = ఏమి + అనిరి –ఇత్వ సంధి
14. అవ్విధంబున = ఆ + విధంబున –త్రిక సంధి
15. చనదొరు = చనదు + ఒరు –ఉత్వ సంధి

♦ **కింది పదాలకు విగ్రహ వాక్యాలు రాసి, సమాసాలను పేర్కొనండి.**

1. నలుదెసలు = నాలుగు సంఖ్య గల దెసలు –ద్విగు సమాసము
2. సూర్యచంద్రులు= సూర్యుడునూ, చంద్రుడునూ –ద్వంద్వ సమాసము

♦ **కింది పద్యపాదాల్లోని అలంకారాన్ని గుర్తించండి. లక్షణ సమన్వయం చేయండి.**

అభినుతేందు చంద్రికాంబోధి యఖిలంబు నీట నిట్టలముగ నిట్టవొడిచె.
– ఇందులో రూపకాలంకారం ఉంది.
ఇక్కడ వెన్నెల (చంద్రిక) అనే సముద్రము (అంబుధి) నుంచి చంద్రుడు (అభినుత + ఇందు) నిండుగా (నిట్టలముగా) ఆవిర్భవించాడు (నిట్టవొడిచె) అని చెప్పడం జరిగింది. ఉపమేయమైన వెన్నెలకు ఉపమానమైన సముద్రానికి అభేదం చెప్పబడింది. కాబట్టి ఇది రూపకాలంకారం.

పద్యాలు – లక్షణాలు

♦ **తేటగీతి:**

1. ఇది ఉపజాతి పద్యం. నాలుగు పాదాలు ఉంటాయి
2. ప్రతిపాదంలో ఒక సూర్యగణం, రెండు ఇంద్ర గణాలు, మరలా రెండు సూర్య గణాలు వస్తాయి. (సూర్యుడొక్కరుండు, సురరాజులిద్దరు, దినకర ద్వయంబు తేటగీతి)
3. ప్రతిపాదంలో ఒకటో అక్షరానికి నాలుగో గణ మొదటి అక్షరానికి యతి చెల్లుతుంది.
4. ప్రాస నియమం ఉండదు.

♦ **ఆటవెలది:**

1. ఇది ఉపజాతి పద్యం. నాలుగు పాదాలు ఉంటాయి
2. ఒకటి, మూడు పాదాల్లో వరసగా మూడు సూర్య గణాలు, రెండు ఇంద్ర గణాలు ఉంటాయి.
3. రెండు, నాలుగు పాదాల్లో ఐదు సూర్యగణాలే ఉంటాయి. (ఇన గణ త్రయంబు, ఇంద్ర ద్వయంబు హంస పంచకంబు ఆటవెలది)
4. ప్రతి పాదంలో ఒకటో అక్షరానికి నాలుగో గణ మొదటి అక్షరానికి యతి చెల్లుతుంది. యతి లేని చోట ప్రాస యతి ఉంటుంది.
5. ప్రాస నియమం ఉండదు.

'నాదేశం నశించే పరిస్థితుల్లో నేను జన్మించాను'



మగ్గం వెంకటరమణారావు
అసిస్టెంట్ ప్రొఫెసర్,
ప్రభుత్వ డిగ్రీ కళాశాల.





మాదిరి ప్రశ్నలు

1. కింది వాటిలో 'అక్షరాజ్య కూటమి'లోని దేశాలేవి?
1) నార్వే, స్వీడన్, డెన్మార్క్
2) ఇటలీ, జర్మనీ, జపాన్
3) అమెరికా, చైనా, స్పెయిన్
4) రష్యా, ఫ్రాన్స్, బ్రిటన్

2. 'కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ చైనా' తొలి సమావేశం ఎక్కడ జరిగింది?
1) బీజింగ్ 2) నాన్‌కింగ్
3) షాంఘై 4) పెకింగ్

3. ఇటలీ ఏకీకరణోద్యమంలో కీలక పాత్ర పోషించిన గారీబాల్డీ ఎక్కడ జన్మించాడు?
1) నైస్ 2) టస్కనీ
3) సార్డీనియా 4) వెనిస్

4. ముస్తాఫ కెమాల్ పాషాకు ఉన్న బిరుదు అయిన 'కెమాల్' అంటే?
1) వేగు చుక్క 2) పరిపూర్ణుడు
3) రక్షకుడు 4) విమోచకుడు

5. కింది వాటిలో సరైన జత ఏది?
1) హిట్లర్ ఆత్మహత్య -1945
2) ఐక్యరాజ్య సమితి సచివాలయం – న్యూయార్క్
3) ఉదయించే సూర్యుడి భూమి – జపాన్
4) పైవన్నీ సరైనవే

6. అడాల్ఫ్ హిట్లర్ ఎవరి తత్వ సిద్ధాంతాలకు ప్రభావితుడయ్యాడు?
1) హిడెన్‌బర్గ్ 2) ముత్సుహిటో
3) జోసెఫ్ గోబెల్స్ 4) నీషే

7. కింది వాటిలో నల్లమందు యుద్ధాలు ఏయే దేశాల మధ్య జరిగాయి?
1) చైనా – బ్రిటన్
2) జర్మనీ – ఆస్ట్రియా
3) జపాన్ – అమెరికా
4) ఫ్రాన్స్ – ఇటలీ

8. 'చైనా జాతి పిత' అని ఎవరిని పిలిచారు?
1) సన్ యెట్ సేన్ 2) చౌ ఎన్ లై
3) చూటే 4) మావో సే టుంగ్

9. రెండో విక్టర్ ఇమ్మాన్యుయేల్ ఏ ప్రాంత పాలకుడిగా కీర్తిగాంచి నిజాయితీపరుడైన రాజుగా ప్రసిద్ధి చెందాడు?
1) సార్డీనియా 2) ఫ్లారెన్స్
3) వెనిస్ 4) సెవాయ్

10. 'నల్లచేయి' అనే గుర్తు ఉన్న 'నరోరా ఒడ్రానా సంస్థ' ఏ దేశ విప్లవ సంస్థ?
1) బోస్నియా 2) సెర్బియా
3) ఆస్ట్రియా 4) మొరాకో

11. కౌంట్ కవూర్ స్థాపించిన పత్రిక ఏది?
1) పీపుల్స్ అబ్జర్వర్
2) ఇల్ రిసార్జిమెంటో
3) ఇస్క్రా 4) అవంతి

12. 'మతం లేని రాజ్యం దిక్సూచి లేని నౌక లాంటిది' అని అన్నదెవరు?
1) మెటర్నిక్ 2) ఆటోవాన్ బిస్మార్క్
3) మొదటి విలియం
4) నెపోలియన్ బోనాపార్టే

13. ఆస్ట్రియా యువరాజు 'ఆర్చ్‌డ్యూక్ ఫెర్డినాండ్'ను ఎక్కడ హత్య చేశారు?
1) సరజెవో 2) వార్సా
3) బెర్న్ 4) జెనీవా

14. ఫ్రాన్స్ చక్రవర్తి నెపోలియన్ బోనా పార్టే 'కంకార్డేట్' అనే మత ఒప్పందం ఎవరితో చేసుకున్నాడు?
1) పోప్ 10వ లియో
2) పోప్ 6వ అలెగ్జాండర్
3) పోప్ 7వ పయిస్
4) పోప్ 5వ పయిస్

15. వర్సయిల్స్ సంధి సమావేశంలో పాల్గొన్న ఇటలీ ప్రధాన మంత్రి ఎవరు?
1) ఆర్లాండో 2) జార్జ్ క్లెమెన్సో
3) లాయిడ్ జార్జ్ 4) ఉడ్రో విల్సన్

16. 'యుద్ధం ప్రష్యన్ల జాతీయ పరిశ్రమ' అని అన్నదెవరు?
1) డాంటన్ 2) మిరాబూ
3) రాబిస్పియర్ 4) లఫాయితే

17. కింది వాటిలో జోసెఫ్ మాజినీ స్థాపించిన సంస్థ?
1) ఎర్ర చొక్కాల దళం
2) నల్ల చొక్కాల దళం
3) తుంగ్ మెంగ్ హుయి విప్లవ సంస్థ
4) యంగ్ ఇటలీ సంస్థ

18. జపాన్‌లో 'షింటో' ప్రాచీన మతం. 'షింటో' అంటే?
1) విప్లవ భూమి 2) పవిత్ర భూమి
3) దేవతల మార్గం
4) దైవ శాపగ్రస్త దేశం

19. నెపోలియన్ బోనా పార్టే ఏ తేదీన జన్మించాడు?
1) 1769 ఆగస్టు 15
2) 1779 జనవరి 26
3) 1789 మార్చి 19
4) 1766 అక్టోబర్ 14

20. 'ఆసియా ఆసియావాసులకే' అనే నినాదం ఏ దేశానిది?
1) జపాన్ 2) చైనా
3) భారత్ 4) శ్రీలంక

21. నెపోలియన్ బోనాపార్టేకి సంబంధించి కింది వాటిలో సరైంది?
1) 1804లో ఫ్రాన్స్ చక్రవర్తిగా అధికారం చేపట్టాడు
2) రెండో జస్టీనియన్‌గా కీర్తి పొందాడు
3) 1815లో వాటర్లూ యుద్ధం చేశాడు
4) పైవన్నీ సరైనవే

22. వ్యాపార నిమిత్తం చైనాలో అడుగుపెట్టిన తొలి ఐరోపావాసులు ఎవరు?
1) బ్రిటిషర్లు 2) ఫ్రెంచ్‌వారు
3) పోర్చుగీస్‌వారు 4) డచ్చివారు

23. నెపోలియన్ బోనాపార్టే 'భూఖండ విధానం' ఏ దేశానికి వ్యతిరేకంగా చేపట్టాడు?
1) ప్రష్యా 2) ఇంగ్లండ్
3) రష్యా 3) ఆస్ట్రియా

24. మొదటి ప్రపంచ యుద్ధ కాలంలో 21 డిమాండ్ల పత్రాన్ని జపాన్ ఏ దేశానికి పంపింది?
1) ఇంగ్లండ్ 2) రష్యా
3) ఫ్రాన్స్ 4) చైనా

25. టర్కీ.. నానాజాతి సమితిలో ఎప్పుడు సభ్యత్వం పొందింది?
1) 1932 2) 1934
3) 1936 4) 1938

26. 'బ్లడ్ అండ్ ఐరన్ పాలసీ సృష్టికర్త ఎవరు?
1) జోసెఫ్ మాజినీ
2) డాక్టర్ సన్‌యెట్‌సేన్
3) ఆటోవాన్ బిస్మార్క్
4) మూడో నెపోలియన్

27. 'స్త్రీ సంపూర్ణ వ్యక్తిత్వానికి మాతృత్వం ఎలాంటిదో, సంపూర్ణ వికాసానికి యుద్ధం అలాంటిది' అని అన్నదెవరు?
1) లెనిన్ 2) స్టాలిన్
3) అడాల్ఫ్ హిట్లర్
4) బెనిటో ముస్సోలినీ

28. నానాజాతి సమితి సచివాలయం కేంద్ర కార్యాలయం ఎక్కడ ఉంది?
1) జెనీవా 2) న్యూయార్క్
3) బెర్లిన్ 4) మాస్కో

29. అడాల్ఫ్ హిట్లర్ స్థాపించిన 'రహస్య పోలీస్ దళం' ఏది?
1) రీచ్‌స్టాగ్ 2) థర్డ్ సెక్షన్
3) గెస్టాపో 4) ఆగ్‌పూ

30. నానాజాతి సమితిని ఎప్పుడు స్థాపించారు?
1) 1918 2) 1920
3) 1922 4) 1924

31.'ప్రాచ్య విజ్ఞాన కోశం' అని ఏ దేశాన్ని పిలుస్తారు?
1) శ్రీలంక 2) జపాన్
3) చైనా 4) బర్మా

32. కింది వాటిలో అడాల్ఫ్ హిట్లర్ రాసిన గ్రంథం ఏది?
1) ఏప్రిల్ థీసిస్ 2) మీన్‌కాంఫ్
3) ద స్టడీ ఆఫ్ ఫిజికల్ కల్చర్
4) దాస్ కాపిటల్

33. బెనిటో ముస్సోలిని.. ఫాసిస్ట్ పార్టీని ఎక్కడ స్థాపించాడు?
1) వెనిస్ 2) మిలాన్
3) ఫ్లారెన్స్ 4) రోమ్

34. 'కార్బోనరీ' అంటే?
1) సంగీత బృందం 2) గ్రామీణ రైతులు
3) బొగ్గును కాల్చేవారు
4) యుద్ధ ఖైదీలు

35. 'టర్కీ టర్కులకే' అనే నినాదం ఇచ్చిందెవరు?
1) ఇస్మత్ ఇనోను
2) ముస్తాఫ కెమాల్ పాషా
3) అలీ ఫతేహ్ ఒక్యార్
4) జెనిటో జౌరజ్

36. ఐరోపా ఖండంలో వియన్నా కాంగ్రెస్ సమావేశం ఎప్పుడు జరిగింది?
1) 1815 2) 1817
3) 1819 4) 1821

37. కింది వాటిలో సరైన జత ఏది?
1) ఫ్యూరర్ – అడాల్ఫ్ హిట్లర్
2) ఇల్‌డ్యూస్ – బెనిటో ముస్సోలిని
3) అటాటర్క్ – ముస్తాఫా కెమాల్ పాషా
4) పైవన్నీ సరైనవే

38. పెరల్ హార్బర్ సంఘటన ఏ తేదీన జరిగింది?
1) 1941 డిసెంబర్ 7
2) 1942 డిసెంబర్ 17
3) 1943 ఆగస్టు 16
4) 1944 మార్చి 19

39. ఫాసిస్ట్ పార్టీ చిహ్నాలు ఏవి?
1) సూర్యుడు, నాగలి
2) స్వస్తిక్, నక్షత్రం 3) పావురం, పులి
4) పుల్లల మోపు, గొడ్డలి

40. 'ఇటలీ జాతీయోద్యమానికి ఆత్మ' అని ఎవరిని పేర్కొంటారు?
1) మాజినీ 2) గారీబాల్డీ
3) కౌంట్‌కవూర్ 4) విన్సెంట్ జియోబర్టీ

41. చైనాలో 'బాక్సర్ తిరుగుబాటు' ఎప్పుడు జరిగింది?
1) 1900 2) 1902
3) 1904 4) 1906

42. కింది వాటిలో సరైన జత ఏది?
1) సమురాయ్ – సైన్యాధికార వర్గం (జపాన్)
2) మంచూ – చైనాను పాలించిన చివరి రాజవంశం
3) 20వ శతాబ్దపు కన్ఫ్యూషియస్ – సన్‌యెట్‌సేన్
4) పైవన్నీ సరైనవే

43. అడాల్ఫ్ హిట్లర్ తన ఆర్థికమంత్రిగా ఎవరిని నియమించాడు?
1) లియోపాల్డ్ 2) బెనెడెట్టి
3) షాట్ 4) వాన్‌రూన్

44. 'మెయిజీ' అంటే?
1) విజ్ఞతతో వ్యవహరించడం
2) నియంతృత్వ పాలన
3) పెద్ద భూస్వామ్య వర్గం
4) దైవలోక చక్రవర్తి

45. చౌఎన్‌లై ప్రధానిగా 'ప్రజా రిపబ్లిక్' ఏ దేశంలో ఏర్పడింది?
1) జపాన్ 2) చైనా
3) ఆస్ట్రియా 4) ప్రష్యా

46. ఆటోవాన్ బిస్మార్క్ ప్రష్యా చాన్స్‌లర్‌గా ఎప్పుడు పదవీ బాధ్యతలు చేపట్టాడు?
1) 1862 2) 1864
3) 1866 4) 1868

47. 'నాదేశం నశించే పరిస్థితుల్లో నేను జన్మించాను' అని అన్నదెవరు?
1) మొదటి విలియం
2) 16వ లూయి 3) ముత్సుహిటో
4) నెపోలియన్ బోనాపార్టే

48. ఫ్రాంక్‌ఫర్ట్ సంధి(1871) ఏయే దేశాల మధ్య జరిగింది?
1) ఫ్రాన్స్, ప్రష్యా 2) ప్రష్యా, డెన్మార్క్
3) డెన్మార్క్, ఆస్ట్రియా
4) ఫ్రాన్స్, ఆస్ట్రియా

49. 'ఐరోపా జబ్బు మనిషి' అని ఏ దేశానికి పేరు ఉంది?
1) జర్మనీ 2) టర్కీ
3) ఇంగ్లండ్ 4) ఫ్రాన్స్

50. నెపోలియన్ బోనాపార్టే.. ప్రెస్‌బర్గ్ సంధి ఏ దేశంతో చేసుకున్నాడు?
1) పోలాండ్ 2) డెన్మార్క్
3) రష్యా 4) ఆస్ట్రియా

51. మొదటి ప్రపంచ యుద్ధం జరిగిన కాలం?
1) 1914-1918 2) 1915-1918
3) 1914-1917 4) 1914-1924

52. 'బ్యాటిల్ ఆఫ్ నేషన్స్' అని ఏ యుద్ధానికి పేరు?
1) లీప్‌జిగ్ యుద్ధం 2) వాటర్లూ యుద్ధం
3) జీనా యుద్ధం 4) ఆస్టర్లిట్జ్ యుద్ధం

53. 'పొడెస్టాస్' అనే ప్రభుత్వ ఉద్యోగుల పాలనలో స్థానిక స్వపరిపాలనా సంస్థలు ఏ దేశంలో పనిచేశాయి?
1) జర్మనీ 2) ఇటలీ
3) ఆస్ట్రియా 4) రష్యా

54. ముస్తాఫ కెమాల్ పాషా మొదటి ప్రపంచ యుద్ధ కాలంలో ఏ ప్రాంతంలో బ్రిటన్ దాడిని తిప్పికొట్టాడు?
1) కైరో 2) అంకారా
3) గాల్లిపోలి 4) టోక్యో

55. నెపోలియన్ బోనా పార్టే.. స్పెయిన్ పాలకుడిగా నియమించిన అతని సోదరుడు ఎవరు?
1) జెరోమ్ 2) టాలీరాండ్
3) ఆర్థర్ వెల్లస్లీ 4) జోసెఫ్

56. రష్యాలో ట్రాట్‌స్కీ, ఆయన అనుచరులు శత్రు సైన్యాలను ఏమని పిలిచేవారు?
1) తెల్ల సైన్యం 2) పచ్చ సైన్యం
3) నీలి సైన్యం 4) ఎర్ర సైన్యం

57. రెండో ప్రపంచ యుద్ధ కాలంలో భారత్‌లో ఏ స్వాతంత్ర్యోద్యమం కీర్తిగాంచింది?
1) శాసనోల్లంఘనోద్యమం
2) సహాయ నిరాకరణోద్యమం
3) సైమన్ కమిషన్ వ్యతిరేక ఉద్యమం
4) క్విట్ ఇండియా ఉద్యమం

58. చైనాను పాలించిన మంచూ రాజవంశ ఆఖరి చక్రవర్తి ఎవరు?
1) పూయీ 2) షియోవాంగ్టీ
3) యువాన్ 4) ముత్సుహిటో

59. జపాన్‌ను తన ఆధీనంలోకి తెచ్చుకుని, (1945) మిత్ర రాజ్యాల సైన్యానికి నాయకత్వం వహించింది ఎవరు?
1) జార్జ్ వాషింగ్టన్ 2) ట్రూమన్
3) జనరల్ మెకార్థర్
4) ఐసన్ హోవర్

సమాధానాలు

1) 2	2) 3	3) 1	4) 2	5) 4
6) 4	7) 1	8) 1	9) 1	10) 2
11) 2	12) 4	13) 1	14) 3	15) 1
16) 2	17) 4	18) 3	19) 1	20) 1
21) 4	22) 3	23) 2	24) 4	25) 1
26) 3	27) 4	28) 1	29) 3	30) 2
31) 3	32) 2	33) 2	34) 3	35) 2
36) 1	37) 4	38) 1	39) 4	40) 1
41) 1	42) 4	43) 3	44) 1	45) 2
46) 1	47) 4	48) 1	49) 2	50) 4
51) 1	52) 1	53) 2	54) 3	55) 4
56) 1	57) 4	58) 1	59) 3	

నాన్నా చెప్పవా

బుల్లెట్ ప్రూఫ్ రహస్యం ఏమిటి?



బుల్లెట్ ప్రూఫ్ గుండా బుల్లెట్ దూసుకుపోకుండా ఒక రకమైన ప్లాస్టిక్ నిరోధిస్తుంది. దానిని లామినేట్ అంటారు. మొదట గాజు, ఆ తరువాత ప్లాస్టిక్, మళ్ళీ గాజు ఇలా బుల్లెట్ ప్రూఫ్ అమరిక ఉంటుంది. ఇది మామూలు అద్దం కంటే మందంగా ఉంటుంది. ఇందులో మధ్యలో వాడే లామినేట్ ప్లాస్టిక్ పాలీ కార్బనేట్ పదార్థం. ఇది చాలా దృఢమైనదే కాక పారదర్శకంగానూ ఉంటుంది. కవచం వంటి ఈ బుల్లెట్ ప్రూఫ్ గుండా బుల్లెట్ (తూటా) దూసుకు రాలేదు. మొదటి పొర అయిన గాజు లోంచి చొచ్చుకుపోయినా ఆ తర్వాత పొర అయిన పాలీ కార్బనేట్ లామినేట్ బుల్లెట్‌కు గల దూసుకుపోయే శక్తిని అడ్డుకుంటుంది. దీంతో బుల్లెట్ లోనికి చొచ్చుకు పోలేదు.

గాలితో పని లేని జీవులున్నాయా?



ఉన్నాయనే అంటున్నారు పరిశోధకులు. మధ్యధరా సముద్ర గర్భంలో ఏ మాత్రమూ ప్రాణ వాయువు జాడ లేని ప్రాంతంలో కొత్త జీవరాశిని పరిశోధకులు కనుగొన్నట్టు సైన్స్ డైలీ ప్రకటించింది. చుట్టూ విషపూరిత సల్ఫైడ్‌లు కలిగిన వాతావరణంలో సముద్రగర్భంలో ఉన్న ఆ జీవులను లోరిసీఫెరా వర్గంలో చేర్చారు. ఈ జీవుల్లో జీవక్రియలు బాగానే సాగుతున్నాయని, అంతే కాకుండా ఏ మాత్రమూ ప్రాణ వాయువు లేని ప్రాంతంలో పునరుత్పత్తి ప్రక్రియ కూడా ఈ జీవుల్లో సజావుగా సాగుతోందని గుర్తించారు. ప్రస్తుతం వీటిపై పరిశోధన కొనసాగుతోంది.


రంగులు వేయండి








పైన ఉన్న వింత మనిషి కింద ఉన్న పండు దగ్గరికి రావాలి. దారి చూపండి.



పైన ఉన్న రెండు బొమ్మల మధ్య 15 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.

పూరించండి



పైన కొన్ని బాక్స్‌లు, వాటి కింద కొన్ని బొమ్మలున్నాయి. ప్రతి బొమ్మ ఇంగ్లిష్ పేరును మొదటి అక్షరంతో పజిల్‌ను పూర్తిచేయండి. పూర్తయ్యాక వచ్చే పదం మనకు ఎడమవైపున కనిపించే బొమ్మ ఇంగ్లిష్ పదం అవుతుంది. ట్రై చేయండి చూద్దాం!


పూరించండి – జవాబు
Vampire Bat

కింది పజిల్‌లో పక్కన ఉన్న బొమ్మల పేర్లు అడ్డం, నిలువులుగా ఎక్కడ ఉన్నాయో గుర్తించండి.



toy	b	o	a	t	p	p
boat	x	y	b	c	e	o
star	f	s	e	m	a	t
potty	s	t	a	o	c	t
peach	y	a	c	s	h	y
beach	p	r	h	y	o	t

ఎడమవైపున ఉన్న బొమ్మను చూస్తూ కుడివైపున బొమ్మ గీయండి



ఎస్వీబీసీ సీఈఓపై నెలాఖరులోపు చర్యలు

■ 44 మంది అన్యమతస్తులకు నోటీసులిచ్చాం ■ అన్యమత ప్రచారాన్ని సహించేది లేదు ■ టీటీడీ ఈఓ అనిల్‌కుమార్ సింఘాల్

సాక్షి, తిరుమల: శ్రీవేంకటేశ్వర భక్తి చానల్ సీఈఓపై వచ్చిన ఆరోపణలపై సీవీఎస్‌ఓ నివేదిక రూపొందించారని, ఆ నివేదికను పరిశీలించి ఈ నెలాఖరులోపు తగిన చర్యలు తీసుకుంటామని టీటీడీ ఈఓ అనిల్‌కుమార్ సింఘాల్ తెలిపారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఎస్వీబీసీ సీఈఓ పోస్టు కోసం వచ్చిన దరఖాస్తులను కూడా పరిశీలిస్తున్నామని, త్వరలోనే కొత్త సీఈఓ ఎంపిక కోసం కమిటీని నియమిస్తామన్నారు. టీటీడీ ఉద్యోగుల్లో 44 మంది అన్యమతస్తులు ఉన్నట్టు గుర్తించామని, వారికి నోటీసులు పంపామని చెప్పారు. టీటీడీలో 1989వ సంవత్సరం వరకు మతంతో సంబంధం లేకుండా నియామకాలు జరిగాయన్నారు. 1980 నుంచి 2007వరకు టీచింగ్ పోస్టుల్లో మాత్రమే అన్యమతస్తులకూ అవకాశం ఉందని తెలిపారు. 2007 నుంచి అన్ని పోస్టులకు కేవలం హిందూవులకు మాత్రమే అవకాశం కల్పించారని తెలిపారు. 1989 నుంచి 2007వ సంవత్సరం వరకు 39 మంది, 2007వ సంవత్సరం తర్వాత 5 గురు అన్యమతస్తులు ఉద్యోగాలు పొందినట్టు గుర్తించామన్నారు. వారు అంగీకరిస్తే అదే హోదాలోనే ప్రభుత్వ విభాగాల్లో బదిలీకి అవకాశం కల్పించేందుకు చొరవ చూపుతామని తెలిపారు. టీటీడీ ఉద్యోగులెవరైనా అన్యమత ప్రచారం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈనెల 9,29 తేదీల్లో వృద్ధులు, దివ్యాంగులకు శ్రీవారి దర్శనం కల్పిస్తామని ఈఓ తెలిపారు. అలాగే ఈనెల 10,30వ తేదీల్లో 5 ఏళ్లలోపు పిల్ల తల్లిదండ్రులకు సుపథం ప్రవేశమార్గం ద్వారా శ్రీవారి దర్శనం కల్పిస్తామని పేర్కొన్నారు. ఈ మీడియా సమావేశంలో టీటీడీ సీవీఎస్‌వో ఆకె. రవికృష్ణ, ప్రాజెక్టుల ప్రత్యేకాధికారి ఎన్.ముక్తేశ్వరరావు, చీఫ్ ఇంజినీర్ చంద్రశేఖర్‌రెడ్డి, ఎస్‌ఈ–2 రామచంద్రారెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.



ఎస్వీబీసీ కార్యాలయం ఎదుట నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేస్తున్న ఉద్యోగులు

సీఈఓను అరెస్టు చేయాలి

తిరుపతి అర్బన్: నిత్యం శ్రీవారి ప్రాశస్త్యాన్ని ప్రపంచానికి అందిస్తున్న ఎస్వీబీసీ చానల్‌లో అక్రమాలకు పాల్పడిన సీఈఓపై చర్యలు తీసుకోవాల్సిందేనని ఉద్యోగులు డిమాండ్ చేశారు. మూడు రోజులుగా రాత్రివేళల్లో చానల్ కార్యాలయం నుంచి అనేక ఫైళ్లను తీసుకెళుతున్న విషయాన్ని గమనించిన ఉద్యోగులపై సీఈఓ దాడులకు పాల్పడ్డారని పేర్కొంటూ ఉద్యోగులు నిరసన తెలియజేశారు. తిరుపతిలోని చానల్ ప్రధాన కార్యాలయం ఎదుట, హైదరాబాద్‌లోని కార్యాలయం వద్ద ఉద్యోగులు నల్లబ్యాడ్జీలు ధరించి శుక్రవారం ఆందోళన చేశారు. ఉద్యోగులు మాట్లాడుతూ సీఈఓ ఏకపక్ష, మొండివైఖరితో నిరంతరం గోవింద నామాలకు బదులు మానసిక వేదనల ఘోష వినాల్సి వస్తోందని పేర్కొన్నారు. హైదరాబాద్ కార్యాలయంలోనూ సీఈఓ అవినీతి, వేధింపులు ఎక్కువయ్యాయని ఉద్యోగులు విమర్శించారు. గురువారం రాత్రి తిరుపతిలో ఓ ఉద్యోగిపై సీఈఓ చేయి చేసుకోవడం, హైదరాబాద్‌లో కెమెరామెన్‌పై గతంలో దాడికి పాల్పడడాన్ని తీవ్రంగా పరిగణించి చర్యలు తీసుకోవాలని కోరారు. సీఈఓను అరెస్ట్ చేసి ఉద్యోగుల్లో మానసిక స్థైర్యం కల్పించాలని అలిపిరి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. గత నెల 31తో పదవీకాలం ముగిసిన తరువాత కూడా రాత్రివేళల్లో కార్యాలయానికి వచ్చి సీఈఓ ఫైళ్లను రహస్యంగా తరలిస్తున్నారని, ఈయనకు సహకరిస్తున్న ఉద్యోగులపై కూడా చర్యలు తీసుకోవాలని కోరారు. చానల్ నిధులను స్వార్థానికి వాడుకున్న సీఈఓపై ఇప్పటికే హైకోర్టులో కేసు నడుస్తున్నా, ఆయన మరిన్ని అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు.

నోటమాట ఆగాల్సిందే..!



పెనుమూరు మండలం పులికల్లు గ్రామంలోని పి.మదన్‌మోహన్ రెడ్డి ఇంటి ఆవరణలో టమాటా మొక్క భారీ ఎత్తు పెరిగింది. రెండు నెలల కాలంలో 12 అడుగులు పెరిగింది. పరిసర గ్రామస్తులు ఈ చెట్టు పెరుగుదల చూసి ఆశ్చర్య పోతున్నారు. సాధారణంగా టమాటా చెట్టు మూడు అడుగుల కంటే ఎత్తు పెరగదని, ఈ చెట్టు ఇంకా పెరిగే అవకాశం ఉందని చూసిన ఉద్యానవన శాఖ అధికారులు తెలిపారు. మదన్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతూ పదిరోజులుగా ఇంటి అవసరాలకు కావల్సిన కాయలు కాస్తున్నాయని పేర్కొన్నారు.

-పెనుమూరు

నెట్‌బాల్ జాతీయ పోటీలకు పోలవరం విద్యార్థి



తారకరత్నను అభినందిస్తున్న హెచ్‌ఎం సుధాకర్‌రెడ్డి

పూతలపట్టు: మండలంలోని పోలవరం ఉన్నత పాఠశాల విద్యార్థి ఎం.తారకరత్న నెట్‌బాల్ జాతీయ స్థాయి అండర్–14 పోటీలకు ఎంపికైనట్లు హెచ్‌ఎం సుధాకర్ రెడ్డి తెలిపారు. 9 వ తరగతి చదువుతున్న తారకరత్న రెండు రోజుల కిందట విజయవాడలో జరిగిన రాష్ట్ర స్థాయి నెట్‌బాల్ పోటీల్లో ప్రతిభ కనబరచడంతో జాతీయ పోటీలకు ఎంపిక చేశారని చెప్పారు. ఈ నెల 13వ తేదీన తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్‌లో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొననున్నాడని తెలిపారు. శుక్రవారం పాఠశాలలో విద్యార్థిని ఉపాధ్యాయ బృందం అభినందించింది.

13,14 తేదీల్లో జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్

బంగారుపాళెం: మండలంలోని సంక్రాంతిపల్లెలో ఈ నెల 13,14వ తేదీల్లో జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు నిర్వాహకుడు మురళి ఆలిశెట్టి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. సంక్రాంతి సంబరాలలో భాగంగా అమెరికన్ ప్రోగ్రెసివ్ తెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ పోటీలను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పోటీల్లో పాల్గొనే జట్లకు ఎలాంటి ప్రవేశ రుసుం లేదని తెలిపారు. విజేతలకు ప్రథమ నగదు బహుమతిగా రూ.15 వేలు, ద్వితీయ బహుమతిగా రూ.7 వేలు అందజేస్తామని తెలిపారు. ఆసక్తిగల జట్లు పేర్లు నమోదు చేసుకోవాలని, వివరాలకు 9538884014, 9742533339 నంబర్లను సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

నేటి నుంచి హస్తకళా మేళా

- ప్రారంభించనున్న కలెక్టర్
- 20రాష్ట్రాల హస్త కళాఖండాల అమ్మకాలు
- వంద స్టాళ్ల ఏర్పాటు
- శిల్పారామం ప్రత్యేకాధికారి బి.దేవరాజ్ వెల్లడి

తిరుచానూరు: సంక్రాంతి సందర్భంగా తిరుచానూరు రోడ్డులోని శిల్పారామంలో ఈ నెల 6వ తేదీ నుంచి 15వ వరకు కేంద్ర జౌళి మంత్రిత్వ శాఖ సహకారంతో గాంధీ శిల్పబజారు పేరుతో మేళా నిర్వహించనున్నట్లు శిల్పారామం ప్రత్యేకాధికారి బి.జయరాజ్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం తిరుచానూరు రోడ్డులోని హోటల్ గ్రాండ్ రిడ్జ్‌లో విలేకరుల సమావేశంలో ఆయన వివరాలను వెల్లడిం చారు. ఈ మేళాను శనివారం సాయంత్రం జిల్లా కలెక్టర్ పీఎస్.ప్రద్యుమ్న ప్రారంభించనున్నారని తెలిపారు. దాదాపు 20రాష్ట్రాల హస్తకళాకారులు ఈ మేళాలో పాల్గొని తాము తయారుచేసిన కళాఖండాలను ప్రదర్శించడంతో పాటు విక్రయిస్తారని పేర్కొన్నారు. మధ్యవర్తిత్వం లేకుం డా ప్రజలకు తక్కువ ధరకే చేతివృత్తి కళాఖండాలను అం దించడమే శిల్పారామం ముఖ్య ఉద్దేశమన్నారు. తద్వార ఇటు హస్తకళాకారులు, అటు ప్రజలకు మేలు జరుగుతుందని తెలిపారు. అలాగే ప్రాచీన చేతివృత్తి కళలను అంతరించిపోకుండా భావితరాలకు అందించే వారధిగా శిల్పారామం పని చేస్తుందన్నారు. పల్లె వాతావరణాన్ని నేటి తరం పట్టణ ప్రజలకు పరిచయం చేయడానికి శిల్పారామం దోహదపడుతున్నట్లు పేర్కొన్నారు.



మాట్లాడుతున్న శిల్పారామం ప్రత్యేకాధికారి జయరాజ్

రూ.1.50 కోట్లతో శిల్పారామం అభివృద్ధి

తిరుపతి శిల్పారామంను రూ.1.50కోట్లతో అభివృద్ధి చేసేందుకు మాస్టర్ ప్లాన్ రూపొందించినట్లు జయరాజ్ తెలిపారు. రాష్ట్ర రాజధాని అమరావతిలో 50ఎకరాల్లోని మాదాపూర్ శిల్పారామంను మరిపించేలా తీర్చిదిద్దుతామన్నారు. కేంద్ర జౌళి మంత్రిత్వ శాఖ ఏడీ డీవీ.శ్రీనాథ మాట్లాడుతూ హస్తకళలను ప్రోత్సహించడానికి దేశ వ్యాప్తంగా గాంధీ శిల్ప బజార్‌లను ఏడాది పొడవున నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆయా రాష్ట్రాల సంస్కృతి, కళాఖండాలను పరిచ యం చేసుకునేందుకు విద్యార్థులకు ఇదొక మంచి అవకాశమని తెలిపారు. మేళాలో వంద స్టాళ్లలో ప్రదర్శనతో పాటు విక్రయాలు జరుగుతాయన్నారు. ప్రజలందరూ మేళాను సందర్శించి హస కళాకారులను ప్రోత్సహించాలని కోరారు. రోజూ సాయంత్రం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. శిల్పారామం లైజనింగ్ ఆఫీసర్ శివరామకృష్ణ, పరిపాలనాధికారి కృష్ణప్రసాద్, శిల్పారామం సిబ్బంది పాల్గొన్నారు.



సంకటహర చతుర్థివ్రతంలో పాల్గొన్న భక్తులు

గౌరీ పుత్రా నమో నమః

కాణిపాకం: శ్రీవరసిద్ధి వినాయక స్వామివారి ఆలయంలో శుక్రవారం సంకటహర చతుర్థి వ్రతాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ప్రతినెలా పౌర్ణమి తర్వాత వచ్చే చతుర్థి రోజున ఇక్కడ సంకటహర చతుర్థి వ్రతం నిర్వహించడం ఆనవాయితీ. ఇందులో భాగంగా ఉదయం సిద్ధిబుద్ధి సమేత వినాయకస్వామి ఉత్సవమూర్తులను సుందరంగా అలంకరించి ఆలయ అన్వేటి మండపానికి వేంచేపు చేశారు. తదుపరి శాస్త్రోక్తంగా వ్రతాన్ని నిర్వహించారు. ధూపదీప నైవేద్యాలు సమర్పించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. రాత్రి ఉత్సవమూర్తుల గ్రామోత్సవం వైభవంగా జరిగింది. కార్యక్రమంలో ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, ఆలయ సూపరింటెండెంట్ స్వాములు, ఇన్‌స్పెక్టర్లు బాలాజీ నాయుడు, రమేష్ పాల్గొన్నారు.



అబ్బురం..కూచిపూడి నృత్యం

తిరుమల శ్రీవారి ఆలయ నాదనీరాజనం వేదికపై శుక్రవారం కూచిపూడి నృత్యప్రదర్శన భక్తులను అబ్బురపరిచింది. విజయవాడకు చెందిన కాజా వెంకటసుబ్రమణ్యం శిష్యబృందం ఈ నృత్యప్రదర్శన నిర్వహించింది. కళాకారుల అభినయం భక్తులను అలరించింది. కళాకారులకు నాదనీరాజనం సిబ్బంది లడ్డూప్రసాదాలు అందజేశారు.

-సాక్షి, తిరుమల

గంటల్లో శ్రీవారి దర్శనం



సాక్షి, తిరుమల: తిరుమలలో శుక్రవారం భక్తుల రద్దీ పెరిగింది. సాయంత్రం 6 గంటల వరకు 37,716 మంది భక్తులు శ్రీవేంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. ఇదే సమయానికి 27 కంపార్ట్‌మెంట్లలోని సర్వదర్శనం భక్తులకు 8 గంటలు, టైంస్లాట్‌లోని కాలిబాట భక్తులకు 2 గంటల్లోనే శ్రీవారి దర్శనం లభిస్తోంది. హుండీ కానుకలు రూ.2.53 కోట్లు అందాయి.

T I R U P A T I C I T Y

www.sakshi.com

సాక్షి తిరుపతి సిటీ

శనివారం 6-1-2018



మనిషిని మనిషిగా చూడడమే
లౌకికవాదం



సదస్సులో మాట్లాడుతున్న ప్రొఫెసర్ హరగోపాల్

తిరుపతి కల్చరల్: మనిషిని మనిషిగా చూడడమే లౌకికవాద ప్రధాన లక్ష్యమని రాజకీయ విశ్లేషకుడు, మానవ హక్కుల వేదిక నేత ప్రొఫెసర్ హరగోపాల్ పేర్కొన్నారు. గంధమనేని శివయ్య భవన్‌లో శుక్రవారం పిల్లపాళెం వాసుదేవరెడ్డి స్మారక గ్రంథాలయ వార్షికోత్సవం నిర్వహించారు. 'దేశ లౌకిక వ్యవస్థ పరిరక్షణ – కర్తవ్యం' అంశంపై సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ దేశంలో లౌకికవాదం పెంపొందించేందుకు ప్రజల్లో అవగాహన తేవాలన్నారు. బీజేపీ ప్రభుత్వం మానవ హక్కులు, మహిళా అధ్యయన, వివక్ష నిర్మూలన కేంద్రాల రద్దుకు సన్నాహాలు చేస్తోందన్నారు. ఇటీవల మహారాష్ట్రలో చోటు చేసుకున్న సంఘటన సమాజంలోని వివక్షకు ఉదాహరణగా నిలిచిందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా దళితులు నిర్వహించే ఈ కార్యక్రమంలో హింసను రేకెత్తించడం దురదృష్టకరమన్నారు. గంధమనేని శివయ్య మెమోరియల్ అధ్యక్షుడు హరినాథరెడ్డి, సొసైటీ ఉపాధ్యక్షుడు దేవేంద్రరెడ్డి, సీపీఐ జిల్లా కార్యదర్శి రామానాయుడు, నగర కార్యదర్శి చిన్నం పెంచలయ్య, ప్రొఫెసర్ వెంకటరమణ పాల్గొన్నారు.

తుడా కార్యాలయంలో మాస్టర్ ప్లాన్ విడుదల చేస్తున్న తుడా చైర్మన్, వీసీ



మరో ముందడుగు

భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని తిరుపతిని అన్ని రకాల అభివృద్ధి చేసేందుకు మరో ముందడుగు పడింది. 2035 నాటి అవసరాలకు అనుగుణంగా రూ.23, 254 కోట్లతో తుడా (తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ) బృహత్ ప్రణాళికను శుక్రవారం విడుదల చేసింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారాలతో పాటు ప్రైవేట్ పబ్లిక్ భాగస్వామ్యంతో ఈ మాస్టర్‌ప్లాన్ అమలుచేయనున్నారు.

- తుడా బృహత్ ప్రణాళిక నోటిఫికేషన్ విడుదల
- 31 రోజుల పాటు ప్రజలకు అందుబాటులో ముసాయిదా
- 159 గ్రామాలను కలుపుతూ రూ. 23,254 కోట్లతో ప్రణాళికలు
- తుడా పరిధి 7 జోన్‌లుగా విభజన
- చంద్రగిరి – శ్రీకాళహస్తి మధ్య ఎంఎంటీఎస్ రైళ్లకు ప్రతిపాదన

తిరుపతి తుడా: తుడా మాస్టర్‌ప్లాన్ నోటిఫికేషన్ విడుదల చేశారు. తుడా కార్యాలయంలో శుక్రవారం విలేకర్ల సమావేశంలో తుడా చైర్మన్ నరసింహయాదవ్, వైస్‌చైర్మన్ హరికిరణ్, సెక్రటరీ మాధవీలత దీనిని విడుదల చేశారు. ముసాయిదాలోని ప్రణాళికలను వారు మీడియాకు వివరించారు. 6నుంచి ఫిబ్రవరి 5వ తేదీ వరకు 31 రోజుల పాటు ప్రజలకు ముసాయిదా అందుబాటులో ఉంచనున్నారు. అభ్యంతరాలు, సలహాలు, సూచనలుంటే ప్రత్యేక డెస్క్‌లో ప్రాథమిక ఆధారాలతో ఫిర్యాదు చేయవచ్చు. మాస్టర్‌ప్లాన్‌లో మార్పుచేర్పులు చేసి తుది ప్లాన్‌ను ప్రభుత్వానికి నివేదించనున్నట్లు తుడా చైర్మన్, వైస్ చైర్మన్ వెల్లడించారు. టౌన్ అండ్ కంట్రీప్లాన్ విభాగం నుంచి ప్లాన్‌కు అనుమతి వచ్చిన రోజు నుంచి తుడా మాస్టర్‌ప్లాన్ అందుబాటులో ఉంటుందని వారు చెప్పారు. దీని ప్రకారమే ఆయా నగరాలు, గ్రామాల్లో అభివృద్ధి జరగాల్సి ఉంటుందని తెలిపారు. 89 గ్రామాల పరిధి వరకే గత ప్లాన్ ఉండగా తుడా పరిధిలోని 159 గ్రామాలను కలుపుతూ నూతన మాస్టర్‌ప్లాన్‌ను రూపొందించారు. తుడా డైరెక్టర్లు ధనంజయనాయుడు, రామస్వామి, బాల కృష్ణమూర్తి, అసోసియేట్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

మూడు ప్రాంతాల్లో ముసాయిదా...

మాస్టర్‌ప్లాన్‌పై ప్రజలకు, రైతులకు ఎలాంటి అనుమానం, అభ్యంతరాలు ఉన్నా నిర్దేశించిన గడువులోపు తెలపవచ్చని అధికారులు సూచించారు. ఫిబ్రవరి 5వ తేదీ వరకు తిరుపతిలోని

▶ మిగతా II లో



ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు అంత్యక్రియలు నిర్వహించి నిరసన తెలుపుతున్న ఫార్మా-డి విద్యార్థులు

నిరవధిక నిరాహార దీక్షకు ఫార్మా-డి విద్యార్థులు

తిరుపతి (అలిపిరి): ఉపాధి అవకాశాలు కల్పించాలని ఫార్మా-డి విద్యార్థులు తిరుపతి కార్పొరేషన్ కార్యాలయం ఎదుట చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శుక్రవారంతో 10వ రోజుకు చేరుకున్నాయి. పది రోజులుగా వినూత్న రీతిలో నిరసనలు చేపట్టినా ప్రభుత్వం నుంచి స్పందన కరువైంది. ఇందుకు నిరసనగా శనివారం నుంచి విద్యార్థులు నిరవధిక నిరాహార దీక్షకు దిగనున్నారు. అదేవిధంగా నేడు రాష్ట్ర వ్యాప్తంగా ఫార్మసీ కళాశాలల బంద్‌ను పాటించనున్నారు. నిరసనలో భాగంగా శుక్రవారం ఫార్మా- డి విద్యార్థులు కార్పొరేషన్ కార్యాలయం నుంచి ర్యాలీగా బయలుదేరి సబ్‌కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించారు. అనంతరం సాయంత్రం దీక్షా శిబిరం వద్ద ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు అంత్యక్రియలు నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. డాక్టర్ ఆఫ్ ఫార్మసీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రాజశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వ తీరుకు నిరసనగా శనివారం నుంచి నిరవధిక నిరాహార దీక్షకు దిగుతున్నట్లు చెప్పారు. రాష్ట్రంలోని వేలాది మంది ఫార్మా-డి విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించేంత వరకు నిరసన కార్యక్రమాలు ఆగవని ఆయన స్పష్టంచేశారు.

స్వచ్ఛ తిరుపతి కోసం రేపు 5 కె రన్



5కె రన్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కమిషనర్ హరికిరణ్, ఎమ్మెల్యే సుగుణమ్మ

తిరుపతి తుడా: స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా స్వచ్ఛ తిరుపతి కోసం ఈనెల 7న 5కె రన్ నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సి. హరికిరణ్ తెలిపారు. శుక్రవారం నిర్వహించిన జన్మభూమి – మా ఊరు సభలో పాల్గొన్న కమిషనర్ హరికిరణ్ ఎమ్మెల్యే సుగుణమ్మతో కలసి 5కె రన్ పోస్టర్ ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ స్వచ్ఛ తిరుపతిలో ప్రతి ఒక్కరినీ భాగస్వామ్యం చేసేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు.7న ఆదివారం ఉదయం 6.30 గంటలకు 5కె రన్ ప్రారంభం అవుతుందన్నారు. వెటర్నరీ యూనివర్సిటీ మెయిన్‌గేట్ నుంచి ఎన్‌టీఆర్ కూడలి వరకు చేరుకుంటుంది. అక్కడి నుంచి తిరిగి అదేప్రాంతం వరకు పరుగు సాగుతుందన్నారు. ఈ రన్‌లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో తుమ్మల గుణశేఖర్‌నాయుడు, దంపూరి భాస్కర్ యాదవ్, నంజం శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారి ట్రస్టులకు రూ.7.04 లక్షల విరాళం

సాక్షి, తిరుమల: తిరుమల శ్రీవారి ట్రస్టులకు శుక్రవారం రూ.7.04 లక్షలు విరాళంగా అందింది. ఇందులో నిత్యాన్నప్రసాదం ట్రస్టుకు రూ. 4 లక్షలు, విద్యాదానం ట్రస్టుకు రూ. 1.04 లక్షలు(ఇందులో 1656 అమెరికా డాలర్లు ఉన్నాయి), గో సంరక్షణ ట్రస్టుకు రూ.1.5 లక్షలు, బర్డ్ ట్రస్టుకు రూ.50 వేలు ఇచ్చారు. భక్తులు డీడీలు స్థానిక దాతల విభాగంలో అధికారులకు అందజేశారు.

4 రోజుల్లో రూ.4లక్షలకు పైగా జరిమానా వసూళ్లు

తిరుపతి లీగల్: నూతనసంవత్సర వేడుకల్లో భాగంగా గత ఏడాది డిసెంబర్ 31న రాత్రి మద్యం తాగి తిరుపతిలో వాహనాలు నడిపిన వారికి జరిమానాల రూపంలో పోలీసులు మత్తు వదిలించారు. సుమారు 104 మందిపై తిరుపతి ట్రాఫిక్ పోలీసులు డ్రంకెన్‌డ్రైవ్ కేసులు నమోదు చేయగా నాలుగు రోజుల్లో 66 మందిని పోలీసులు కోర్టులో హాజరుపరిచారు. శుక్రవారం మాత్రం పోలీసులు 32 మందిని కోర్టులో హాజరుపరచగా తిరుపతి మూడవఅదనపు జూనియర్ సివిల్‌జడ్జి సాయికుమారి వారికి రూ.1,18,000 జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. గురువారం రూ.1,17,100లు, బుధవారం రూ.98,900లు, మంగళవారం రూ.98వేలు లెక్కన కోర్టు మందుబాబులకు జరిమానా విధించింది. కేసులునమోదు కావడంతో మందుబాబులు ఉదయం నుంచి కోర్టువద్దే పడిగాపులు కాసి సాయంత్రం జరిమానా చెల్లించి వెళుతున్నారు.

17 నుంచి దేవుని కడపలో బ్రహ్మోత్సవాలు

తిరుపతి అర్బన్: టీటీడీకి అనుబంధంగా వైఎస్సార్ జిల్లాలోని దేవుని కడపలో నిర్వహిస్తున్న శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో ఈనెల 17 నుంచి 27వ తేదీవరకు బ్రహ్మోత్సవాలు జరుగుతాయని టీటీడీ అధికారులు తెలిపారు. ఇందుకోసం 17న సాయంత్రం ఆలయంలో అంకురార్పణ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఉత్సవాల్లో ప్రధాన ఘట్టాలైన గరుడ వాహనసేవ 22వతేదీ రాత్రి, స్వామివారి కల్యాణోత్సవం 23న ఉదయం జరుగుతాయని అధికారులు తెలిపారు. తొమ్మిది రోజుల పాటు స్వామివారు వివిధ వాహనాలపై ఊరేగుతూ భక్తకోటిని కటాక్షించనున్నారని పేర్కొన్నారు.

వాహన సేవల వివరాలు:

18న ఉదయం ధ్వజారోహణం, రాత్రికి చంద్రప్రభ వాహనం, 19న ఉదయం సూర్యప్రభ వాహనం, రాత్రికి పెద్దశేష వాహనం, 20న ఉదయం చిన్నశేష వాహనం, రాత్రికి సింహ వాహనం, 21న ఉదయం కల్పవృక్ష వాహనం, రాత్రికి హనుమంత వాహనం, 22న ఉదయం ముత్యపు పందిరి వాహనం, రాత్రికి గరుడ సేవ, 23న ఉదయం కల్యాణోత్సవం, రాత్రికి గజవాహనం, 24న ఉదయం రథోత్సవం, రాత్రికి ధూళి ఉత్సవం, 25న ఉదయం సర్వభూపాల వాహనం, రాత్రికి అశ్వ వాహనం, 26న ఉదయం వసంతోత్సవం అనంతరం చక్రస్నానం, సాయంత్రం హంస వాహనం తర్వాత ధ్వజావరోహణంతో ఉత్సవాలు ముగుస్తాయని తెలిపారు. బ్రహ్మోత్సవాలు ముగిసిన మరుసటిరోజు ఆనవాయితీగా నిర్వహించే పుష్పయాగం 27న సాయంత్రం ఆలయంలో వైభవోపేతంగా నిర్వహించనున్నామని పేర్కొన్నారు.

ఆర్టీసీ బస్సు, జీపు ఢీ



ప్రమాదానికి గురైన ఆర్టీసీ బస్సు, జీపు



క్షతగాత్రుడిని అంబులెన్సులోకి తరలిస్తున్న సిబ్బంది

సాక్షి, తిరుమల: తిరుమల పాప వినాశనం మార్గంలో తిరుమల డిపోకు చెందిన ఏపీ 03 జెడ్ 5185 ఆర్టీసీ బస్సు, ఏపీ 03 టీఎఫ్ 1988 జీపు శుక్రవారం ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ఘటనలో జీపులోని ఎనిమిది మంది భక్తులు గాయపడ్డారు. వీరిలో సతీష్(35), రవికుమార్(37), కుమార్ (35), తిప్పయ్య (47), నాగేంద్ర(35), లోకేష్ (29), రాజు(28), ఇంతియాజ్ (35) ఉన్నారు. క్షతగాత్రులను అంబులెన్స్‌లో స్థానిక అశ్విని ఆస్పత్రికి తరలించి వైద్యం చేయించారు. తర్వాత వాహనాలను పక్కకు తొలగించి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.

మరో ముందడుగు

▶ Iవ పేజీ తరువాయి

తుడా కార్యాలయం, శ్రీకాళహస్తి, పుత్తూరు మున్సిపాలిటీల్లోనూ తుడా మాస్టర్‌ప్లాన్ ముసాయిదా అందుబాటులో ఉంటుంది.

అనువైన సమయమిదే..

తుడా మాస్టర్‌ప్లాన్ ముసాయిదాకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన తరువాత ప్లాన్‌లో ఎలాంటి మార్పులు చోటుచేసుకోవు. ఈ విషయాన్ని గుర్తించి ప్రజలు తమ ప్రాంతం, భూముల్లో ఎలాంటి ప్రణాళికలు చేశారు అనే విషయాన్ని కచ్చితంగా తెలుసుకోవాలని అధికారులు సూచించారు.

రూ. 23,254 కోట్లతో ప్రణాళికలు

తుడా 2035 నాటి అవసరాలకు అనుగుణంగా బృహత్‌ప్రణాళికలను రూపొందించింది. 4 నియోజక వర్గాలు, 9 మండలాలు, 1 నగర పాలక సంస్థ , 2 మున్సిపాలిటీలను కలుపుతూ బడా మాస్టర్‌ప్లాన్‌ను రూపొందించారు. అభివృద్ధితో పాటు భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ముందస్తు జాగ్రత్తలు పాటిస్తూ ప్రణాళికలు రూపొందించారు.

7 జోన్‌లుగా విభజన

తుడా పరిధిని 7 జోన్‌లుగా విభజించి అభివృద్ధి చేసేలా ప్లాన్‌లో పొందుపరిచారు. చంద్రగిరి ప్రాంతాన్ని ఆర్ట్ అండ్ కల్చర్ జోన్‌గా, తిరుపతి కమర్షియల్, ఎడ్యుకేషనల్ జోన్‌గా, రేణిగుంట మరో కమర్షియల్ జోన్‌గా, గాజులమండ్యం ప్రాంతాన్ని ఇండస్ట్రియల్, లాజిస్టిక్ హబ్‌గా, శ్రీకాళహస్తి – ఏర్పేడు – పుత్తూరు హైవేని ఇండస్ట్రియల్ కారిడార్ ప్రాంతంగా, పుత్తూరు మైక్రో ఇండస్ట్రియల్ జోన్‌గా, ఏర్పేడు, శ్రీకాళహస్తి ప్రాంతాలను పరిపూర్ణ ఇండస్ట్రియల్ జోన్‌గా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించారు.

606 కి.మీ.ల కొత్తరోడ్లు

తుడా పరిధిలో 1100 కి.మీ. రోడ్ల అభివృద్ధికి ప్రతిపాదనలు పెట్టారు. ఇందులో 606 కి.మీ. కొత్త రోడ్లను అభివృద్ధి చేసేలా ప్రణాళికలు రూపొందించారు. 494 కి.మీ. మేర రహదారుల విస్తరణ చేపట్టాలని ప్రణాళికల్లో పొందుపరిచారు. తిరుపతి పరిసర ప్రాంతాల్లోనే ఎక్కువశాతం కొత్తరోడ్లు చేపట్టాలని ప్లాన్‌లో పొందుపరిచారు. వైకుంఠమాల, మినీ వైకుంఠమాల, చంద్రగిరి నుంచి రామచంద్రాపురం, వడమాలపేట, ఏర్పేడు మీదుగా 83 కి.మీ.లతో మరో బైపాస్‌ను సూచించారు. కరకంబాడి – రేణిగుంట రోడ్లను కలుపుతూ హీరోహూండా షోరూం , కాటన్‌మిల్, సీఆర్ఎస్ ప్రాంతాల్లో 3 ఫ్లైఓవర్లకు ప్రతిపాదనలు చేశారు. రాయలచెరువురోడ్డును 150 అడుగుల రోడ్డుగా విస్తరించాలని సూచించారు.

చంద్రగిరి - శ్రీకాళహస్తి మధ్య ఎంఎంటీఎస్ రైళ్లు

రద్దీ పెరగడంతో పాటు నగర విస్తరణను దృష్టిలో ఉంచుకుని చంద్రగిరి – శ్రీకాళహస్తి మధ్య ఎంఎంటీఎస్ రైళ్లను నడిపేలా ప్రతిపాదన చేశారు. ప్రస్తుత రైల్వేట్రాక్‌కు ఎలాంటి సంబంధం లేకుండా 62 కి.మీ. కొత్త రైల్వే లైన్లను ఏర్పాటు చేసి పై ప్రాంతాల మధ్య సిటీ ట్రైన్‌లను నడపాలని ప్రతిపాదించారు. తిరుపతి– రేణిగుంట రైల్వేస్టేషన్‌లను వరల్డ్ క్లాస్ స్టేషన్‌లుగా అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. అదేవిధంగా చంద్రగిరి, రేణిగుంట, శ్రీకాళహస్తి ప్రాంతాల్లో ఆధునిక బస్ టర్మినల్స్ ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించారు.

రేపు బెమ్మా సర్వసభ్య సమావేశం

తిరుపతి ఎడ్యుకేషన్: బాలాజీ ఇంగ్లిష్ మీడియం స్కూల్స్ అసోసియేషన్(బెమ్మా) సర్వసభ్య సమావేశం ఆదివారం ఉదయం 9గంటలకు తిరుపతి ఎయిర్‌బైపాస్‌రోడ్డులోని సీజన్స్ ఫంక్షన్ హాలులో జరుగుతుంది. ఈ మేరకు బెమ్మా అధ్యక్ష, కార్యదర్శులు ఆర్.శ్రీధర్, రవిచంద్రారెడ్డి శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈ సమావేశానికి హాజరవుతారని తెలిపారు. ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై చర్చించి, పరిష్కార మార్గాలపై నిర్ణయాలు తీసుకోనున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు ఈ సమావేశానికి హాజరవ్వాలని కోరారు. ఇతర వివరాలకు 94400 78979ను సంప్రదించాలని వారు కోరారు.

పరిజ్ఞానాన్ని ఇచ్చిపుచ్చుకునే వేదికే టెక్ ఫెస్ట్



టెక్ ఫెస్ట్‌ను ప్రారంభిస్తున్న డాక్టర్ చదలవాడ సుచరిత



మోడల్స్‌ను పరిశీలిస్తున్న న్యాయ నిర్ణేతలు

తిరుపతి ఎడ్యుకేషన్: ప్రతి వ్యక్తి ఆలోచనలు భిన్నంగా ఉంటాయని, వారి ఆలోచనలు, జ్ఞానం, పరిజ్ఞానాన్ని ఇచ్చిపుచ్చుకునేందుకు టెక్ ఫెస్ట్‌లు వేదికవుతాయని కృష్ణతేజ విద్యాసంస్థల అధినేత్రి డాక్టర్ చదలవాడ సుచరిత పేర్కొన్నారు. సాంకేతిక విద్యాశాఖ, జేఎన్‌టీయూ అనంతపురం సంయుక్త సహకారంతో శుక్రవారం చదలవాడ రమణమ్మ ఇంజినీరింగ్ కళాశాలలో ఒక్క రోజు జిల్లా స్థాయి వర్కింగ్ మోడల్ పోటీలను టెక్ ఫెస్ట్ –2018పేరుతో నిర్వహించారు. జిల్లాలోని వివిధ ఇంజినీరింగ్ కళాశాలలకు చెందిన విద్యార్థులు 400ప్రయోగాత్మక నమూనాలను ప్రదర్శించారు. సమావేశంలో విద్యార్థులను ఉద్దేశించి ఆమె మాట్లాడారు. విద్యార్థులు ప్రదర్శించిన వివిధ వర్కింగ్ మోడల్స్‌ను తిలకించారు. ఈ ఫెస్ట్‌కు న్యాయ నిర్ణేతలుగా ఎస్వీ సెట్ ఈఈఈ విభాగాధిపతి డాక్టర్ టి.దేవరాజు, ఎస్వీ ఈసీడబ్ల్యూ ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ టి.చంద్రశేఖర్, ఎస్వీసీఈ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.సుధాకర్‌రెడ్డి, ఏఐటీఎస్ సివిల్ విభాగాధిపతి నరసింహులు, వేము కళాశాల ప్రిన్సిపాల్ నరసింహారావులు వ్యవహరించారు.

తిరుపతి నుంచి బయల్దేరే రైళ్లు (ప్రతిరోజూ)

రైలునం.	రైలు పేరు(ప్యాసింజర్)	రాక	పోక
77269	తిరుపతి–కాట్పాడి	–	02.45
56041	తిరుపతి–పాండిచ్చేరి	–	04.25
66022	తిరుపతి–చెన్నై	–	05.10
57274	తిరుపతి–హుబ్లీ	–	06.05
77261	తిరుపతి–కాట్పాడి	–	07.00
57475	తిరుపతి–గుంతకల్	–	08.15
77267	తిరుపతి–కాట్పాడి	–	11.00
66033	చెన్నై–తిరుపతి–నెల్లూరు	–	11.25
57639	గుంతకల్–తిరుపతి–గుంటూరు	–	15.15
57411	గూడూరు–తిరుపతి–గూడూరు	13.00	13.45
77265	కాట్పాడి–తిరుపతి	13.05	13.40
56214	తిరుపతి–మైసూర్	–	21.10
57477	తిరుపతి–గుంతకల్	–	22.30
ఎక్స్‌ప్రెస్ సూపర్‌ఫాస్ట్ రైళ్లు			
16204	గరుడాద్రి ఎక్స్‌ప్రెస్	05.35	06.45
16054	సప్తగిరి ఎక్స్‌ప్రెస్	9.35	10.00
17480–82	తిరుపతి–పూరి–బిలాస్‌పూర్	–	10.35
17405	కృష్ణా ఎక్స్‌ప్రెస్	–	05.25
17210	శేషాద్రి ఎక్స్‌ప్రెస్(బెంగుళూరు వైపు)	5.25	05.30
22615	కోయంబత్తూరు–యశ్వంత్‌పూర్–తిరుపతి	–	14.50
16381	ముంబాయి–కన్యాకుమారి	14.55	15.05
17430	రాయలసీమ ఎక్స్‌ప్రెస్	–	16.25
12763	పద్మావతి ఎక్స్‌ప్రెస్	–	17.00
16058	సప్తగిరి ఎక్స్‌ప్రెస్	17.35	17.50
12733	నారాయణాద్రి ఎక్స్‌ప్రెస్	–	18.25
12798	వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ (కాచిగూడ వైపు)	18.30	18.35
17401	నరసాపూర్ ఎక్స్‌ప్రెస్	–	19.40
17209	శేషాద్రి ఎక్స్‌ప్రెస్ (కాకినాడ వైపు)	17.55	18.00
17415	హరిప్రియ ఎక్స్‌ప్రెస్	–	21.00
17487	తిరుమల ఎక్స్‌ప్రెస్	–	20.30
12626	కేరళ ఎక్స్‌ప్రెస్	20.48	20.50
12863	హౌరా–యశ్వంత్‌పూర్	23.45	23.50

విచారణ కౌంటర్ ఫోన్ నెంబర్లు 0877-2251131, 2253380

జన్మభూమికి నిరసనల సెగ

సమస్యలు పరిష్కరించని సభలెందుకని స్థానికుల నిలదీత

తిరుపతి తుడా: టీడీపీ ప్రభుత్వం అట్టహాసంగా నిర్వహిస్తోన్న జన్మభూమి మా ఊరు కార్యక్రమానికి ప్రజల నుంచి వ్యతిరేకతలు వ్యక్తమవుతూనే ఉన్నా యి. తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమాలకు కూడా స్థానికుల నుంచి నిరసన సెగ తగిలింది. మున్సిపల్ కార్పొరేషన్‌లోని 4,14,24,34,44 డివిజన్‌లలో శుక్రవారం జన్మభూమి సభలను నిర్వహించారు. రైల్వేకాలనీలో నిర్వహించిన సభ తీవ్ర నిరసనలు, అభ్యంతరాలు మధ్య కొనసాగింది. నిజమైన అర్హులకు అధికార పార్టీ నేతలు అన్యాయం చేస్తున్నారని స్థానికులు కొందరు నిరసన వ్యక్తం చేశారు. పార్టీకి సానుభూతిపరులు, డబ్బులు ముట్టజెప్పేవారికి మాత్ర మే పథకాలు, సంక్షేమాలను అందిస్తున్నారని సీపీఎం నాయకులు సుబ్రమణ్యం, జయచంద్రాలు, ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఏడాది ఇచ్చిన దరఖాస్తులకు దిక్కులేదని విమర్శించారు. ఇంతలోనే పోలీసులు రంగప్రవేశం చేసి నిరసనకారులను సభ నుంచి పంపించేశారు. ఎమ్మెల్యే సుగుణమ్మ పోలీసుల రక్షణలోనే సభ నిర్వహించి ప్రసంగించారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే సభల ముఖ్య ఉద్దేశమన్నారు. మున్సిపల్ ఇంజనీర్ మహమ్మద్ జానీ, నాయకులు దంపూరి భాస్కర్‌యాదవ్, సూరాసుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.


నిరసనకారులను అడ్డుకుని బయటకు లాక్కెళుతున్న పోలీసులు

స్విమ్స్ ఉద్యోగుల మృతికి సంతాపం


సంతాప సభలో ప్రసంగిస్తున్న డాక్టర్ రవికుమార్

తిరుపతి (అలిపిరి): స్విమ్స్ ఉద్యోగులుగా పనిచేస్తూ అనారోగ్యంతో మృతి చెందిన బయ్యారెడ్డి, శ్రీనివాసులకు ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది సంతాపం తెలిపారు. శుక్రవారం సాయంత్రం స్విమ్స్ ఆవరణలో జరిగిన సభలో వారి చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ టి.ఎస్ రవికుమార్ మాట్లాడుతూ పాథాలజీ ల్యాబ్ టెక్నీషియన్‌గా కొత్తారెడ్డి బయ్యారెడ్డి 20 సంవత్సరాల పాటు సేవలందించారన్నారు. అలాగే, బయోకెమిస్ట్రీ ల్యాబ్‌లో వార్డు బాయ్‌గా శ్రీనివాసులు 10 సంవత్సరాలు సేవలందించారన్నారు. అంకిత భావంతో పనిచేసిన ఇద్దరు ఉద్యోగులు మృతి చెందడం బాధాకరమన్నారు. డాక్టర్ అలోక్‌సచన్, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

రుయాకు రూ.15 లక్షల విరాళం


సూపరింటెండెంట్‌కు విరాళం అందిస్తున్న దాత సీత

తిరుపతి (అలిపిరి) : తమిళనాడు తిరుచ్చికి చెందిన దాత సీత (86) రుయా ఆస్పత్రికి రూ.15 లక్షలు విరాళం అందించారు. రుయా ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు చిన్నబాబు అభ్యర్థన మేరకు ఆమె శుక్రవారం రుయా సూపరింటెండెంట్ డాక్టర్ సిద్దానాయక్‌ను కలిసి చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా సిద్దానాయక్ మాట్లాడుతూ రుయా అభివృద్ధికి దాతలు ముందుకు రావడం అభినందనీయమన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు నిధులను ఆస్పత్రి అభివృద్ధికి వినియోగిస్తామని ఆయన చెప్పారు. ఆస్పత్రి అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో దాత బంధువులు రాజగోపాల్, రాజారెడ్డి, సీఎస్ఆర్ఎంఓ డాక్టర్ మునిరత్నం, అడ్మినిస్ట్రేటర్ ఉమామహేష్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలపై అవగాహన


అవగాహన కల్పిస్తున్న విద్యార్థులు

యూనివర్సిటీ క్యాంపస్: కరకంబాడి రోడ్డులోని ఎస్వీ ఇంజినీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో ఈనెల 2 నుంచి 5 వరకు 'జన్మభూమి–మాఊరు' కార్యక్రమంలో భాగంగా సంక్షేమ పథకాలపై గ్రామీణులకు అవగాహన కల్పించినట్లు ఆ కళాశాల ప్రిన్సిపల్ ఎస్.సుధాకర్ రెడ్డి తెలిపారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో మంగళం పరిధిలోని వెంకటాపురం, అన్నాసామిపల్లె, అల్లిమిట్ట గ్రామాల్లో పర్యటించి బహిరంగ మల,మూత్ర విసర్జన నిర్మూలన, ప్రధానమంత్రి ఆవాస్ యోజన, మధ్యాహ్న భోజన పథకం, ఆరోగ్యం, పరిశుభ్రత అంశాలపై అవగాహన కల్పించామన్నారు. కార్యక్రమంలో మహిళా కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు చెన్నకృష్ణారెడ్డి, సుజనకుమార్ పాల్గొన్నారు.

నేటి నుంచి ఐసర్‌లో జాతీయ సదస్సు

యూనివర్సిటీక్యాంపస్: తిరుపతిలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ అండ్ రీసర్చ్ (ఐసర్)లో శనివారం నుంచి జాతీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు అసిస్టెంట్ రిజిస్ట్రార్ చమన్ మెహతా తెలిపారు. ఇండియన్ సొసైటీ ఆఫ్ అటామిక్ అండ్ మాలికర్ అండ్ ఫిజిక్స్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ సదస్సుకు మనదేశం నుంచి 100 మంది, ఇతర దేశాలకు చెందిన 25 మంది శాస్త్రవేత్తలు హాజరవుతారని తెలిపారు. సదస్సు 3రోజుల పాటు కొనసాగుతుందన్నారు.

లబ్ధిదారులు 8లోపు వాటా చెల్లించాలి

– డిప్యూటీ కమిషనర్ బాలస్వామి

తిరుపతి తుడా: దామినేడు గృహ సముదాయాల లబ్ధిదారులు ఈనెల 8వ తేదీ లోపు తమ వాటా చెల్లించాలని తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ బి. బాలస్వామి వెల్లడించారు. తిరుపతి కార్పొరేషన్ కార్యాలయంలోని వైఎస్సార్ సమావేశ మందిరంలో శుక్రవారం ఆయన లబ్ధిదారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లబ్ధిదారులు రూ. 40 వేలు వాటాగా చెల్లించాలన్నారు. నిర్దేశించిన సమయం లోపు చెల్లించని వారికి ఇళ్లను కేటాయించమన్నారు. 10వ తేదీ లక్కీడ్రా ద్వారా ఫ్లాట్లు కేటాయించనున్నట్లు తెలిపారు. సంక్రాంతికల్లా గృహప్రవేశాలు చేసేలా కమిషనర్ ఏర్పాట్లు చేశారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీలకు ప్రాధాన్యత ఇచ్చినట్లు ఆయన చెప్పారు. అలాగే, ప్రతి లబ్ధిదారుడు రేషన్‌కార్డు, కుల ధ్రువీకరణ పత్రాలను కార్యాలయంలో సమర్పించాలని ఆయన కోరారు. వాటా చెల్లించేందుకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఒక్కో ఫ్లాట్ నిర్మాణానికి రూ. 3.6 లక్షలు ఖర్చు చేసినట్లు ఆయన గుర్తు చేశారు.

లాయర్లు సంవత్సరచందా చెల్లించాలి

తిరుపతి లీగల్ : తిరుపతి న్యాయవాదుల అసోసియేషన్‌లో సభ్యత్వం కలిగిన న్యాయవాదులందరూ ఈ నెల 31వతేదీలోపు సంవత్సర చందా చెల్లించాలని తిరుపతి న్యాయవాదుల సంఘ ప్రధాన కార్యదర్శి తిమ్మారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 20 సంవత్సరాలలోపు న్యాయవాదులుగా ప్రాక్టీస్ చేస్తున్న న్యాయవాదులు రూ.300, 20 సంవత్సరాలు పైబడి ప్రాక్టీస్ చేస్తున్న న్యాయవాదులు రూ.600 చెల్లించి కార్యవర్గ సభ్యులకు సహకరించాలని కోరారు.

2013 కేసులు కోర్టు సీఏఓ వద్ద..: తిరుపతి పదవ అదనపు జిల్లా జడ్జి కోర్టులో 2013 సంవత్సరం నుంచి పెండింగ్‌లో ఉన్న కేసులు కోర్టు చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసులో పిలిచి వాయిదాలు వేయడానికి సంబంధించిన ఉత్తర్వులు స్థానిక న్యాయవాదుల అసోసియేషన్ హాల్‌కు అందినట్టు న్యాయవాదుల సంఘ కార్యవర్గ సభ్యులు తెలిపారు.ఈ విషయాన్ని న్యాయవాదులు, కక్షిదారులు గుర్తించాలని కోరారు. 2013 సంవత్సరం నుంచి పెండింగ్‌లో ఉన్న కేసుల విచారణ చేసుకోవాలనుకుంటే కోర్టులో ఆ రోజు కేసులు పిలిచిన తర్వాత బెంచ్ క్లర్కు ద్వారా సంబంధిత అధికారికి తెలియజేసినా విచారణకు పిలుస్తారని తెలిపారు.

రైల్వేకోర్టులో 348 మందికి జరిమానా

తిరుపతి లీగల్: జిల్లాలోని పలు రైల్వేస్టేషన్లలో వివిధ నేరాలకు పాల్పడిన 348 మందికి 38 కేసుల్లో రూ.39,700 జరిమానా విధిస్తూ తిరుపతి మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎన్.శశిధర్‌రెడ్డి శుక్రవారం రేణిగుంట రైల్వే కోర్టులో తీర్పు చెప్పారు. తిరుపతి, రేణిగుంట, పాకాల, శ్రీకాళహస్తి, పుత్తూరు, నగరి, పీటీఎం, చిత్తూరు రైల్వే స్టేషన్లలో పొగ తాగడం, కదులుతున్న రైలు చైన్ లాగడం తదితర నేరాలకు పాల్పడిన వారిపై రైల్వే పోలీసులు కేసులు నమోదు చేసి కోర్టులో హాజరుపరిచారు. కేసుల పరిధిని బట్టి న్యాయమూర్తి నేరాలకు పాల్పడిన వారికి జరిమానాలు విధిస్తూ తీర్పు చెప్పారు.

విశ్రాంత ఉద్యోగులు మార్గదర్శకులు కావాలి

తిరుపతి కల్చరల్: ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులు తమ ఆలోచనలతో భావితరాలకు మార్గదర్శకులు, దిశా నిర్దేశకులు కావాలని రాష్ట్ర మంత్రి అమరనాథ్‌రెడ్డి సూచించారు. ఎల్ఐసీ రోడ్డులో నిర్మించిన ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల నూతన భవనాన్ని శుక్రవారం మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ఉద్యోగుల సంక్షేమ భవనం మాత్రమే ఉందని, రిటైర్ అయిన ఉద్యోగులు ఎక్కువ మంది పుణ్యక్షేత్రం తిరుపతిలో నివాసం ఉండాలని కోరుకుంటారని పేర్కొన్నారు. అందుకు తగ్గట్టే భవనాన్ని నిర్మించుకున్నారని తెలిపారు. అనంతరం మంత్రిని విశ్రాంత ఉద్యోగ సంఘ నేతలు సత్కరించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే సుగుణమ్మ, తుడా చైర్మన్ నరసింహయాదవ్, డాక్టర్ సుధారాణి, విశ్రాంతి ఉద్యోగ సంఘ నేతలు బాలాజీ, కోదండపాణి, చిన్నబ్బ, తదితరులు పాల్గొన్నారు.


భవనాన్ని ప్రారంభిస్తున్న మంత్రి అమరనాథ్‌రెడ్డి

ఎర్రచందనం దుంగలు స్వాధీనం

- ఘటనా స్థలాన్ని పరిశీలించిన ఐజీ కాంతారావు


సంఘటనా స్థలంలో దుంగలు, ఆయుధాలను పరిశీలిస్తున్న ఐజీ కాంతారావు, డీఎస్పీ హరినాథ బాబు తదితరులు

తిరుపతి సిటీ: మామండూరు అటవీ ప్రాంతంలో శుక్రవారం సాయంత్రం కూబింగ్ నిర్వహిస్తున్న టాస్క్‌ఫోర్స్ ఆర్ఐ సత్యనారాయణ, సిబ్బంది మామండూరు వాటర్ ఫాల్స్ వద్ద నీటిలో దాచిపెట్టిన ఎర్రచందనం దుంగలను కనుగొన్నారు. వెంటనే విషయాన్ని టాస్క్‌ఫోర్స్ ఐజీ డాక్టర్ మాగంటి కాంతారావుకు చేరవేశారు. ఐజీ, డీఎస్పీ హరినాథబాబు ఘటనా స్థలానికి చేరుకుని నీటిలో దాచి ఉంచిన నాలుగు దుంగలను స్వాధీనం చేసుకున్నారు. చెట్లను నరికేందుకు ఉపయోగించే గొడ్డళ్లు, ఇతర మారణాయుధాలు స్వాధీనం చేసుకున్నారు. చుట్టుపక్కల ప్రాంతాల్లోనూ తనిఖీలు చేశారు. ఆర్ఐ సత్యనారాయణ, ఆర్ఎస్ఐ ప్రసాద్, సిబ్బందిని ఐజీ అభినందించారు.

సైకిల్ ర్యాలీని జయప్రదం చేయండి

తిరుపతి కల్చరల్: బుద్ధిమాంద్యం పిల్లల తల్లిదండ్రుల సమైక్యత కోసం ఆదివారం తిరుపతిలో చేపట్టే సైకిల్ ర్యాలీని జయప్రదం చేయాలని పేరెంట్స్ అసోసియేషన్ ఫర్ చిల్డ్రన్ సంస్థ అధ్యక్షుడు కె.మధుబాబు ఒక ప్రకటనలో తెలిపారు. సైకిల్ ర్యాలీలో వివిధ పాఠశాల, కళాశాలల విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థ సేవకులు, సంఘ సేవకులు పాల్గొంటారని పేర్కొన్నారు. బుద్ధిమాంద్యం చిన్నారులకు ప్రత్యేక పద్ధతుల్లో విద్యను అందించడంతో పాటు వారిని మంచి పౌరులుగా తీర్చిదిద్దవచ్చని అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ర్యాలీ ఉదయం 8 గంటలకు బైరాగిపట్టెడ ఆర్చి నుంచి ప్రారంభమవుతుందని తెలిపారు. ఆసక్తి గల వారు 87907 34035లో సంప్రదించాలని ఆయన కోరారు.

తిరుమలలో పలువురికి జరిమానా

తిరుపతి లీగల్ : తిరుమలలో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించడం, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా మద్యం తాగి వాహనాలు నడపడం తదితర నేరాలకు పాల్పడిన పలువురికి రూ. 37 వేల జరిమానా విధిస్తూ తిరుపతి రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి సన్యాసినాయుడు శుక్రవారం తిరుమల క్యాంపు కోర్టులో తీర్పు చెప్పారు. తిరుమల వన్‌టౌన్, టూటౌన్, ట్రాఫిక్ పోలీసులు నేరాలకు పాల్పడిన వారిపై కేసులు నమోదు చేసి కోర్టులో హాజరుపరిచారు.

ఆగమశాస్త్రంలో పీహెచ్‌డీ

తిరుపతి అన్నమయ్య సర్కిల్: రాష్ట్రీయ సంస్కృత విద్యాపీఠం ఆగమ విభాగానికి చెందిన కొర్రా హరిలాల్‌కు పీహెచ్‌డీ ప్రదానం చేశారు. డాక్టర్ వేదాంతం విష్ణుభట్టాచార్యుల పర్యవేక్షణలో 'శాండిల్యా సంహిత భక్తి ఖండస్య సమీక్షాత్మక అధ్యయనం ' అంశంపై పరిశోధన సిద్ధాంత గ్రంథాన్ని సమర్పించారు.

భక్తుల సౌకర్యార్థమే టైంస్లాట్

తిరుచానూరు : శ్రీవారి దర్శనార్థం భక్తులు అధిక సమయం కాటేజీల్లో వేచివుండకుండా ఉండేందుకే టైమ్‌స్లాట్ విధానాన్ని గత నెల ప్రయోగాత్మకంగా అమలుచేసినట్లు టీటీడీ తిరుపతి జేఈఓ పోలా భాస్కర్ తెలిపారు. సీవీఎస్‌ఓ ఆకె రవికృష్ణ, ఇంజినీరింగ్ అధికారులతో కలిసి ఆయన తిరుచానూరులో టైం స్లాట్ కౌంటర్ ఏర్పాటుపై పరిశీలించారు.

ఇద్దరు దోపిడీ దొంగల అరెస్టు

తిరుపతి క్రైం: గత ఏడాది డిసెంబర్‌లో ఖాదీకాలనీలో దోపిడీ చేసిన వ్యక్తులను అలిపిరి పోలీసులు శుక్రవారం ఆర్టీసీ అలిపిరి లింక్ బస్టాండు వద్ద అరెస్టు చేశారు. ఎస్‌ఐ శ్రీనివాసులు తెలిపిన వివరాల మేరకు గత ఏడాది డిసెంబర్ 28న ఖాదీకాలనీలో మంగమ్మ (65) వృద్ధురాలిని ఇళ్లు అద్దెకు కావాలని ఇద్దరు వ్యక్తులు అడిగారు. ఇంటి తాళాలు తీసుకువస్తానని ఆమె లోనికి వెళ్లడంతో ఇద్దరు లోనికి వెళ్లి కత్తితో ఆమెను గాయపరిచి స్పృహ కోల్పోయేలా చేశారు. ఆమె వద్ద ఉన్న చైన్‌ను లాక్కెళ్లగా బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. వైఎస్సార్ జిల్లాకు చెందిన రెడ్డెప్పరెడ్డి, ఖమ్మంకు చెందిన వెంకటేశ్వర్లను అరెస్టుచేశామన్నారు. వీరి నుంచి బంగారు చైన్ రికవరీ చేసి నిందితులపై కేసు నమోదు చేశామన్నారు.

ఎంవీ యాక్ట్ బిల్లుకు వ్యతిరేకంగా నిరసన

తిరుపతి సిటీ: రాజ్యసభలో ఎంవీ యాక్ట్ బిల్లును ప్రవేశపెట్టడాన్ని నిరసిస్తూ ఆర్టీసీ రీజనల్ మేనేజర్ కార్యాలయం వద్ద శుక్రవారం ఎస్‌డబ్ల్యూఎఫ్ కమిటీ నాయకులు, కార్మికులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షుడు జీబీఎస్ మణ్యం మాట్లాడుతూ ఈ విషయంపై ఎస్‌డబ్ల్యూఎఫ్ సుదీర్ఘంగా పోరాటాలు చేస్తోందని చెప్పారు. ఆర్టీసీలో దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను యాజమాన్యం వెంటనే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టీఆర్. కుమార్, భాస్కర్, జయరామ్, వెంకటేష్, జోనల్, రీజనల్ కమిటీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎస్టీ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఎన్నిక

యూనివర్సిటీక్యాంపస్: ఎస్వీయూనివర్సిటీలో షెడ్యూల్ ట్రైబ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. లా విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న ఆదినారాయణ అసోసియేషన్ అధ్యక్షుడిగా, పరిపాలన భవనంలో ఏఏఓగా పనిచేస్తున్న బి.చంద్రశేఖర్ నాయక్ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా బి.ప్రసాద్‌నాయక్, సంయుక్త కార్యదర్శిగా బి.స్వరూపరాణి, కోశాధికారిగా జితేంద్రనాయక్, కార్యవర్గ సభ్యులుగా స్వర్ణలత, నారాయణ, కుళాయమ్మ, కె.సునీత, దామ్లానాయక్, మునీంద్ర, అనసూయ భాయి, రమేష్ బాబు, శ్రీనివాసులు, సుబ్రమణ్యం, మురగనాయక్, రమణ నాయక్ ఎంపికయ్యారు.

అవిలాలలో జన్మభూమి బహిష్కరణ

తిరుపతి రూరల్ : 'శ్మశానం సమస్య పరిష్కరించాలని ప్రతి జన్మభూమిలో అర్జీలు ఇస్తూనే ఉన్నాం. నాలుగేళ్లుగా మాయమాటలు చెపుతూనే ఉన్నారు. సమస్యలు పరిష్కరించని ఈ సభల వల్ల ఒరిగేదిమిటి? ఫలితం లేని జన్మభూమిని బహిష్కరిస్తున్నట్లు తిరుపతి రూరల్ మండలం అవిలాల పంచాయతీ సర్పంచ్, ఉప సర్పంచ్, ఎంపీటీసీ సభ్యులు ప్రకటించి శుక్రవారం వెనుదిరిగారు. ఉపసర్పంచ్ కవిత మాట్లాడుతూ జన్మభూమి కార్యక్రమం మాటలకే పరిమితమైందన్నారు. వైఎస్సార్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి అవిలాల లోక్‌నాథరెడ్డి కూడా అధికారులపై అసంతృప్తి వ్యక్తం చేశారు.



పద్మావతిపురంలో అధికారులను నిలదీస్తున్న గణపతినాయుడు

పద్మావతిపురంలో...

రూరల్ మండలంలో ఉన్న స్థలాల్లో అర్బన్ వాళ్లకి ఇళ్లు ఇస్తూ...రూరల్ ప్రజలకు ఒక్కరికి కూడా ఇళ్లు ఎందుకు మంజూరు చేయడం లేదు? పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు కూడా ఇవ్వకుండా పన్నుల వసూళ్లపై ఎందుకు ఆంక్షలు పెడుతున్నారంటూ పద్మావతిపురం సర్పంచ్ గణపతినాయుడు అధికారులను నిలదీశారు.

సామాన్యులకూ వీఐపీ భాగ్యం కల్పించండి

- డయల్ యువర్ ఈవోలో భక్తుడి వినతి
- ఉన్న టికెట్లనే తగ్గిస్తున్నామన్న టీటీడీ ఈవో
- వృద్ధులు, దివ్యాంగులకు అనుగుణంగా టోకెన్లు



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఈవో అనిల్‌కుమార్ సింఘాల్

సాక్షి, తిరుమల: శ్రీవేంకటేశ్వర స్వామివారి దర్శన భాగ్యాన్ని వీఐపీలతో కలసి సామాన్యులకు కల్పించాలని తిరుపతికి చెందిన లవకుమార్ శుక్రవారం డయల్ యువర్ ఈఓ కార్యక్రమంలో విజ్ఞప్తి చేశారు. దీనిపై ఈఓ అనిల్‌కుమార్‌సింఘాల్ స్పందిం చారు. ఉన్న టికెట్లను తగ్గిస్తున్నామని, రానున్న రోజుల్లో ప్రొటోకాల్ ప్రముఖులకు మాత్రమే పరిమితం చేస్తున్నామని వివరించారు. మరికొందరు అడిగిన ప్రశ్నలకు ఈఓ బదులిచ్చారు.

లక్ష్మికాంతమ్మ, బెంగళూరు, షణ్మగం, తిరుపతి :
వృద్ధులు, దివ్యాంగుల దర్శన టోకెన్ల కోసం ఎక్కవ సమయం వేచి ఉండాల్సి వస్తోంది?
ఈఓ: వీరికి ఉదయం 7 గంటల నుంచి టోకెన్లు జారీ చేస్తున్నాం. మధ్యాహ్నం వరకూ అందుబాటులో ఉంటాయి. ఉదయం నుంచి వేచిచూడాల్సిన అవసరంలేదు.

లక్ష్మీకాంతం, చొప్పదండి
నడకమార్గంలో గాలిగోపురం వద్ద కల్యాణకట్టను ఏర్పాటు చేయండి
ఈఓ: ప్రతిపాదనను పరిశీలిస్తాం.

పెరుమాల్,హైదరాబాద్, చంద్రశేఖర్ ,బెంగళూరు
కల్యాణోత్సవం టికెట్లు ఆన్‌లైన్‌లో దొరకడం లేదు?
ఈఓ: ప్రతినెలా మొదటి శుక్రవారం ఆన్‌లైన్‌లో శ్రీవారి ఆర్జితసేవా టికెట్లు విడుదల చేస్తున్నాం.

లక్ష్మి, హైదరాబాద్
దాతలకు ఆన్‌లైన్‌లో కాకుండా పాసు పుస్తకాలు ఇవ్వండి?
ఈఓ: పరిశీలిస్తాం.

రమణరావు,విశాఖపట్నం
పరకామణి సేవకు వచ్చాను, సిబ్బంది ప్రవర్తన సరిగా లేదు?
ఈఓ: సిబ్బందికి తగిన శిక్షణ ఇవ్వడం ద్వారా ఇకపై అలాంటి చర్యలు పునరావృతం కాకుండా చూస్తాం.

హరీష్,బెంగళూరు
దాతలు జీవిత కాలంలో మూడు సార్లు మాత్రమే దర్శనానికి వచ్చే సభ్యుల పేర్లను మార్చుకునేలా నిబంధన ఉంది. దీనిని సడలించండి. దాతలు శ్రీవారి దర్శనం చేసుకుంటేనే లడ్డూప్రసాదాలు పొందేలా ఉన్న నిబంధనను కూడా మార్చండి?
ఈఓ: పరిశీలిస్తాం.

రామకృష్ణ,విశాఖపట్నం
ఆన్‌లైన్‌లో విడుదల చేసే ఆర్జితసేవలను కుటుంబసభ్యులు కలిసి బుక్ చేసుకునే అవకాశం కల్పించండి?
ఈవో: ఎక్కువమంది భక్తుల కోరికమేరకే ఇలా చేస్తున్నాం.

లక్ష్మి వేంకటేశ్వర్లు, తిరుపతి, సుబ్బయ్య, గుంటూరు, చందూ–విజయవాడ
వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని కారిడార్‌లో కొన్ని చోట్ల ద్వారాల వెడల్పు తక్కువగా ఉంది. భక్తులు ఇబ్బంది పడుతున్నారు. శ్రీవారి మెట్టు వద్ద దర్శన టోకెన్ల జారీ కౌంటర్ల సంఖ్యను పెంచండి?
ఈఓ: వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని కంపార్ట్‌మెంట్లలో భక్తులు తోపులాటలు లేకుండా దర్శనానికి వెళ్లేలా శాస్త్రీయమైన విధానాలను రూపొందిస్తున్నాం. కౌంటర్ల పెంపు విషయాన్ని పరిశీలిస్తాం.

కిషోర్,రాజమండ్రి
ఆన్‌లైన్ లక్కీడిప్ సేవా టికెట్లు పొందిన భక్తులకు 6 నెలల వరకు తిరిగి అనుమతి లేదు. ఈ సమయాన్ని తగ్గించండి?
ఈవో: ఎక్కువమంది భక్తులు ఈ సమయాన్ని ఒక ఏడాదికి పెంచాలని కోరుతున్నారు. ఈ విషయాన్ని పరిశీలిస్తాం.

ఘనంగా సావిత్రి బాయి పూలే జయంతి

తిరుపతి కల్చరల్: భారతీయ దళిత సాహిత్య అకాడమీ, సమత భారత్ ఆర్ట్స్ కల్చరల్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో మహతి కళాక్షేత్రంలో శుక్రవారం సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ జూపూడి ప్రభాకర్‌రావ్ హాజరయ్యారు. పలువురు షీ టీమ్ సభ్యులను సావిత్రి బాయి పూలే అవార్డులతో సత్కరించారు. కార్యక్రమంలో షీటీమ్ కన్వీనర్ సుమతి తదితరులు పాల్గొన్నారు.

దళిత పార్లమెంట్ నిర్వహిస్తాం

తిరుపతి సెంట్రల్: దళితుల హక్కులు, ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు దళిత పార్లమెంట్ పేరుతో దేశంలోని అన్ని ప్రాంతాల ప్రముఖులతో మూడు రోజుల పాటు సదస్సు ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్టు జూపూడి ప్రభాకర్ రావు తెలిపారు. తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలోని అన్ని దళిత వాడలను కలుపుకుని దళిత తేజం– తెలుగుదేశం పేరుతో 82 రోజుల పాటు ముందడుగు కార్యక్రమం చేపడుతున్నామన్నారు. యాత్ర ముగింపు రోజు ఏప్రిల్ 20న విజయవాడ సమీపంలోని బైబిల్ మిషన్ వద్ద 2 లక్షల మంది దళితులతో పెద్ద ఎత్తున బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. సమావేశంలో మైనార్టీ నాయకులు ప్రవీణ్, టీడీపీ కార్యదర్శి గూళూరు మణి, పలమనేరు భాస్కర్ పాల్గొన్నారు.

బీజేపీ మతోన్మాద ఆగడాలను అరికట్టాలి



మాట్లాడుతున్న సీపీఎం నాయకులు

తిరుపతి కల్చరల్: బీజేపీ మతోన్మాద చర్యలతో దళితులపై దాడులు పెరుగుతున్నాయని, వీటిని అరికట్టేందుకు పెద్ద ఎత్తున పోరాటాలు చేపట్టాలని పలువురు వక్తలు పిలుపు నిచ్చారు. మహారాష్ట్రలోని కోర్‌గావ్ దళితులపై దాడులను అరికట్టాలని డిమాండ్ చేస్తూ కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో స్థానిక సీపీఎం కార్యాలయంలో శుక్రవారం రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కె.కుమార్‌రెడ్డి, దళిత సంఘ నేతలు అంజయ్య, ప్రసాద్ రావు, నాగరాజు, పరమశివన్ హాజరై ప్రసంగించారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నేతలు డీఎంసీ. భాస్కర్, శ్రీదేవి, సీపీఎం నగర కార్యదర్శి సుబ్రమణ్యం, ఐద్వా జిల్లా కార్యదర్శి సాయిలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

7న జిల్లా స్థాయి తైక్వాండో పోటీలు

తిరుపతి స్పోర్ట్స్ : ఈనెల 7న 3వ చిత్తూరు జిల్లా ప్రయివేట్ స్కూల్స్ తైక్వాండో పోటీలు నిర్వహిస్తున్నట్టు ప్రయివేట్ పీఈటీ అసోసియేషన్ అధ్యక్షుడు సురేంద్ర శుక్రవారం తెలిపారు. 7వ తేదీ ఆదివారం ఉదయం 7.30 గంటలకు చంద్రగిరి బాలుర ఉన్నత పాఠశాలలో ఈ పోటీలు ప్రారంభం అవుతాయన్నారు. క్రీడాకారులు మరిన్ని వివరాలకు 9010337845ను సంప్రదించాలని ఆయన సూచించారు.

పలువురికి జరిమానా

తిరుపతిలీగల్: రేణిగుంట పోలీసుస్టేషన్ పరిధిలో మద్యం తాగి వాహనం నడిపిన ఒకరికి రూ. 3,750 జరిమానా విధిస్తూ తిరుపతి మూడవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి సాయికుమారి శుక్రవారం తీర్పు చెప్పారు. చంద్రగిరి పోలీసు స్టేషన్ పరిధిలో మద్యం తాగి వాహనం నడిపిన ఒకరికి రూ. 2,750, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడిపిన ఒకిరికి రూ.1,750, తిరుచానూరు పోలీసుస్టేషన్ పరిధిలో మద్యం తాగి వాహనం నడిపిన ఒకరికి రూ.2,250 జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు.

చోరీ కేసులో ముగ్గురికి రిమాండ్ : తిరుచానూరు రోడ్డు శారదానగర్ సమీపంలోని సుధాకర్ మెకానిక్ షెడ్డులో గత ఏడాది నవంబరు 22న తిరుపతి బైరాగిపట్టెడకు చెందిన ఎస్. శ్రీనివాసులురెడ్డికి చెందిన సుమారు రూ.5 లక్షలు విలువ చేసే వాహనం చోరీకి గురైంది. ఈ కేసులో చెన్నైకి చెందిన ఆర్.సంతోష్, ఎం.ఆంథోనిశేఖర్, తమిళనాడు విల్లుపురం జిల్లాకు చెందిన ఎస్.అరుళ్‌మణిలకు ఈనెల 19వతేదీ వరకు రిమాండ్ విధిస్తూ తిరుపతి ఐదవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి పి.విజయ శుక్రవారం ఆదేశాలు జారీ చేశారు. తిరుపతి సీసీఎస్ పోలీసులు ముగ్గురిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచారు .

సాంకేతికాభివృద్ధికి
శాస్త్రవేత్తలే కీలకం

యూనివర్సిటీక్యాంపస్: దేశ సాంకేతికాభివృద్ధికి శాస్త్రవేత్తలే కీలకమని ఆచార్య ఎన్‌జీరంగా వ్యవసాయ విశ్వ విద్యాయలం పరిశోధన మాజీ సంచాలకులు ప్రొఫెసర్ ఆర్.సుధాకర్‌రావు పేర్కొన్నారు. కరకంబాడీ రోడ్డులోని అన్నమాచార్య ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. ప్రస్తుత పరిస్థితుల్లో నానోటెక్నాలజీ, రోబోటిక్ టెక్నాలజీపై పరిశోధనలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులను ఇప్పటి నుంచే పరిశోధనలవైపు ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నాదముని రెడ్డి, ఆర్‌అండ్ డీ కో–ఆర్డినేటర్ చంద్రశేఖర్, వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.

ప్రజా సంకల్ప యాత్ర

మనవడ్ని చూసినాం.. చాలు



'మా లాంటి వాళ్ల కోసం మా మనవడు (వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి) ఎండల్లో నడిసొస్తాండా డంటే చూడాలని వచ్చినాం. ఆయన్ను చూసినాం. మా బాగోగులు అడిగినాడు. సొంత బిడ్డలా మాట్లాడినాడు. పెద్దాయన్ను (వైఎస్ రాజశేఖరరెడ్డి)ని దగ్గర నుంచి చూసి నట్లుండాది. మా మనవడు అధికారంలోకి రాగానే ముస లోళ్లకంతా నెలకు రూ.2వేల పింఛన్ ఇస్తామన్నాడు. ఊరూ రా ఇదే విషయం చెబుతాం. అందరూ దీవిస్తా ఉండాం. మా మనవడు కచ్చితంగా సీఎం అవుతాడు..' అంటూ కుర బపల్లెకు చెందిన వృద్ధులు సంతోషం వ్యక్తం చేశారు. ప్రజాసంకల్ప యాత్రలో భాగంగా పుంగనూరు నియోజక వర్గంలోని గాండ్లపల్లె నుంచి పాదయాత్రగా బయలుదేరిన జననేత అక్కడే ఉన్న వృద్ధుల్ని కలిశారు. ఆప్యాయంగా పలకరించి వారి బాగోగులు అడగడంతో వృద్ధులు ఉప్పొంగిపోయారు. – చిత్తూరు అర్బన్



గాండ్లపల్లెలో రైతులు ప్రేమగా చుట్టిన తలపాగాతో జననేత జగన్‌మోహన్‌రెడ్డి

మాఫీ లేదు..పెట్టుబడీ లేదు



సాక్షి, చిత్తూరు : ప్రజా సంకల్ప యాత్రలో భాగంగా శుక్రవారం చిత్తూరు జిల్లా సదుం మండలం గాండ్లపల్లెలో వరి రైతు సుధాకర్‌తో జననేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మాట్లాడారు. రైతుతో కలిసి ధాన్యం తూర్పారబట్టారు. అనంతరం అన్నదాత కష్టసుఖాలు అడిగి తెలుసుకున్నారు. ఇంకా ఏం అడిగారంటే..

జగన్: ఈ వరి ధాన్యం ఏ రకం?
రైతు: సోనామసూరి సార్
జగన్: ఎకరాకు ఎంత ఖర్చవుతుంది?
రైతు: రూ.30 వేల వరకు అవుతుందన్నా..
జగన్: ఎంత దిగుబడి వస్తుంది?
రైతు: 25 బస్తాల వరకు..
జగన్: ఖర్చులు పోను ఎంత మిగులుతుంది?
రైతు: ఏం మిగలట్లేదు సార్. 75 కేజీల బస్తా రూ.1000. ఇంకా రూ.5 వేలు చేతి నుంచే పడుతోంది. పాడి ఉండబట్టి ఇల్లు గడుస్తోంది.
జగన్: బ్యాంకులో ఎంత రుణం ఉంది? అప్పు మాఫీ అయ్యిందా?
రైతు : రూ.1లక్ష దాకా అప్పు ఉంది. ఒక్క రూపాయీ మాఫీ కాలేదు సార్. చంద్రబాబు నాయుడు మోసం చేసి నాడు. బ్యాంకు నుంచి రెండు రోజుల కొక సారి వడ్డీ అయినా కట్టాలని ఫోన్ వస్తా ఉండాది. పెట్టుబడులు చూసు కుందుమా..? అప్పులు కట్టుకుందుమా?. ఆ మహానుభావుడు వైఎస్ రాజశేఖరరెడ్డి ఉన్నపుడు రూ.50 వేల దాకా మాఫీ అయ్యింది
జగన్: పాలలో అయినా మిగులుతోందా?
రైతు: ఆడికాడికి సరిపోతా ఉండాది సార్..
జగన్: పాలు లీటర్‌కు రూ.4 రాయితీ ఇస్తామని హామీ ఇచ్చాం తెలిసిందా?
రైతు: తెలిసింది సార్. బాగుంది. పాలపై రాయితీ ఇస్తే చాలా మంచిది. రైతు భరోసా కింద రూ.12,500 ఇస్తారని కూడా తెలిసింది.



కదిలిన జగన్ సైన్యం



ఆనంద క్షణం..



అదిగదిగో అన్న..



చెల్లెమ్మ అభివాదం..



జగనన్న అభిమానం..



రాజన్న బిడ్డను చూడాలని..



జనకెరటం : చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గంలోని సదుంలో జరిగిన బహిరంగ సభకు తరలివచ్చిన అశేష జనం

జన ఉత్సాహం

గుండె నిండా సంకల్పం..
లక్ష్య సాధనపై పట్టుదల..
ప్రజలతో మమేకమవ్వాలనే బలమైన కాంక్ష..
ఎంచుకున్న మార్గంపై విశ్వాసం..
వెంట అనుసరిస్తున్న వేలాది జనం..

.. ఇవీ వైఎస్సార్‌సీపీ అధినేత..విపక్ష నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని నవ్యోత్సాహంతో పాదయాత్రలో ముందుకు నడిపిస్తున్న అంశాలు.. మొండైన ఆత్మవిశ్వాసంతో అలుపెరుగుని ఆయన అడుగులు రాష్ట్ర చరిత్రను ప్రభావితం చేస్తున్నాయి. ఉదయం తొలి అడుగు పడింది మొదలు చీకటి పడ్డాక బస చేరేవరకూ జనం మధ్యే ప్రస్తానం.. రాజన్న వార సత్వంగా పుణికిపుచ్చుకున్న చెరగని చిరునవ్వు.. సామాన్యుడ్ని అక్కున చేర్చుకునే ప్రేమానురాగం ఈ సంకల్ప సూరీడి విశిష్టతలు. ఇవి చూసే చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గ పల్లె ప్రజలు తమ నాయకుడొచ్చాడని సంబర పడుతున్నారు.. ప్రేమతో అభిమానాలు కురిపిస్తున్నారు.

Praja Sankalpa Yaatra

రైతు బిడ్డగా..



తలపాగా ఇలా చుట్టాలి..



అధైర్యపడొద్దు అండగా ఉంటా..



నవరత్నాలు తెస్తా : అక్కాచెల్లెమ్మలకు భరోసా ఇస్తున్న జననేత



నేనున్నానని : దివ్యాంగుడికి ధైర్యంచెబుతూ..

అభిమానం తోడుగా..



తాత కష్టం వింటున్న మనుమడు

అనురాగ హారతి



గాండ్లపల్లెలో హారతి పడుతున్న అక్కాచెల్లెమ్మలు

ఆత్మీయ సెల్ఫీ



జగనన్నతో సెల్ఫీ తీసుకుంటున్న చెల్లెమ్మ

చిరు కానుక



యాదవ సంఘం నాయకుల కానుక

విన్నపాలు



కందూరు క్రాస్ వద్ద అక్కాచెల్లెమ్మల వినతి

మనువడి ఆప్యాయత



గాండ్లపల్లెలో తాతయ్యను పలకరిస్తూ..

దివ్యమైన భరోసా



సదుంలో దివ్యాంగుడితో మాట్లాడుతూ..